


# అనంత జనశక్తి

జనం కోసమే మా అక్షరం

10.09.2026
గురువారం | అనంతపురం
సంపుటి : 11 | సంచిక: 120
పేజీలు : 08 | వెల: రూ.5

AJS అనంత జనశక్తి జనం కోసమే మా అక్షరం

PUBLISHED BY ANANTAPUR, KADAPA, CHITTOR, VISAKHAPATNAM, SRIKAKULAM, EALLURU, TIRUPATHI, ONGOLE, VIJAYAWADA, NELLORE, PRAKASHAM, GUNTUR, KURNOOL.


## కొత్తగా రూల్ బుక్ ఏమైనా ఏర్పాటు చేసుకున్నారా..?

- రేవంత్ రెడ్డిపై మహేశ్వర్ రెడ్డి ఫైర్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెండ్ బాధాకరం
- సభా ఉల్లంఘన జరిగినప్పుడు ప్రశ్నిస్తాం
- ఆ బాధ్యత మాపైనే ఉందని వెల్లడి

2లో..

**హైదరాబాద్, సెప్టెంబర్ 09, అనంతజనశక్తి న్యూస్**

22A లాంటి ప్రజా సమస్యలు చర్చకు రాకుండా రేవంత్ సర్కార్ మరో కుట్రకు లేపుతూ శాసనసభ నుంచి సభ జరగను న్న అన్ని రోజులు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సస్పెండ్ ఈ సెషన్ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకోవడంపై బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తప్పుబట్టారు. శాసనసభలో ఎమ్మెల్యే ఏలేటీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు.

## రూ.20,804 కోట్లతో రైల్వే ప్రాజెక్ట్‌లు

- 9 రాష్ట్రాల్లో రైలు మార్గాల అనుసంధానం
- 8 ప్రాజెక్టుల్లో ఐదు దక్షిణాదిలో
- సరకు రవాణా సులభతరం చేయడానికి
- కేంద్ర క్యాబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09, అనంతజనశక్తి న్యూస్**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన కేంద్ర మంత్రివర్గం.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాల్లోని రూ.20,804 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్ట్‌లకు ఆమోదం తెలిపింది. దాదాపు 1,196 కిలోమీటర్ల మేర విస్తరించే ఈ ప్రాజెక్టుల ద్వారా రైలు అనుసంధానం (కనెక్టివిటీ) మెరుగుపడటంతో పాటు, ప్రస్తుత మార్గాల్లో రద్దీ తగ్గి ప్రయాణికులు, సరుకుల రవాణా వేగవంతం కానుంది. ఈ ప్రాజెక్టులను 202930 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

2లో..

## తెలంగాణలో బీజేపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరు

- కేంద్ర మంత్రి బండి సంజయ్
- భద్రాచలంలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి
- బీజేపీ అధిష్ఠానం టార్గెట్ తెలంగాణ
- కేసీఆర్ పాలనలో ఖమ్మం తిరోగమనం

2లో..



**హైదరాబాద్, సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**

తెలంగాణలో బీజేపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. బుధవారం భద్రాచలంలో పర్యటిస్తున్న కేంద్ర మంత్రి.. బీజేపీ నేతలు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల తరువాత బీజేపీ అధిష్ఠానం టార్గెట్ తెలంగాణ అని తెలిపారు. కేసీఆర్ పాలనలో ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి బీజేపీ కార్యకర్త పై అక్రమ కేసులు పెట్టి వేధించారని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మంత్రి ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఆరోపించారు.

## మార్చి నాటికి అన్ని భూ సమస్యలకు పరిష్కారం

- రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది
- సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటన
- 2027 మార్చి డెడ్‌లైన్ పెట్టుకున్నాం
- మీ భూమి - మీ హక్కు కార్యక్రమం
- కోనసీమ జిల్లా పర్యటనలో సీఎం హామీ
- మార్చి కల్లా 56 లక్షల మందికి కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు

2లో..





**అమరావతి, సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**

ఆంధ్రప్రదేశ్ రైతులకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఊరట కలిగించే వార్త వినిపించారు. రాష్ట్రంలోని భూ సమస్యలు అన్నింటినీ 2027 మార్చి నాటికి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి. గన్నవరం ని యోజకవర్గ పరిధిలోని మాచవరంలో బుధవారం జరిగిన మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సభలో మాట్లాడిన చంద్రబాబు.. వచ్చే మార్చి కల్లా రైతుల భూ సమస్యలు అన్నింటికీ పరిష్కారం చూపుతామని ప్రకటించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశామన్న చంద్రబాబు.. రైతుల భూములకు భద్రత ఇవ్వడమే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే పటిష్ఠంగా భూముల రీసర్వే చేపట్టి.. అధునాతన టెక్నాలజీతో పాస్ పుస్తకాలు ఇస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకూ 36 లక్షల మంది రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందించామన్న చంద్రబాబు.. 2027 మార్చి నాటికి 56 లక్షల మంది రైతులకు వీటిని అందిస్తామన్నారు. తమ ప్రభుత్వం జారీ చేసే పట్టాదారు పాస్ పుస్తకాలు ఎవరూ మార్చలేరని చంద్రబాబు స్పష్టం చేశారు.

మరోవైపు డీఎస్సీ అంశంపైనా చంద్రబాబు స్పందించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 14 డీఎస్సీలు నిర్వహించి.. ఉద్యోగాలు ఇచ్చినట్లు చంద్రబాబు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో డీఎస్సీ నిర్వహించి 16 వేల ఉద్యోగాలు ఇచ్చామన్న చంద్రబాబు.. వైసీపీ నేతలు ఏడాది తర్వాత డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని చంద్రబాబు ఆరోపించారు.

## బ్రిక్స్ సమ్మిట్ 2026 షెడ్యూల్ విడుదల

సెప్టెంబర్ 12న కీలక సమావేశాలు.. 13న ఓపెన్ సెషన్




2లో..

## గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

- మంత్రి నారా లోకేష్ ప్రకటన
- గణేష్ ఉత్సవాలను మరింత వైభవంగా జరుపుకోవాలి
- రాష్ట్రంలోని అన్ని గణేష్ మండపాలకు

2లో..



**అమరావతి, సెప్టెంబర్ 09, అనంతజనశక్తి న్యూస్**

భాద్రపద మాసంలోని శుక్ల పక్ష చతుర్థి తిథినే 'గణేష్ చతుర్థి'గా భావిస్తారు. తెలుగు పంచాంగం ప్రకారం.. 2026లో వినాయక చవితి సెప్టెంబర్ 14వ జరుపుకోనున్నారు. వినాయక చవితి వేడుకల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందించనున్నట్లు మంత్రి నారా లోకేష్ ప్రకటించారు.

## సీపీ సజ్జనార్‌కి ఎంపీ మల్లు రవి ఫిర్యాదు

- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు
- బీఎన్ఎస్ సెక్షన్ 356, 352 కింద కేసు నమోదు చేయాలి
- బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

2లో..



## మారిటల్ రేప్‌పై సుప్రీం కోర్టులో కీలక విచారణ

- మూడు వారాల్లో విచారణ ప్రారంభించనున్న ధర్మాసనం
- మినహాయింపు రాజ్యాంగబద్ధతపై పరిశీలన
- భార్య సమ్మతి లేకుండా శృంగారం అత్యాచారమేనా?

2లో..




## నవ్యాంధ్ర పర్యాటకానికి అంతర్జాతీయ ప్రాచుర్యం

విశాఖలో తొలిసారిగా 41వ ఐఏటీఓ జాతీయ సదస్సు




**విశాఖపట్నం, సెప్టెంబర్ 9: అనంత జనశక్తి న్యూస్**

ఆంధ్రప్రదేశ్‌లో బాధ్యతాయుత, పర్యావరణ హిత పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రాన్ని ప్రపంచ పర్యాటక పటంలో నిలపడం లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తున్నామని చెప్పారు.

6లో..

## తిరుమలకు వచ్చే భక్తులకు జీవిత బీమా

- దేశంలోనే తొలిసారిగా అమలు
- టీటీడీ కీలక నిర్ణయం
- సహజ మరణానికి గురైతే..
- వారి కుటుంబాలకు రూ. 2 లక్షలు

2లో..

**తిరుమల, సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**

తిరుమల శ్రీవారి భక్తుల కోసం తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలకు వచ్చే భక్తులకు జీవిత బీమా సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు తిరుమలలో సహజ మరణం సంభవించిన సందర్భంలో.. లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా ఆ భక్తుడి కుటుంబానికి రూ. 2 లక్షలు అందించనున్నారు.



## మాజీ ఢిల్లీ సీఎస్ రాకేష్ మెహతా ఆత్మహత్య

- ఇంట్లో సూసైడ్ నోట్ లభ్యం
- 1975 బ్యాచ్‌కి చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి
- ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య

2లో..



అనంత జనశక్తి
జనం కోసమే మా అక్షరం
గురువారం | అనంతపురం
10.09.2026



# కొత్తగా రూల్ బుక్ ఏమైనా ఏర్పాటు చేసుకున్నారా..?

(మొదటి పేజీ తరువాయి)

ఈ రోజు ఈ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సభలో లేని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కూడా సస్పెండ్ చేయడమనేది బాధాకరమన్నారు. సభ్యులెవరైనా కానీ సభా ఉల్లంఘన జరిగినప్పుడు దాన్ని ప్రశ్నించాల్సిన గొంతు, బాధ్యత మాపై ఉంది. కాబట్టి అడుగుతున్నం.. ఈ రోజు ఇష్టానుసారంగా మీరు సభలో నుంచి కొంతమంది సభ్యులను సస్పెండ్ చేయడం చాలా బాధాకరం. ఈ రోజు మీరు ఏ పుస్తకం ప్రకారం ఇలా చేశారు.. మరి కొత్తగా రేవంత్ రెడ్డి రూల్ బుక్ ఏమైనా ఏర్పాటు చేసుకున్నారా..? మరి దేని కోసం ఈ సభలో ఈ రకంగా జరుగుతుందని ప్రశ్నించారు. అనేకమైన అంశాలున్నాయి వాటిని తీసుకోవాలి.. బీఏసీలో చర్చించినట్టుగా ఫీ రీయింబర్స్‌మెంట్ కానీ, 22 ఏ కానీ, కరెంట్ కష్టాలు.. అన్ని నియోజకవర్గాల్లో 7 గంటలు కూడా ఇవాళ కరెంట్ వస్తలేదు సార్ అంటూ వాపోయారు.

# మారిటల్ రేప్‌పై సుప్రీం కోర్టులో కీలక విచారణ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**

వివాహ బంధంలో భార్య సమ్మతి లేకుండా భర్త లైంగిక సంబంధం పెట్టుకోవడాన్ని అత్యాచారంగా పరిగణించాలా? భర్తలకు కల్పిస్తున్న మారిటల్ రేప్ మినహాయింపు రాజ్యాంగబద్ధమేనా? అనే అంశాలపై సుప్రీం కోర్టు మూడు వారాల్లో విచారణ ప్రారంభించనుంది.
భార్యపై అత్యాచారం చేసినప్పటికీ భర్తపై రేప్ కేసు నమోదు కాకుండా రక్షణ కల్పిస్తున్న నిబంధనను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లను బుధవారం సుప్రీంకోర్టు విచారించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ కేసులో ప్రధానంగా రెండు అంశాలను పరిశీలించనున్నట్లు తెలిపింది. మారిటల్ రేప్ మినహాయింపు చట్టంలో కొనసాగుతున్నప్పటికీ.. అలాంటి చర్యకు సంబంధించి ప్రాసిక్యూషన్ కొనసాగించవచ్చా? అలాగే భర్తలకు రేప్ కేసు నుంచి రక్షణ కల్పిస్తున్న ఈ మినహాయింపు రాజ్యాంగబద్ధమేనా? అనే అంశాలను కోర్టు పరిశీలించనుంది.
ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ సహా పలువురు దాఖలు చేసిన పిటిషన్లలో.. 2024లో భారతీయ శిక్షాస్మృతికి బదులుగా అమల్లోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత లో మారిటల్ రేప్ మినహాయింపును కొనసాగించడాన్ని సవాలు చేశారు. BNS ప్రకారం.. 18 ఏళ్లకు పైబడిన భార్యతో భర్త లైంగిక సంబంధం లేదా లైంగిక చర్యకు పాల్పడితే.. అది అత్యాచారం కిందికి రాదని మినహాయింపు కల్పించారు.
మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణించాలనే డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. బుధవారం విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపించారు. చట్టంలో మారిటల్ రేప్ మినహాయింపు కొనసాగుతున్నంతకాలం.. అలాంటి చర్యను అత్యాచార నేరంగా పరిగణించలేమని ఆయన తెలిపారు. మారిటల్ రేప్‌ను నేరంగా ప్రకటించాలా వద్దా అనే నిర్ణయం పార్లమెంట్ తీసుకోవాల్సిందే తప్ప.. న్యాయస్థానం జోక్యం చేసుకుని చట్టాన్ని మార్చకూడదని కేంద్రం వాదించింది. "మారిటల్ రేప్‌ను నేరంగా పరిగణించాల్సి వచ్చినా.. ఆ నిర్ణయం తీసుకోవడం సుప్రీంకోర్టు పని కాదు. అది శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల పరిధిలోని అంశం" అని తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు.
ధర్మాసనంలో ఉన్న జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి కీలక వ్యాఖ్యలు చేశారు. "మహిళల భద్రత, రక్షణ ముఖ్యమైన అంశం. అయితే వివాహ బంధంలో సమ్మతి లేని లైంగిక సంబంధాన్ని రాష్ట్రం 'అత్యాచారం'గా నిర్వచిస్తుందా లేదా?" అని ఆయన ప్రశ్నించారు. తీవ్రమైన గాయాలు, హాని లేదా మరణం సంభవించిన సందర్భాల్లో ఇప్పటికే ఉన్న ఇతర క్రిమినల్ చట్టాల కింద చర్యలు తీసుకునే అవకాశం ఉందని జస్టిస్ బాగ్చి పేర్కొన్నారు. ప్రస్తుత మారిటల్ రేప్ మినహాయింపు భర్తను అలాంటి ఇతర నేరాల నుంచి రక్షించదని కూడా ఆయన స్పష్టం చేశారు. పిటిషనర్లలో ఒకరి తరపున సీనియర్ న్యాయవాది కరుణా నంది వాదనలు వినిపించారు. లైంగిక హింసకు పాల్పడి భార్యకు తీవ్ర గాయాలు చేసిన భర్త.. కేవలం వివాహ బంధం కారణంగా క్రిమినల్ బాధ్యత నుంచి మినహాయింపు పొందకూడదని ఆమె వాదించారు. ఈ సందర్భంగా జస్టిస్ బాగ్చి.. మారిటల్ రేప్ అంశంపై రాజ్యాంగ, క్రిమినల్ చట్టాలకు సంబంధించిన విస్తృత ప్రశ్నలను కూడా పరిశీలించాల్సి ఉంటుందని సూచించారు.
విచారణ సందర్భంగా మెన్స్ రియా (నేర ఉద్దేశం), నేర బాధ్యత వంటి అంశాలతో పాటు.. రాజ్యాంగ హామీలను ఎలా అర్థం చేసుకోవాలనే విషయాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని జస్టిస్ బాగ్చి పేర్కొన్నారు. "మెన్స్ రియా, నేర బాధ్యత, అలాగే రాజ్యాంగాన్ని మనం ఎలా అర్థం చేసుకోవాలి అనే అంశాలను పరిశీలించాలి. తద్వారా మన పౌరులకు అకస్మాత్తుగా ఆశ్చర్యం కలిగించకుండా ఉండాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.

**పాశ్చాత్య దేశాలను భారత్ గుడ్డిగా అనుసరించదు**

మారిటల్ రేప్‌ను క్రిమినల్ నేరంగా ప్రకటించడాన్ని కేంద్ర ప్రభుత్వం మొదటి నుంచీ వ్యతిరేకిస్తోంది. గతంలో సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో.. మారిటల్ రేప్‌ను నేరంగా ప్రకటిస్తే విస్తృత సామాజిక పరిణామాలు తలెత్తే అవకాశం ఉందని, ఇది వివాహ వ్యవస్థపై ప్రభావం చూపవచ్చని కేంద్రం పేర్కొంది. భారత్ "పాశ్చాత్య దేశాలను గుడ్డిగా అనుసరించకూడదు" అని కూడా కేంద్రం తన వాదనలో పేర్కొంది. ఈ అంశంలో భారతదేశానికి ప్రత్యేకమైన సామాజిక, సాంస్కృతిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. మారిటల్ రేప్‌ను నేరంగా ప్రకటించడంలో ఏదైనా మార్పు అవసరమైతే.. అది న్యాయస్థాన జోక్యంతో కాకుండా పార్లమెంట్ ద్వారానే జరగాలని కేంద్రం స్పష్టం చేసింది.

# తిరుమలకు వచ్చే భక్తులకు జీవిత బీమా

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోనే తొలిసారిగా ఆలయాలలో ఇలాంటి విధానాన్ని తిరుమలలో అమలు చేయనున్నట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో టీటీడీ పాలకమండలి సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ వివరాలను టీటీడీ ఈవో రవిచంద్రతో కలిసి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు విలేకర్ల సమావేశంలో వెల్లడించారు
సెప్టెంబర్ 15 నుంచి ప్రారంభం కానున్న తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ వెల్లడించారు. సెప్టెంబర్ 14 సాయంత్రం 7 గంటలకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని.. సెప్టెంబర్ 15వ తేదీ సాయంత్రం 5.30 నుంచి రాత్రి 7 గంటల మధ్య ధ్వజారోహణం నిర్వహిస్తామని వివరించారు. సెప్టెంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నట్లు తెలిపారు. అదే రోజు రాత్రి జరిగే పెద్దశేష వాహన సేవలో చంద్రబాబు పాల్గొంటారని వివరించారు. సెప్టెంబర్ 16వ తేదీ రిలయన్స్ సంస్థ టీటీడీకి విరాళంగా అందించిన 25 ఎలక్ట్రిక్ బస్సులను చంద్రబాబు ప్రారంభిస్తారు. 2027 టీటీడీ క్యాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారు.

**టీటీడీ పాలకమండలి నిర్ణయాలు ..**

మరోవైపు తిరుమలలో ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు అందించే బీమాను రూ.10 లక్షలకు పెంచాలని నిర్ణయించినట్లు టీటీడీ ఛైర్మన్ వెల్లడించారు. పదవీ విరమణ పొందిన సీపీఎస్, ఎన్‌పీఎస్ పెన్షనర్లు, వారి కుటుంబాలకు EHF సౌకర్యం కల్పిస్తూ టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది.శ్రీవారి పోటులో 400 మంది అదనపు అవుట్‌సోర్సింగ్ వర్కర్ల పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదనలు పంపాలని నిర్ణయించారు. 48 మంది టీటీడీ ఉద్యోగుల వేతనాలను పెంచాలని పాలకమండలి నిర్ణయించింది. నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారి పద్మపీఠానికి బంగారు తాపడం ఏర్పాటు, చెన్నై పద్మావతి అమ్మవారి ఆలయ ధ్వజస్తంభం, బలిపీఠానికి బంగారు తాపడం చేయించే ప్రతిపాదనలకు టీటీడీ పాలకమండలి ఆమోదం తెలిపింది.

## జరిగేది కురుక్షేత్ర సంగ్రామం

# కలిసి కట్టుగా పోరాడుదాం

**అమరావతి, సెప్టెంబర్ 09, అనంతజనశక్తి న్యూస్**

స్థానిక సంస్థల ఎన్నికలపై వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికలు జరుగుతాయో లేదో కూడా స్పష్టత లేదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బీసీలకు 34 శాతం రిజర్వేషన్ల పేరుతో డ్రామా చేస్తున్నారని, ఆ అంశాన్ని సాకుగా చూపించి ఎన్నికలను వాయిదా వేయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.
ఇలాంటి పరిస్థితుల్లో వైసీపీ శ్రేణులు గట్టిగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. ఎన్నికలు ఎప్పుడు, ఎలా జరిగినా ప్రజలకు వైసీపీ తోడుగా నిలబడుతుందన్నారు. ఎన్నికలు సాఫీగా జరిగితే వైసీపీదే విజయం అని.. ఎన్నికలు సాఫీగా జరగనివ్వకపోయినా గట్టిగా పోరాడదాం అని, జరిగేది కురుక్షేత్ర సంగ్రామం అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.
స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెబుతున్నప్పటికీ, అది న్యాయస్థానంలో నిలబడదని సీఎం చంద్రబాబుకు ముందే తెలుసని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. కోర్టు ఆ రిజర్వేషన్లను కొట్టివేస్తే.. అదే కారణంతో స్థానిక ఎన్నికలను వాయిదా వేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా 44 లక్షల ఓట్లు గల్లంతయ్యాయని ప్రభుత్వమే చెబుతోందని, ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నికలు నిజంగా సజావుగా జరుగుతాయా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్నికలు సాఫీగా జరిగే అవకాశం లేదని విమర్శించారు. అధికారాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు, అరెస్టులు, జైలు పంపడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఫైర్ అయ్యారు. రోజుకో డ్రామా, రోజుకో నటన, డైవర్షన్ పాలిటిక్స్‌తో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం జరుగుతోందన్నారు. అయితే ఎన్నికలు ఎప్పుడు, ఎలా జరిగినా ప్రజలకు వైసీపీ అండగా నిలుస్తుందని జగన్ స్పష్టం చేశారు.
ఎన్నికలు సజావుగా జరిగితే వైసీపీదే విజయమని వైఎస్ జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఒకవేళ ఎన్నికలు సజావుగా జరగనివ్వకపోయినా పార్టీ శ్రేణులు వెనక్కి తగ్గకుండా గట్టిగా పోరాడాలని సూచించారు. స్థానిక ఎన్నికలు కార్యకర్తలకు సంబంధించిన ఎన్నికలని, ప్రజలకు కార్యకర్తలు అండగా నిలుస్తారని, వారికి పార్టీ కూడా అదే విధంగా తోడుగా ఉండాలన్నారు. స్థానిక ఎన్నికలను 'కురుక్షేత్ర సంగ్రామం'గా అభివర్ణించిన జగన్.. అధికార దుర్వినియోగం, పోలీసు బలగాల వినియోగం వంటి అంశాలపై ప్రజల్లో ఉన్న ఆగ్రహం భవిష్యత్ సాధారణ ఎన్నికల్లో ప్రతిఫలించాలని వ్యాఖ్యానించారు. దౌర్జన్యంతో ఎప్పటికీ పాలకులు రాజ్యం చేయలేరని అన్నారు. 2017లో తన పాదయాత్రకు ముందు జరిగిన నంద్యాల ఉప ఎన్నికను జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. తీవ్ర అధికార దుర్వినియోగం కారణంగా వైసీపీ 35 వేల ఓట్ల తేడాతో ఓడిపోయిందని చెప్పారు. 2014-19 మధ్య కాలంలో తమ పార్టీకి చెందిన 23 మంది ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎంపీలను చంద్రబాబు తనవైపు తీసుకున్నారని ఆరోపించారు. ఆ తర్వాత తాను పాదయాత్ర చేపట్టగా ప్రజల నుంచి వచ్చిన స్పందన జనసునామీగా మారిందని అన్నారు.2019 అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారని వైఎస్ జగన్ గుర్తు చేశారు.

# తెలంగాణలో బీజేపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరు

(మొదటి పేజీ తరువాయి)

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇచ్చే ఇళ్లు, సన్న బియ్యాన్ని కాంగ్రెస్ గొప్పగా చెప్పుకుంటోందని బండి సంజయ్ విమర్శించారు. కేసీఆర్ మెడలు వంచించి బీజేపీ పార్టీ అని అన్నారు. రజాకార్ల పాలన కంటే ఘోరమైన కేసీఆర్ పాలనలో బీజేపీ కార్యకర్తలు కొట్లాడారని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. దేశాన్ని ఏలిన కాంగ్రెస్ నాలుగు రాష్ట్రాలకే పరిమితమైందని వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని.. కార్యకర్తలు పోలీసు కేసులకు భయపడొద్దని అన్నారు. 'నాపై 109 కేసులున్నా వెనుకడుగు వేసేది లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఇక యుద్ధం చేయాలి. గడప గడపకు బీజేపీ కార్యకర్తలు వెళ్లాలి' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచించారు.

# రూ.20,804 కోట్లతో రైల్వే ప్రాజెక్ట్‌లు

(మొదటి పేజీ తరువాయి)

**ఈ ప్రాజెక్టులు 'కనెక్టివిటీని పెంచడంతో పాటు ప్రయాణాన్ని సులభతరం చేస్తాయని, సరుకులు, ప్రయాణికుల రవాణాను వేగవంతం చేస్తాయని' ప్రభుత్వం తెలిపింది. ఈ ఎనిమిది ప్రాజెక్టులలో రూ. 10,021 కోట్ల విలువైన ఐదు ప్రాజెక్టులు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో 540 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. అరక్కోణం - రేణిగుంట మూడు, నాలుగో లైన్లు (77 కి.మీ), వైట్‌ఫీల్డ్ - బంగారపేట మూడు, నాలుగో లైన్లు (47 కి.మీ), హోసూర్ - ఓమలూర్ డబ్లింగ్ (147 కి.మీ), సేలం - కరూర్ - దిండిగల్ డబ్లింగ్ (159 కి.మీ), సికింద్రాబాద్ (ఘట్‌కేసర్) - కాజీపేట మల్టీట్రాకింగ్ (110 కి.మీ).**

**మిగిలిన రూ. 10,783 కోట్ల విలువైన మూడు ప్రాజెక్టులు పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో 656 కిలోమీటర్ల మేర విస్తరిస్తాయి. ఖరగ్‌పూర్ - ఝూర్సుగూడ (బాగ్దేహి) నాలుగో లైన్, కట్నీ - పెండ్రా రోడ్ నాలుగో లైన్, బిలాస్‌పూర్ (ఉస్లాపూర్) - పెండ్రా రోడ్ మూడో లైన్. దక్షిణాది రాష్ట్రాల్లోని ఐదు ప్రాజెక్టులు 17 జిల్లాల గుండా వెళ్తూ, 2,121 గ్రామాలకు రైలు సౌకర్యాన్ని కల్పిస్తాయి. దీని ద్వారా దాదాపు 52 లక్షల మందికి ప్రయోజనం చేకూరనుంది. తూర్పు, మధ్య భారతదేశంలోని మూడు ప్రాజెక్టులు 14 జిల్లాలను కవర్ చేస్తూ, దాదాపు 56 లక్షల జనాభా ఉన్న 4,790 గ్రామాలను అనుసంధానిస్తాయి.**
**ఈ ప్రాజెక్టుల ద్వారా ఏటా దాదాపు 74 మిలియన్ టన్నుల మేర సరుకుల రవాణా సామర్థ్యం పెరుగుతుందని అంచనా. నవీకరించిన ఈ మార్గాలు బొగ్గు, సిమెంట్, ఇనుము, ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్, ఆహార ధాన్యాలు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువుల రవాణాకు ఎంతగానో తోడ్పడతాయి.**
**"పీఎం గతిశక్తి జాతీయ మాస్టర్ ప్లాన్' కింద చేపట్టే ఈ ప్రాజెక్టుల ద్వారా తిరుపతితో పాటు తమిళనాడు, కర్ణాటకలోని పలు ప్రధాన ఆలయాలు, ముఖ్యమైన పర్యాటక, పుణ్యక్షేత్రాలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని ప్రభుత్వం తెలిపింది. అంతేకాకుండా ఈ ప్రాజెక్టుల వల్ల దాదాపు 20 కోట్ల లీటర్ల చమురు దిగుమతులు తగ్గడమే కాకుండా దాదాపు 104 కోట్ల కిలోల కర్బన ఉద్గారాలు తగ్గుతాయని అంచనా. ఈ ఉద్గారాల తగ్గింపు దాదాపు 4.48 కోట్ల చెట్లు పీల్చుకునే కార్బన్ సామర్థ్యంతో సమానమని ప్రభుత్వం తెలిపింది.**

# మాజీ ఢిల్లీ సీఎస్ రాకేష్ మెహతా ఆత్మహత్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**

ఢిల్లీ మాజీ చీఫ్ సెక్రటరీ, 1975 బ్యాచ్‌కి చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి రాకేష్ మెహతా తనువు చాలించారు. 74 ఏళ్ల మెహతా నోయిడాలోని సెక్టార్ 82లో ఉన్న కేంద్రీయ విహార్ 2 సొసైటీలోని తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడటం స్థానికంగా కలకలం రేపింది. సెప్టెంబరు 6న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫేజ్ 2 పోలీస్ స్టేషన్ బృందం, లోపల నుంచి గడియ పెట్టి ఉన్న తలుపులను పగలగొట్టి చూడగా మెహతా మృతదేహం వేలాడుతూ కనిపించింది. ఘటనా స్థలంలో లభ్యమైన సూసైడ్ నోట్‌లో, తాను ఎదుర్కొంటున్న మానసిక, ఆరోగ్య సమస్యల కారణంతోనే ఈ తీవ్ర నిర్ణయం తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సంఘటన సమయంలో ఆయన భార్య సుమంతి మెహతా డెహ్రాడూన్‌లోని కుమారుడి వద్ద ఉన్నారు. భర్తకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందించకపోవడంతో అనుమానం వచ్చిన ఆమె ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు రంగ్ లోకి దిగారు. పూర్వ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ హయాంలో 2007 నుంచి 2010 నవంబర్ పదవీ విరమణ వరకు మెహతా ఢిల్లీ సీఎస్ (చీఫ్ సెక్రటరీ)గా సేవలందించారు. ఆయన హయాంలోనే ప్రతిష్టాత్మక 2010 కామన్వెల్త్ క్రీడలు జరిగాయి. ఆ సమయంలో ఢిల్లీని ఆధునీకరించే అనేక కీలకమైన రవాణా, విద్యుత్, మౌలిక వసతుల ప్రాజెక్టుల రూపకల్పనలో ఆయన క్రియాశీలక పాత్ర పోషించారు. అంతకుముందు ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వహించి మంచి పేరు తెచ్చుకున్నారు. ఇక, మృతదేహానికి పోస్ట్‌మార్టం పూర్తి చేసిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించగా, సోమవారం లోధి రోడ్ శ్మశానవాటికలో ఆయన దహన సంస్కారాలు ముగిశాయి. ఫోరెన్సిక్ ఆధారాలు, లభ్యమైన సూసైడ్ నోట్ సహాయంతో ఫేజ్ 2 పోలీస్ స్టేషన్ అధికారులు ఈ ఘటనపై మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు.

# బ్రిక్స్ సమ్మిట్ 2026 షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09, అనంతజనశక్తి న్యూస్**

18వ బ్రిక్స్ దేశాధినేతల సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుంది. సెప్టెంబర్ 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఈ రెండు రోజుల సదస్సు జరగనుంది. బ్రిక్స్ సభ్య దేశాలతో పాటు భాగస్వామ్య దేశాలు, ఆహ్వానిత దేశాల ప్రతినిధులు కూడా ఈ సమావేశాల్లో పాల్గొననున్నారు.సదస్సుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. భారత్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సులో ప్రపంచ పాలన, బహుపాక్షిక సహకారం, ఆవిష్కరణలు, స్థిరమైన అభివృద్ధి, ఆర్థిక వృద్ధి వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి.

సెప్టెంబర్ 12న BRICS Summit షెడ్యూల్
సదస్సు తొలి రోజు బ్రిక్స్ సభ్య దేశాల నేతల రాకతో ప్రారంభమవుతుంది.
మధ్యాహ్నం 2:00 గంటలకు
బ్రిక్స్ సభ్య దేశాల నేతలు భారత్ మండపంలోని లెవల్ 2కు చేరుకుంటారు. అనంతరం అధికారిక ఫొటో సెషన్ ఉంటుంది.
మధ్యాహ్నం 2:35 గంటలకు
సమ్మిట్ హాల్‌లో బ్రిక్స్ సభ్య దేశాల నేతల కోసం క్లోజ్డ్‌డోర్ సమావేశం జరుగుతుంది. అనే అంశంపై చర్చిస్తారు.
సాయంత్రం 4:25 గంటలకు
నేతలును సందర్శిస్తారు. ఈ ప్రదర్శన భారత్‌లోని సాంకేతికత, ఆవిష్కరణలు, అభివృద్ధి సామర్థ్యాలను ప్రదర్శించనుంది.
సాయంత్రం 5:05 గంటలకు
బ్రిక్స్ సభ్య దేశాల నేతల ఫ్యామిలీ ఫొటో సెషన్ భారత్ మండపం బయటి లాన్‌లో జరుగుతుంది.
సాయంత్రం 5:10 గంటలకు
బ్రిక్స్ సభ్య దేశాల నేతలు సంయుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారు.




రాత్రి 7:30 గంటలకు
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారత్ మండపం లెవల్ 3లో గాలా డిన్నర్ నిర్వహించనున్నారు.
సెప్టెంబర్ 13న BRICS Summit షెడ్యూల్
సదస్సు రెండో రోజు బ్రిక్స్ భాగస్వామ్య దేశాల నేతలు, ఆహ్వానిత దేశాల ప్రతినిధుల రాకతో ప్రారంభమవుతుంది.
ఉదయం 9:55 గంటలకు
బ్రిక్స్ భాగస్వామ్య దేశాల నేతలు, ఆహ్వానిత దేశాల ప్రతినిధులు భారత్ మండపం లెవల్ 2కు చేరుకుంటారు.
ఉదయం 10:35 గంటలకు
లెవల్ 2లో నేతల ఫ్యామిలీ ఫొటో కార్యక్రమం జరుగుతుంది.

ఉదయం 10:50 గంటలకు
సమ్మిట్ హాల్‌లో కీలక ఓపెన్ సెషన్ ప్రారంభమవుతుంది.
ఈ సెషన్‌కు అనే థీమ్‌ను నిర్ణయించారు. ఈ సమావేశంలో ప్రపంచ ఆర్థిక వృద్ధిని మరింత సమ్మిళితంగా మార్చేందుకు అవసరమైన సహకారం, ఆవిష్కరణలు, స్థిరత్వం, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే సామర్థ్యం వంటి అంశాలపై నేతలు చర్చించనున్నారు.

# గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్

(మొదటి పేజీ తరువాయి)

గణేష్ ఉత్సవాలను ప్రజలు మరింత వైభవంగా, ఉత్సాహంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. దీంతో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల నిర్వాహకులకు విద్యుత్ ఖర్చుల భారం తగ్గనుంది. ప్రభుత్వ నిర్ణయంపై గణేష్ ఉత్సవాల నిర్వాహకులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రజలు ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గణనాథుడి కృపతో రాష్ట్ర ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని కోరుకున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలకు మరింత ఉత్సాహం నెలకొననుంది. మండపాల నిర్వాహకులకు ఉచి త విద్యుత్ సౌకర్యం అందడం వల్ల ఉత్సవాల నిర్వహణలో భక్తులకు కొంత ఆర్థిక భారం తగ్గనుంది.



# మార్చి నాటికి అన్ని భూ సమస్యలకు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

డీఎస్సీపై కొందరు వితండవాదం చేస్తున్నారని.. న్యాయస్థానాలు చీవాట్లు పెట్టినా బుద్ధి రావడం లేదని విమర్శించారు. 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పు వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి సంజీవినిగా మారిందన్న చంద్రబాబు.. ప్రజలు ఇచ్చిన అవకాశంతో ఏపీని అభివృద్ధి పథంలోకి నడిపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు వివరించారు.

**క్క రూపాయి అవినీతి లేకుండా పాస్ పుస్తకాల పంపిణీ**

అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో నిర్వహించిన భూ హక్కుల పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వ భూ విధానాలపై తీవ్ర విమర్శలు చేశారు. భూమికి భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రీ సర్వే, ల్యాండ్ టైటిల్ యాక్ట్ అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అంబాజీపేటలో జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. నీరు జీవం అయితే, భూమి జీవితం అని పేర్కొన్నారు. కోనసీమ అంటే పచ్చని కొబ్బరి చెట్లు, గోదావరి పరవళ్లు గుర్తుకు వస్తాయని అన్నారు. ఎల్‌నినో పరిస్థితులు వచ్చినా గోదావరి నుంచి వెయ్యి టీఎంసీలకు పైగా నీరు సముద్రంలో కలవడం ఆ జీవనది గొప్పతనానికి నిదర్శనమని సీఎం చెప్పారు. పాలన అంటే సచివాలయంలో కూర్చోవడం కాదని, ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడమేనని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి నెల నాలుగు సార్లు ప్రజల మధ్యకు వెళ్తున్నానని, తనతో పాటు ప్రజలు ఎన్నుకున్న ప్రతి ప్రజాప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గత ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో అనేక తప్పిదాలు జరిగాయని ఆరోపించిన సీఎం.. పూర్వీకులు ఇచ్చిన పాస్ పుస్తకాలపై ప్రభుత్వ నేతల ఫొటోలు ముద్రించడం సరికాదన్నారు. ఇళ్ల నిర్మాణాల్లో ఉపయోగించే గ్రానైట్ రాళ్లను పొలాల్లో ఏర్పాటు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను రద్దు చేశామని, భూమికి పూర్తి భద్రత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తాను తొమ్మిదోసారి పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి హాజరవుతున్నానని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దడానికి ఏడాదిన్నర సమయం పట్టిందని పేర్కొన్న సీఎం.. ఒక్క రూపాయి అవినీతికి కూడా తావులేకుండా పాస్ పుస్తకాల పంపిణీ జరుగుతోందన్నారు.

**హైదరాబాద్, సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై బేగంబజార్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బీఎన్ఎస్ సెక్షన్ 356, 352 కింద కేసు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. అలాగే, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌కి ఎంపీ ఫిర్యాదు చేశారు. సీఎం రేవంత్‌పై.. కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కేటీఆర్ వ్యాఖ్యలు పరువు నష్టం, అనుచితంగా ఉన్నాయని ఎంపీ ఆరోపించారు. కేటీఆర్‌పై పలు సెక్షన్ల కింద అభియోగాలు నమోదు చేయాలని సీపీ సజ్జనార్‌కి విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియా, మీడియా ఆధారాలను భద్రపరచాలని ఎంపీ మల్లు రవి కోరారు.

మార్చి నాటికి అన్ని భూ సమస్యలకు పరిష్కారం

అసెంబ్లీ మీద బీఆర్ఎస్ దాడి చేసింది: ఎంపీ మల్లు రవి
బీఆర్ఎస్ సభ్యులు వ్యక్తి ఔన్నత్యాన్ని దెబ్బతీస్తున్నారని ఎంపీ మల్లు రవి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా మాజీమంత్రి హరీశ్‌రావు ప్రవర్తన ఉందని ధ్వజమెత్తారు. ఫాంహౌస్ కేంద్రంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కుట్ర చేస్తున్నారని ఆగ్రహించారు. కావాలనే హరీశ్‌రావు రాష్ట్రపతి పాలన కోరుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ సభ్యులు ఒకరు స్పీకర్‌ను తిడతారని, మరోకరెమో సీఎంను తిడతారని దుయ్యబట్టారు. ఇంకొకరు పోలీసులతో అసభ్యంగా వ్యవహరిస్తారని మండిపడ్డారు. మహిళా కానిస్టేబుళ్లతో బీఆర్ఎస్ సభ్యులు అసభ్యంగా ప్రవర్తించారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ మీద బీఆర్ఎస్ దాడి చేసిందని అన్నారు. ప్రశ్నించడం వేరు, తిట్టడం వేరని చెప్పారు. అందుకే మాజీ మంత్రి కేటీఆర్‌పై బేగంబజార్ పోలీస్ స్టేషన్‌లో తాను ఫిర్యాదు చేశానని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.



# స్కూల్ విద్యార్థులకు ఐఐటీ మద్రాస్ గుడ్‌న్యూస్.. ₹500కే ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సులు!




దేశంలోని పాఠశాల విద్యార్థులకు ప్రఖ్యాత ఐఐటీమద్రాస్ సువర్ణావకాశం కల్పిస్తోంది. ఎనిమిది వారాల పాటు ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. ఒక్కో కోర్సుకు రూ.500 నామమాత్రపు రుసుంతో డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో పాటు ఎలక్ట్రానిక్ సిస్టమ్స్ వంటి అధునాతన కోర్సులను బోధించనుంది. ఐఐటీమద్రాస్‌కు భాగస్వామిగా నమోదు చేసుకున్న పాఠశాలల్లో 9, 10, 11, 12వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు మాత్రమే ఈ అవకాశం ఉంటుంది. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ ఉపాధ్యాయులను సంప్రదించడం ద్వారా ఈ కోర్సుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అక్టోబర్ నుంచి ప్రారంభం కానున్న ఈ కోర్సులకు ఐఐటీ మద్రాస్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఆసక్తి కలిగిన, అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. సర్టిఫికెట్ కోర్సులు అక్టోబర్ 5 నుంచి మొదలవుతాయి. ఐఐటీ మద్రాస్ 'స్కూల్ కనెక్ట్'లో కార్యక్రమంలో దేశం వెలుపల ఉన్న 60కి పైగా పాఠశాలలతో పాటు మొత్తం 4,900కి పైగా స్కూల్స్ భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఇప్పటివరకు 1.75 లక్షల మందికి పైగా విద్యార్థులకు ప్రయోజనం చేకూరింది. రాబోయే కొన్నేళ్లలో దీన్ని 25వేల పాఠశాలలకు విస్తరించడమే ఐఐటీ మద్రాస్ CODE (సెంటర్ ఫర్ అవుట్‌రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్) లక్ష్యంగా పెట్టుకుంది. విద్యార్థులు తమ జీవితంలో ఎంతో కీలకమైన విద్యాపరమైన నిర్ణయాలు తీసుకొనే ముందు వివిధ రంగాలను అన్వేషించేందుకు, అర్థం చేసుకొనేందుకు ఒక అవకాశాన్ని కల్పించేందుకే 'స్కూల్ కనెక్ట్' రూపొందించినట్లు ఐఐటీ మద్రాస్ పేర్కొంది. అలాగే, పాఠశాల విద్యకు, ఉన్నత విద్యకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే దీని లక్ష్యమని తెలిపింది.

ఈ ఏడాది తొమ్మిదో తరగతి విద్యార్థులకు సైతం ఈ కోర్సులకు ఆహ్వానిస్తున్నందుకు తామెంతో సంతోషిస్తున్నట్లు తెలిపింది. ముందుగానే ఆయా రంగాలపై అవగాహన కల్పించడం వల్ల విద్యార్థులు తమ ఆసక్తులను గుర్తించి.. సరైన నిర్ణయాలు తీసుకోవడానికి దోహదపడుతుందని పేర్కొంది. దేశ వ్యాప్తంగా 25వేల పాఠశాలల్లోని విద్యార్థులకు ఈ అవకాశాన్ని అందించాలన్నదే తమ లక్ష్యమని ఐఐటీ మద్రాస్ తన అధికారిక వెబ్‌సైట్‌లో పేర్కొంది.

స్కూల్ కనెక్టులో భాగంగా 17 రంగాలకు సంబంధించిన ముఖ్యమైన కోర్సులను ఐఐటీ మద్రాస్ అందిస్తోంది. వీటిలో డేటా సైన్స్ అండ్ ఏఐ, ఏరోస్పేస్, సైబర్ సెక్యూరిటీ, ఎలక్ట్రానిక్ సిస్టమ్స్, కెమికల్ ఇంజినీరింగ్, మాలిక్యులర్ ఇంజినీరింగ్, ఆర్కిటెక్చర్ అండ్ డిజైన్, ప్రొడక్ట్ డిజైన్, లా, ఎకనమిక్స్ అండ్ ఫైనాన్స్, హ్యుమానిటీస్, ఎకాలజీ, డిజిటల్ హ్యుమానిటీస్, గేమ్ టెక్నాలజీ, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్, ఇంజినీరింగ్ బయోలాజికల్ సిస్టమ్స్ ఉన్నాయి ఈ కోర్సులను ఐఐటీ మద్రాస్, ఇతర ప్రఖ్యాత విద్యా సంస్థల అధ్యాపకులు అభివృద్ధి చేసి అందిస్తారు. ప్రతి కోర్సు ఎనిమిది వారాల వ్యవధి ఉంటుంది. ఇందులో ముందుగా రికార్డ్ చేసిన స్పీచ్‌లు, లైవ్ సెషన్‌లు, అసైన్‌మెంట్‌లు, కంప్యూటర్ ఆధారిత అసెస్‌మెంట్‌లు ఉంటాయి. అలాగే, నిర్దేశించిన అంశాలను పూర్తి చేసిన విద్యార్థులకు ఎనిమిది వారాల ఆన్‌లైన్ కోర్సు విజయవంతంగా పూర్తయిన తర్వాత ఈసర్టిఫికెట్‌లను అందిస్తారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులను సన్మానించడంతో పాటు ఇన్‌స్టిట్యూట్ అధ్యాపకులు, సభ్యులతో ఇంటరాక్షన్ కోసం ఐఐటీ మద్రాస్ క్యాంపస్‌కు కూడా ఆహ్వానిస్తారు.

# పూర్తి వందేమాతరం: నిల్చొని ఉన్న సీఎం.. కాంగ్రెస్ ఫైర్

**జాతీయ గేయం 'వందేమాతరం'ను పూర్తిగా ఆలపించే విషయంలో కాంగ్రెస్, జమ్మూ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. శ్రీనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పూర్తి వందేమాతరం ఆలపించే వరకు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా సహా అందరూ నిల్చొనే ఉన్నారు. దీనికి సంబంధించిన వీడియోను కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. పూర్తి వందేమాతరాన్ని ఆలపించడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు పాడినట్లు వందేమాతర గేయం తొలి రెండు చరణాలను మాత్రమే పాడాలనే తమ**



**డిమాండ్‌కు మద్దతివ్వాలని నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ నేతలను కోరారు.**

**కాంగ్రెస్ తీరుపై నేషనల్ కాన్ఫరెన్స్ అసహనం వ్యక్తం చేసింది. ఇండియా కూటమి భాగస్వామిగా తమ మిత్రపక్షాలపై షరతులు విధించే అధికారం కాంగ్రెస్‌కు లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో ఆ పార్టీ భావజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నట్లు తెలిపింది. దీనిపై కాంగ్రెస్ నేత కపిల్ సింగ్ స్పందిస్తూ.. ఒమర్ అబ్దుల్లా, ఫరూక్ అబ్దుల్లా ఇండియా కూటమిలో భాగమేనని అన్నారు. కూటమి భాగస్వాములుగా కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలను వారు గౌరవించాలని పేర్కొన్నారు. దీంతో ఇరు పార్టీ నేతల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది.**

**మరో ముస్లిం లీగ్‌గా కాంగ్రెస్..**

**పూర్తి వందేమాతరం ఆలపించడాన్ని వ్యతిరేకించినందుకు కాంగ్రెస్‌పై భాజపా విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ 'కొత్త ముస్లిం లీగ్' గా మారిందనడానికి దాని ప్రవర్తనే నిదర్శనమని పేర్కొంది. వందేమాతరం విషయంలో ఆ పార్టీ ఏకాకిగా నిలిచిపోయిందని తెలిపింది.**

# పిరికి జడ్జీని అనిపించుకోను.. మరణాన్నే ఎంచుకుంటా

**23 మరణశిక్షలు విధించిన జడ్జి స్పష్టీకరణ**



పిరికివాడైన న్యాయమూర్తినని అనిపించుకోవడం కంటే మరణాన్నే తాను ఇష్టపడతానని ఉత్తర్‌ప్రదేశ్‌లోని ముజఫ్ఫర్‌నగర్ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి రవికుమార్ దివాకర్ స్పష్టంచేశారు. నాలుగు నెలల వ్యవధిలో 23వ మరణశిక్ష తీర్పును సోమవారం వెలువరిస్తూ ఆయన పలు వ్యాఖ్యలు చేశారు. వరకట్నం కోసం డిమాండ్ చేస్తూ 2018లో శాపుర్ పట్టణంలో భార్యకు నిప్పంటించి చంపిన కేసులో ఫాస్ట్‌ట్రాక్ న్యాయమూర్తిగా ఆయన తీర్పునిచ్చారు. 11 మంది సాక్షులు విచారణలో ఎదురుతిరిగినా, మృతురాలి మరణ వాంగ్మూలం ఒక్కదాన్ని పరిగణనలో తీసుకుని శిక్ష విధిస్తున్నట్లు ప్రకటించారు. స్వల్ప వ్యవధిలో 10 కేసుల్లో 22 మందికి ఆయన మరణదండన విధించగా తాజాగా ఇంకొకటి చేరింది. ''మాఫియా ముఠాలు, నేరగాళ్ల నుంచి నాకు బెదిరింపులు వస్తున్నాయి. ఇలాంటివారికి లబ్ధి కలిగించడానికి నా కోర్టు నుంచి 100 తీవ్రమైన కేసుల్ని తప్పించారు'' అని న్యాయమూర్తి తెలిపారు. తనకు రక్షణ కవచాన్ని తగ్గించారని ఆయన ఉన్నత వర్గాల దృష్టికి తీసుకువెళ్లినట్లు సమాచారం.



# దిల్లీ మాజీ సీఎస్ రాకేశ్ మెహతా ఆత్మహత్య

మాజీ ముఖ్యమంత్రి షీలాదీక్షిత్ హయాంలో దిల్లీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్)గా పని చేసిన రాకేశ్ మెహతా(74) నొయిడాలో ఆత్మహత్య చేసుకున్నారు. సెక్టార్ 82లో ఉన్న నివాసంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఆదివారం ఆయన ఉరి వేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. రాకేశ్ 1975 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి. తన ఆత్మహత్యకు మానసిక, ఆరోగ్య సమస్యలే కారణమంటూ మాజీ సీఎస్ రాసిన లేఖను గుర్తించారు. రాకేశ్ 2007 నుంచి 2010 వరకు దిల్లీ సీఎస్‌గా విధులు నిర్వర్తించారు. ఆయన పదవీ కాలంలోనే 2010లో కామన్వెల్త్ క్రీడలు జరిగాయి. దిల్లీ మున్సిపల్ కార్పొరేషన్(ఎంసీడీ) కమిషనర్‌గానూ సేవలు అందించారు. సోమవారం లోధి రోడ్‌లోని శ్మశానవాటికలో ఆయన అంత్యక్రియలు జరిగాయి.

# విజయన్, ఆయన కుటుంబంపై ఎఫ్ఐఆర్ నమోదు చేయండి



**- సీఎంఆర్ఎల్ కేసు వ్యవహారంలో కేరళం డీజీపీకి ఈడీ లేఖ**

**కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటిల్ లిమిటెడ్ (సీఎంఆర్ఎల్) కేసు కేరళం రాజకీయాల్లో మరోసారి దుమారం రేపుతోంది. ఈ అంశంపె మాజీ ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన కుమార్తె వీణ టి, అల్లుడు పి.ఎ.మహమ్మద్ రియాస్‌తో పాటు మరికొందరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరుతూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కేరళ డీజీపీకి లేఖ రాసింది. ఈ మేరకు అధికారిక వర్గాలు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నాయి.**

**మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల ప్రకారం, జరిపిన సోదాలు, దర్యాప్తులో లభించిన సాక్ష్యాల ఆధారంగా విజయన్, వీణ, రియాస్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఈడీ కోరినట్లు సమాచారం. కేరళకు చెందిన మైనింగ్ సంస్థ 'కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ సంస్థ', గతంలో వీణాకు చెందిన 'ఎక్సాలాజిక్ సొల్యూషన్స్'కు ఐటీ కన్సల్టెన్సీ సేవల పేరుతో రూ.2.73 కోట్ల మేర అక్రమ చెల్లింపులు జరిపినట్లు ఈడీ ఆరోపిస్తోంది. తిరువనంతపురంలో విజయన్, వీణ నివాసంలో జూన్ నెలలో సోదాలు నిర్వహించి, అనంతరం విచారణ చేపట్టింది. వీణ నివాసంలో జరిపిన సోదాల్లో కొన్ని చేతిరాత పత్రాలను స్వాధీనం చేసుకున్నామని, వాటిలో దుబాయ్‌కి జరిగిన కొన్ని నిధుల బదిలీలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని ఈడీ ఆగస్టులో తెలిపింది. ఇందులో భాగంగా ఈ కేసుకు సంబంధించి తగిన సాక్ష్యాధారాలు లభించాయన్న ఈడీ.. తాజాగా విజయన్, ఆయన కుటుంబ సభ్యులపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కేరళం డీజీపీ చంద్రశేఖర్‌కు లేఖ రాసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఈ కేసు మొదటి నుంచీ కేరళలో రాజకీయంగా దుమారం రేపుతోంది. తన కుమార్తెపై ఈడీ కేసు నమోదు చేయడాన్ని రాజకీయ కక్ష సాధింపుగా విజయన్ గతంలో అభివర్ణించారు. సీఎంఆర్ఎల్ లంచం కేసులో తమపై ఎలాంటి విచారణ జరిగినా భయపడేదీ లేదని విజయన్ అల్లుడు పి.ఎ.మహమ్మద్ రియాస్ పేర్కొన్నారు. తాము ఎలాంటి తప్పు చేయలేదని ఆయన స్పష్టంచేశారు.**

**చట్టప్రకారం చర్యలు: హోంమంత్రి**

**దీనిపై తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడిన కేరళం హోంమంత్రి రమేశ్ చెన్నితాల.. ఈడీ లేఖను పరిశీలించి చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు.**

'ఐ లవ్ యూ' చెప్పి.. ఫిర్యాదు చేసుకో అంటూ

# ర్యాపిడో రైడర్ ఎదురుదాడి!




పార్సిల్ డెలివరీ చేశాడు.. ఆ తర్వాత 'ఐ లవ్ యూ' అంటూ మెసేజ్ పంపాడు. దీంతో మహిళ అభ్యంతరం చెప్పడంతో.. క్షమాపణ చెప్పాల్సిందిపోయి ఎదురుదాడికి దిగాడు. నోయిడాలో చోటుచేసుకున్న ఈ ఘటనపై ఓ మహిళ పెట్టిన పోస్టు సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. నోయిడాకు చెందిన మహిళకు ర్యాపిడో రైడర్ పార్సిల్ అందించాడు. ఆ తర్వాత 'హలో.. ఎలా ఉన్నారు? అని సందేశం పంపాడు. వెంటనే 'ఐ లవ్ యూ' అని మరో మెసేజ్ చేశాడు. దీంతో అసౌకర్యానికి గురైన ఆమె ఇకపై తనకు మెసేజ్‌లు పంపవద్దని చెప్పడంతో పాటు, పోలీసులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. అయినా రైడర్ ఏమాత్రం వెనక్కి తగ్గలేదు. 'ఫిర్యాదు చేసుకో.. రాపిడోలో చేయి' అంటూ బదులిచ్చాడు. ఈ సంభాషణకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను ఆమె లింక్డ్‌ఇన్‌లో పంచుకున్నారు. ర్యాపిడో రైడర్ల నియామకం, ప్రయాణికుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తారు. ఈ ఘటనపై స్పందించి ర్యాపిడో క్షమాపణలు చెప్పింది. వినియోగదారుల భద్రత, గౌరవం తమకు అత్యంత ముఖ్యమని పేర్కొంది. అయితే రైడర్‌పై తీసుకున్న చర్యలను వెల్లడించలేదు. అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు కోరుతున్నారు.

# ఆమె ప్రియురాలితో వెళ్లిపోయింది..?



ఇద్దరు వివాహితలు ఇళ్లలోంచి హఠాత్తుగా అదృశ్యమయ్యారు. హరియాణాలో వెలుగుచూసిన ఈ ఘటన కలకలం రేపుతోంది. వారి నలుగురు పిల్లలతో పాటు ఇళ్లలోనుంచి రూ.9 లక్షల విలువైన నగలు, నగదు తీసుకెళ్లారు. మహిళలు ఇద్దరూ చిన్ననాటి స్నేహితులు. కొంతకాలంగా వారిద్దరూ సన్నిహితంగా ఉంటున్నారని వారి భర్తలు తెలిపారు. ఇంటి నుంచి వెళ్లిపోయిన తర్వాత వారి వాట్సాప్ సంభాషణలు బయటపడటంతో వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఆ చాటింగ్‌లో 'మై లవ్' 'మై క్యూట్ వైఫ్' అంటూ రొమాంటిక్ సంభాషణలు ఉన్నట్లు తెలుస్తోంది.

ఇళ్లను వదిలి వెళ్లే ముందే రహస్యంగా ఇద్దరు పెళ్లి చేసుకున్నారని వారి భర్తలు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. అదృశ్యమైన మహిళల కోసం గాలింపు చేపట్టారు. మొబైల్ లొకేషన్ ఆధారంగా ఆచూకీ తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో ఇద్దరూ కలిసి వెళ్లిపోయారా? లేక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# గాయపడిందని పట్టుకోబోతే ఒక్కసారిగా తిరగబడ్డ చిరుత



రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన చిరుతను అటవీశాఖ అధికారులు పట్టుకోవడానికి ప్రయత్నించగా వారిపైనే దాడి చేసిన ఘటన కర్ణాటకలో చోటుచేసుకొంది. దావణగెరె సమీపంలోని బెంగళూరుపుణె జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారుజామున చిరుత రోడ్డు దాటుతుండగా ఓ వాహనం ఢీకొట్టడంతో గాయపడింది. నడవలేని స్థితిలో రహదారి పక్కనే కాలువలో పడిపోయింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు అక్కడికి చేరుకొని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. చికిత్స కోసం తరలించడానికి వీలుగా మత్తుమందు ఇచ్చేందుకు కాస్త దగ్గరికి వెళ్లారు. అప్పటివరకు అచేతనంగా పడి ఉన్న చిరుత ఒక్కసారిగా వారిపై దాడికి దిగింది. అటవీశాఖ ఉద్యోగి మరుళసిద్ధప్పను వెంబడించగా, మిగిలిన సిబ్బంది అప్రమత్తమై దాన్ని కట్టడి చేశారు. మత్తు మందు ఇచ్చాక సంరక్షణ కేంద్రానికి తరలించారు. గాయపడిన మరుళసిద్ధప్పను దావణగెరె ఆసుపత్రికి తరలించారు.

# పల్లకి పొలిమేర దాటాలి.. సంతోషాలు దక్కాలి

డప్పుల మోత.. భక్తుల ప్రార్థనలు.. ప్రత్యేకంగా అలంకరించిన పల్లకి.. పట్టణ సరిహద్దులు దాటిన తర్వాత పూజా సామగ్రిని అక్కడే విడిచిపెట్టడం.. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పుర్‌లో ఇది తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయం. అదే 'భంగారం బిడాయి'. ప్రజల అనారోగ్యాలు, బాధలు, కష్టాలు, దుఃఖాలను భంగారం దేవుడు తన వెంట తీసుకెళ్లి.. ఆ ప్రాంతానికి శాంతి, సౌభాగ్యం, మంచి పంటలను ప్రసాదిస్తాడని స్థానికులు విశ్వాసంతో ఈ వేడుక నిర్వహిస్తారు. రక్షాబంధన్ తర్వాత శ్రావణ మాసం చివర్లో, భాద్రపద మాసం ప్రారంభ సమయంలో ఐదు రోజులపాటు ప్రత్యేక పూజలు చేస్తారు. స్థానిక మాత మావ్లీ ఆలయంలో పవిత్ర దారం కట్టడంతో ఈ సంప్రదాయం ప్రారంభమవుతుంది. వేడుకల్లో భక్తులు పసుపు, నూనెలతోపాటు తమ మొక్కులు, కానుకలు దేవుడికి సమర్పిస్తారు. వాటన్నింటినీ సేకరించి ఆలయ ప్రాంగణంలోని ఓ రాయి కింద భద్రపరుస్తారు. పూజల అనంతరం బయటకు తీసి ప్రత్యేకంగా సిద్ధం చేసిన పల్లకిలో ఉంచుతారు. 'సారా' అని పిలిచే పూజారులు ఆ పల్లకిని డప్పుల మోత మధ్య తీసుకెళ్లి ఊరి పొలిమేరలో విడిచిపెడతామని దేవ్ కమిటీ ఉపాధ్యక్షుడు అర్జున్ దేవాంగన్ తెలిపారు.





# బడికి దూరమై... భవిత ప్రశ్నార్ధకమై!

గత దశాబ్ద కాలంలో దేశంలో 94వేల ప్రభుత్వ పాఠశాలలు మూతపడినట్లు నీతిఆయోగ్ నివేదిక చెబుతోంది. అంటే, రోజుకు సుమారు 25 పాఠశాలలు మూతపడినట్లు లెక్క. పాఠశాలల క్రమబద్ధీకరణ, మూసివేత విద్యాహక్కు చట్టం ఉనికికే విఘాతంలా మారుతున్నాయి. ప్రభుత్వ బడులు అందుబాటులో లేక, ప్రైవేట్ ఫీజుల ధాటికి తట్టుకోలేక పలువురు చిన్నారులు చదువులకు దూరమవుతుండటం ఆందోళనకరం. ముఖ్యంగా దీనివల్ల పేద, గ్రామీణ విద్యార్థుల భవిత అగమ్యగోచరమవుతోంది.

పేదపిల్లలకు విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు అంతకంతకూ తగ్గిపోతుండటం విచారకరం. ఆ బడుల్లో విద్యార్థుల నమోదూ తగ్గుతోంది. 2005లో దేశవ్యాప్తంగా 71 శాతంగా ఉన్న నమోదు, 2024-25 నాటికి 49.24 శాతానికి పడిపోయింది. 2025-26 విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు 86 లక్షల విద్యార్థులను కోల్పోగా, ప్రైవేట్ బడుల్లో చేరికలు అదనంగా 88 లక్షల మేరకు పెరిగినట్లు నివేదికలు చెబుతున్నాయి. గత దశాబ్దంలో ప్రైవేట్ బడులు 2.88 లక్షల నుంచి 3.31 లక్షలకు చేరాయి. ఈ నేపథ్యంలో దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాల పిల్లల చదువుల సంగతేంటనే ప్రశ్న తలెత్తుతోంది.

క్రమబద్ధీకరణ నెపంతో అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వ బడులు మూతపడుతుండటంతో ఒక కిలోమీటర్ పరిధిలో ప్రాథమిక, మూడు కిలోమీటర్ల పరిధిలో అప్పర్ ప్రైమరీ స్కూలు ఉండాలనే విద్యాహక్కు నిబంధన బుట్టదాఖలవుతోంది. ఆర్టికల్ 21ఏ ప్రకారం విద్యా హక్కును బలోపేతం చేయడానికి దశాబ్దాలుగా కొనసాగుతున్న కృషి, నాణ్యమైన చదువులపై మిగిలిన ఆశ కూడా ఆవిరయ్యే పరిస్థితి కనిపిస్తోంది. పట్టణాలకు వలసలు, మౌలిక వసతుల కల్పనలో అలసత్వం, పాతకాలపు బోధనా విధానాలు, పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రుల పాత్ర తగ్గడం, యాజమాన్య కమిటీల పాత్ర నామమాత్రంగా మారడం వంటి పరిణామాలు ప్రైవేట్ రంగానికి సానుకూలంగా మారుతున్నాయి. పరిస్థితులు ఇలాగే క్లిష్టంగా కొనసాగితే ముఖ్యంగా ఆడపిల్లల చదువుకు భరోసా ఉండదు. సమీపంలో పాఠశాల లేకపోవడం, ఇప్పటికీ లింగ వివక్ష తగ్గకపోవడంతో బాలికలు బడి మానేసి ఇంటి పనులకే పరిమితమై బాల్య వివాహాల విషవలయంలో చిక్కుకుపోయే ముప్పుంది. బడికి దూరమయ్యే మగపిల్లలు బాల కార్మికులుగా మగ్గిపోయే ప్రమాదం పొంచి ఉంది.

### మౌలిక సదుపాయాలకూ కొరతే...

ఈ విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా 4,791 ప్రభుత్వ పాఠశాలలను మూతవేయడమో లేదా క్రమబద్ధీకరించడమో చేశారు. దీంతో పిల్లలను దూర ప్రాంతాలకు పంపలేక, ప్రైవేట్ భారాన్ని మోయలేక దినసరి కూలీలు, వలస జీవులు, వ్యవసాయ కార్మికులు వంటి వారు తమ బిడ్డల భవితపై ఆందోళన చెందుతున్నారు. విద్యాహక్కు చట్టం ఉచిత నిర్బంధ విద్యకు పట్టంకట్టినప్పటికీ పాఠశాలల క్రమబద్ధీకరణ, మూసివేత వంటి కీలక నిర్ణయాల్లో ప్రజల భాగస్వామ్యం లేకుండానే ప్రభుత్వాలు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నాయి. మరోవైపు, మౌలిక వసతుల కల్పనలో 98 శాతం ప్రగతి సాధించినట్లు యూడైస్-2025 నివేదిక వెల్లడించింది. కానీ, ప్రథమ్ నివేదిక 2024 ప్రకారం వాస్తవాలు భిన్నంగా ఉన్నాయి. బాలికలకు వినియోగ యోగ్యమైన పారిశుద్ధ్య వసతి 72 శాతం బడుల్లోనే ఉంది. సుమారు 67వేల పాఠశాలల్లో మరుగుదొడ్లు వాడుకోవడానికి పనికిరావు. 77.7 శాతం బడుల్లో తాగునీటి సౌకర్యం ఉన్నా అందులో ఇరవైశాతం చోట్ల అది నిరుపయోగమవుతోంది. సరైన క్రీడా ప్రాంగణాలైతే 66 శాతం బడుల్లోనే ఉన్నాయి. ఎన్‌సీఈఆర్‌టీ సర్వే ప్రకారం, తొమ్మిదో తరగతి విద్యార్థుల్లో 71 శాతం చిన్నచిన్న కాన్సెప్టులను అర్థం చేసుకోలేని స్థితిలో ఉన్నారు. మూడో తరగతి విద్యార్థుల్లో 40 శాతంమంది చిన్న కథలను కూడా చదివి అర్థం చేసుకోలేకపోతున్నారు. 36 శాతం మంది కూడికలు కూడా చేయలేకపోతున్నారు. కనీస సామర్థ్యాలు సాధించలేని పిల్లల్లో బడిపై పెరుగుతున్న విముఖత, ఉపాధ్యాయులపై పనిఒత్తిడి వంటివన్నీ కలిసి చదువులకు దూరమవుతున్న విద్యార్థుల సంఖ్య పెరుగుతూనే ఉంది. ఈ పరిస్థితులు మారాలంటే, ప్రభుత్వాలు, పాఠశాల యాజమాన్యాలు ఉమ్మడిగా, ప్రాంతాల వారీగా ప్రణాళికలు రచించాలి. ప్రాథమిక, ఎలిమెంటరీ స్థాయిదాకా విద్యాహక్కు చట్టం నిబంధనల మేరకు ఆవాసాలకు దగ్గరలో పాఠశాలలు కొనసాగించాలి. తగినంత మంది ఉపాధ్యాయులతో విద్యార్థులకు సమాన ప్రావీణ్యాన్ని అందించాలి. క్రమబద్ధీకరణ, మూసివేత ప్రక్రియకు స్వస్తి చెప్పి ప్రత్యామ్నాయాలను యోచించాలి. పిల్లలను ఆకట్టుకోలేని సంప్రదాయ బోధన పద్ధతులను మానేయాలి. సిలబస్ పూర్తి చేయడమే పరమావధి అనే ధోరణిని వీడాలి. అభ్యసన లేమితో బాధపడే విద్యార్థులను తీర్చిదిద్దడంలో అలసత్వం వదలాలి. మార్కులపైనే దృష్టి పెట్టే దృక్పథాన్ని మార్చుకోవాలి. బోధన, వ్యూహాలు, పాఠ్య ప్రణాళికల తయారీలో పాఠశాలలకు స్వయంప్రతిపత్తి కల్పించాలి.

### నిరంతర శిక్షణ

యూడైస్-2024 అంచనాల ప్రకారం శిక్షణ పొందిన ఉపాధ్యాయుల్లోనూ చాలామందిలో బోధన నైపుణ్యాలు లోపించాయి. కాబట్టి ఉపాధ్యాయులకు నామమాత్రపు శిక్షణతో సరిపెట్టకూడదు. అనుభవాత్మక, ప్రాజెక్ట్ ఆధారిత విద్యను అందించేలా, సింగపూర్ పద్ధతిలో 'టీచ్ లెస్-లెర్న్ మోర్' తరహాలో వారిని తీర్చిదిద్దాలి. విద్యార్థి సమయాన్ని అభ్యసనకు, సాధనకు, రివిజన్‌కు కేటాయించేలా బోధనా వ్యూహాలు అమలు చేయాలి. సేవ్ ది చిల్డ్రన్, సిప్స్, యూనిసెఫ్, తెలుగు రాష్ట్రాల పాఠశాల విద్యాశాఖలు రూపొందించి అమలు చేసిన 'లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్' కార్యక్రమాన్ని బలోపేతం చేయాలి. నీతిఆయోగ్ చెప్పినట్లు బోధనేతర పనులకు స్వస్తి చెప్పి, యాప్‌ల బెడదను తగ్గిస్తే ఉపాధ్యాయులకు బోధన కోసం మరింత సమయం దొరుకుతుంది. సరైన శిక్షణ, నిరంతర పఠనం, వినూత్న బోధనకు టీచర్లు అంకితమయ్యేలా ప్రోత్సహించాలి. విద్యార్థుల ప్రగతిలో ముందంజలో ఉన్న రాష్ట్రాల వ్యూహాలను అధ్యయనం చేయడం ద్వారా బోధన ప్రక్రియలను మెరుగుపరచుకోవచ్చు. పాఠశాల యాజమాన్య కమిటీలను బలోపేతం చేసి, బడి విషయంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో అది ప్రధాన పాత్ర పోషించేలా చూడాలి. ఏకోపాధ్యాయ పాఠశాల వ్యవస్థకు స్వస్తి పలకాలి. నాణ్యమైన చదువులే గీటురాళ్లుగా సర్కారీ బడిని తీర్చిదిద్దాలి.



# కమ్ముకొస్తున్న నీటిఎద్దడి

**సూపర్ ఎల్‌నినో ప్రభావంతో తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగానూ చాలాచోట్ల దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయి. భారత వాతావరణ శాఖ(ఐఎండీ) లెక్కల ప్రకారం కిందటి నెల వరకు 312 జిల్లాల్లో సరైన వానలు కురవలేదు. 38 జిల్లాల్లో కరవు ఛాయలు అలముకున్నాయి. సెప్టెంబర్‌లోనూ సాధారణం కంటే తక్కువ వర్షా లే పడతాయన్న ఐఎండీ విశ్లేషణ రైతాంగాన్ని తీవ్రంగా కలవరపరుస్తోంది. ఇప్పటిదాకా ఆంధ్రప్రదేశ్‌లో వర్షపాతంలో లోటు 45శాతందాకా నమోదైంది. తెలంగాణలోనూ 20శాతం తక్కువ వర్షా లు పడ్డాయి. ప్రకాశం, అన్నమయ్య, వరంగల్, జనగామ, మేడ్చల్ మల్కాజిగిరి వంటి జిల్లాలు వర్షా భావంతో మరింతగా విలవిల్లాడుతున్నాయి. ఉభయ రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో బావులు, చెరువులు అడుగంటాయి. భూగర్భ జలాలు పాతాళానికి చేరాయి. దాంతో వరి, పత్తి, కూరగాయలు, పండ్లు, పప్పుదినుసుల పంటల వంటివి**



**నిలువునా ఎండిపోతున్నాయి. అదనులో వానలు ముఖం చాటేయడంతో అనేక ప్రాంతాల్లో ఈసారి పొలాలు బీడుపడ్డాయి. పంటవేసిన రైతుల్లోనూ చాలామందికి కన్నీళ్లే మిగులుతున్నాయి. పెట్టుబడులు సైతం చేతికిరానంత నిస్సహాయ స్థితిలో ఉన్న అన్నదాతలను ప్రభుత్వాలు ఆదుకోవాలి. రాబోయే రోజుల్లో నీటిఎద్దడి తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా పరిశ్రమించాలి!**

మామూలుగా నవంబరుజనవరి మధ్య తీవ్రస్థాయికి చేరుకునే ఎల్‌నినో ఈసారి అంతకుముందే విశ్వరూపం చూపిస్తోందని ఐక్యరాజ్య సమితి తాజాగా స్పష్టం చేసింది. తత్ఫలితంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావాన్ని తెలుగు రాష్ట్రాలు ఇప్పటికే చవిచూస్తున్నాయి. చినుకు నేలకు దిగకపోవడంతో క్రమంగా నీటిఎద్దడి కమ్ముకొస్తోంది. నిరుడు ఆగస్టుతో పోలిస్తే ఈ సంవత్సరం అదే సమయానికి హైదరాబాద్‌లో భూగర్భ జలమట్టాలు అయిదు మీటర్ల మేర కిందకు దిగిపోయాయి. పలు ఏపీ జిల్లాల్లో ఇవే దృశ్యాలు కనపడుతున్నాయి. ఈ నేపథ్యంలో యంత్రాంగం అత్యవసర జల పరిస్థితిని ప్రకటించి జిల్లాల వారీగా కార్యాచరణను ప్రారంభించాలి. ఎల్‌నినో మూలంగా రాబోయే వేసవి కాలం మరింత భయానకంగా ఉంటుందన్న హెచ్చరికలను దృష్టిలో పెట్టుకుని ప్రజల గొంతెండిపోకుండా ఇప్పటి నుంచే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నీటికి కటకట తలెత్తే ప్రాంతాల్లో నిర్మాణాలు, పార్కులకు సీవరేజ్ ప్లాంట్లలో శుద్ధిచేసిన జలాలను వాడేలా చూడాలి!

కనీవినీ ఎరగని రీతిలో విజృంభిస్తున్న ఎల్‌నినోను ఎదుర్కోవాలంటే నీటి లభ్యత, వ్యవసాయం, రిజర్వాయర్ల స్థితిగతులను ఐఎండీ, కేంద్ర భూగర్భ జలమండలి, జలసంఘం, రాష్ట్ర ప్రభుత్వాలు వారానికోసారి సమీక్షించడం అత్యావశ్యకం. అందుబాటులో ఉన్న జలవనరులను సద్వినియోగం చేసుకునే విధంగా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవడం తప్పనిసరి. ఈ విషయంలో వ్యవసాయ, జల నిపుణులు, వర్సిటీల్లోని పరిశోధకులు, క్షేత్రస్థాయి అధికారులు, పౌరసమాజం కలిసికట్టుగా పనిచేయాలి. వానల రాకడపై తీవ్ర అనిశ్చితి నెలకొన్నందువల్ల తక్కువ నీటితో సాగుచేయగల పంటలను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. వాటికి సంబంధించిన పరిశోధనలకు దన్నుగా నిలవాలి. చెన్నై, లక్షద్వీప్, గుజరాత్‌లోని పలుచోట్ల సముద్రపు నీటిని శుద్ధిచేసి స్థానికుల దాహార్తిని తీర్చుతున్నారు. పరిశ్రమల అవసరాలకూ ఆ జలాలను మళ్లిస్తున్నారు. భారతావనికి పదకొండు వేల కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం ఉంది. కాబట్టి ఎంపిక చేసిన ప్రాంతాల్లో సౌరశక్తితో పనిచేసే డీశాలినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తే తీరప్రాంత వాసులకు మంచినీటి కరవు లేకుండా చూడవచ్చు!

# మూడో స్వాతంత్ర్య సమరమా?

**జంతర్ మంతర్ వద్ద పోరాట జ్వాలలు జ్వలించిన జూలై తొలి రోజుల్లో అక్కడకు వెళ్లి యువ ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన రాజకీయవేత్తలలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా ప్రథమురాలు. మూడు వారాల అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినప్పుడు 'ఫాసిస్టు, మత దురహంకార ప్రభుత్వాన్ని దాసోహం చేసుకుని భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడినందుకు' ఆ యువ చైతన్యశీలురకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గత పన్నెండు సంవత్సరాలుగా ప్రతిపక్షాలు సాధించలేని దానిని కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) సాధించిందని కూడా ఆమె వ్యాఖ్యానించారు. మహువా మెచ్చుకోలు పూర్తిగా యోగ్యమైనది. విద్యామంత్రి రాజీనామా, పార్లమెంటు వర్షా కాల సమావేశాలకు హోంమంత్రి సుదీర్ఘంగా గైర్హాజరవడం, బీజేపీ సంస్థాగత పదవులలో ఉన్న పలువురు సీనియర్ నాయకులకు ఉన్నపాటున ఉద్వాసన చెప్పడం, మరీ ముఖ్యంగా నడిరేయి వేళ ప్రధానమంత్రి వీడియో సందేశాలు... ఇవన్నీ, దురహంకారమే సహజ నైజంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం కనీసం తాత్కాలికంగానైనా బలహీనపడి, గందరగోళంలో పడిందని నిరూపించాయి. సీజేపీ యువ పోరాటశీలురు ఇప్పటివరకు సృష్టించిన అపూర్వ చైతన్య ప్రభంజనాన్ని అదే రీతిలో కొనసాగించి తద్వారా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఇత్యాది రాజ్యాంగబద్ధ హామీలను మరింత సంపూర్ణంగా పునరుద్ధరించగలరా? లేదా అనే విషయాన్ని ఇప్పటికిప్పుడు చెప్పలేము. ఏమైనా సీజేపీ ఒక అపూర్వ ఆశాభావాన్ని మొలకెత్తించింది. చరిత్రకారులు జ్యోతిషులు కాదు కనుక, భవిష్యత్తులోకి దృష్టి సారించే బదులు గతకాలంలో జంతర్ మంతర్ ఆందోళనలకు సదృశమైన పోరాటాల వైనాలను అన్వేషించదలచుకున్నాను.**

ప్రజాజీవితంపై చెరగని ముద్ర వేసిన భారతీయ విద్యార్థి ఉద్యమాలలో ఎన్నదగిన మొట్టమొదటిది 125 సంవత్సరాల క్రితం ప్రజ్వరిల్లింది. బెంగాల్‌లో స్వదేశీ ఉద్యమంలో అది అంతర్భాగంగా ఉంది. చరిత్రకారుడు సుమిత్ సర్కార్ ఇలా వ్యాఖ్యానించారు: బెంగాల్‌లోని ప్రతి జిల్లాకు చెందిన ఎంతో మంది యువజనులు విద్యాభ్యాసానికి కలకత్తాలో ఉన్నారు. వారి ద్వారానే స్వదేశీ ఉద్యమం వంగభూమిలో నలుమూలలకూ దావానలంలా వ్యాపించింది'. 'ఉద్యమ నాయకులు చాలా వరకు డాక్టర్లు, న్యాయవాదులు మొదలైన వృత్తి నిపుణుల కుటుంబాలు లేదా భూస్వామ్య కుటుంబాల నుంచి వచ్చినవారు కాగా కార్యకర్తలు అందరూ విద్యార్థులే. వారిలో అత్యధికులు నవయవ్వనంలో ఉన్నవారే 'అని కూడా సుమిత్ సర్కార్ పేర్కొన్నారు.

తదనంతర సంవత్సరాలలో విద్యార్థులు గాంధీ, భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలో వలసపాలన వ్యతిరేక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం, పౌర శాసనోల్లంఘనలోనూ పురుష విద్యార్థులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు, జైలుకు వెనుకాడేవారు కాదు. క్విట్ ఇండియా ఉద్యమంలో విద్యార్థి లోకం చరిత్రాత్మక పాత్ర నిర్వహించింది. వేలాది విద్యార్థులతో జైళ్లు నిండిపోయాయి. విద్యార్థినులు, యువ మహిళలు క్రియాశీల పాత్ర నిర్వహించడం క్విట్ ఇండియా ఉద్యమ మరో విశిష్ట చరిత్ర. ఈ సందర్భంగా బొంబాయి విశ్వ విద్యాలయ విద్యార్థిని ఉషా మెహతా పాత్ర గురించి ప్రస్తావించవలసి ఉన్నది. వలస పాలకులపై తిరుగుబాటు చేసిన ఉష అజ్ఞాతంలోకి వెళ్లారు. ఆ రహస్య జీవితంలో ఆమె నిర్వహించిన 'కాంగ్రెస్ రేడియో' విద్యార్థులను, ప్రజలను సమరోన్ముఖులను చేసింది.

చారిత్రక పత్రాల భాండాగారంలో ఉన్న 'కర్ణాటక్ ఇన్ రివోల్ట్' అన్న ఫైలును నేను అధ్యయనం చేశాను. ఇప్పుడు కర్ణాటక రాష్ట్రంగా ఉన్న ప్రాంతాలలో విద్యార్థుల పోరాట పటిమ క్విట్ ఇండియా ఉద్యమ విశేష లక్షణంగా ఉందని ఆ పత్రాలు తెలియజేశాయి. బెల్గాం, గడాగ్, బెంగళూరు, మైసూరు, మంగుళూరు, బీజాపూర్, బళ్లారి, సిర్సి మొదలైన పట్టణాలు, నగరాలలో విద్యార్థులు పెద్దసంఖ్యలో ఉద్యమంలో పాల్గొన్నారు. బాయ్‌కాట్‌లు, హర్తాళ్ల నిర్వహణతో అధికారులకు దడ పుట్టించారు. 23 అక్టోబర్ 1942న ధార్వాడ్‌లో మిస్ షెనోలికర్, మిస్ గుల్వాడి అనే విద్యార్థినులు జిల్లా న్యాయస్థానంలోకి ప్రవేశించి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి అక్కడ ఉన్న జిల్లా జడ్జికి మిమ్ములను ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేస్తున్నామని చెప్పి, కరపత్రాలు పంచి అదృశ్యమయ్యారు.

వలసపాలన నుంచి విముక్తి పొందిన అనంతర కాలంలో విద్యార్థులు ఏ విధంగా వ్యవహరించారు? 1968లో ఫిలిప్ జి. ఆల్ట్‌బచ్ అనే సామాజిక శాస్త్రవేత్త సంపాదకత్వంలో 'టర్మాయిల్ అండ్ ట్రాన్సిషన్: హైయర్ ఎడ్యుకేషన్ అండ్ స్టూడెంట్ పాలిటిక్స్ ఇన్ ఇండియా' అన్న పుస్తకం వెలువడింది. ఆల్ట్‌బాచ్ తన ముందుమాటలో ఇలా రాశారు: 'భారత స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులు కీలకపాత్ర వహించారు. అయితే 1947 అనంతరం విద్యార్థులు నిర్వహించిన ఆందోళనలేవీ రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధం ఉన్నవి కావు. అధిక ఫీజులు, హాస్టల్ సదుపాయాలు నాసిరకంగా ఉండడం మొదలైన సమస్యలపై ఆందోళనలకు దిగారు. వాటితోపాటు వివిధ సాంస్కృతిక కార్యకలాపాలకు సంబంధించిన విషయాలపై కూడా 1960ల్లో భారతీయ విద్యార్థులు ఆందోళనలు చేశారని ఆ పుస్తకం వెల్లడించింది. ఆల్ట్‌బాచ్ పుస్తకం వెలువడిన ఏడాదిలోగానే భారతీయ విద్యార్థులు రాజకీయ ఆందోళనా పథాలలోకి పునఃప్రవేశించారు. 1969లో ప్రారంభమైన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులదే కీలక పాత్ర. ఆ ఉద్యమ లక్ష్యం దశాబ్దాల అనంతరం మాత్రమే ఫలించింది. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో విద్యార్థులు నిర్ణయాత్మక పాత్ర వహించిన మూడు ప్రాంతీయ ఉద్యమాలలో ప్రత్యేక తెలంగాణ మొదటిది. మిగతావి అస్సాం ఉద్యమం, ఉత్తరాఖండ్ ఉద్యమం. అస్సాం ఉద్యమానికి నాయకత్వం వహించిన 'ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్' నుంచి ప్రభవించిన అసోం గణపరిషత్ 1985 అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించింది. గత దశాబ్దంలో తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి రావడంలో కూడా విద్యార్థులు, కీలక పాత్ర వహించారు.

స్వతంత్ర భారత చరిత్రలోని నిర్మాణాత్మక విద్యార్థి ఆందోళనల పరంపరను సీజేపీ పోరాటం ప్రతిబింబిస్తున్నదని చరిత్రకారుల అభిప్రాయం. వాటిలో ముఖ్యమైనది 1970ల మధ్యకాలంలో జరిగిన జేపీ ఉద్యమం. ఘన్ శ్యామ్ షా అనే రాజనీతి శాస్త్రవేత్త తన 'Protest Movements in Two Indian States' అన్న పుస్తకంలో గుజరాత్, బిహార్ రాష్ట్రాల్లో విద్యార్థి ఆందోళనలను నిశితంగా పరిశీలించారు. 'గుజరాత్‌లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి చిమన్ భాయ్ పటేల్ అవినీతిపరుడుగా పేరు పొందారు. విద్యార్థులు ఆయన్ను లక్ష్యంగా చేసుకుని ఆందోళనలకు ఉపక్రమించారు. చిమన్ భాయ్‌ని అధికారంలో కొనసాగిస్తున్నందుకు ప్రధానమంత్రి ఇందిరాగాంధీపై కూడా వారు ధ్వజమెత్తారు. ధరల పెరుగుదల ఆ ఉద్యమానికి ఆజ్యం పోసింది'. గుజరాత్‌లో వలే బిహార్‌లో కూడా విద్యార్థులు ఉద్యమంలో అగ్రగాములుగా ఉన్నారు. బిహార్‌లో విద్యార్థులకు ఒక ప్రముఖ వ్యక్తి నాయకత్వం లభించింది. ఆ ఉదాత్తుడు లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్. 'ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు' ఒక సంవత్సరం పాటు విద్యాభ్యాసానికి విరామం చెప్పాలని విద్యార్థులకు జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు. ఆయన మాటను విద్యార్థులు గౌరవించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వారితో పాటు సోషలిస్టు భావజాల ప్రభావిత విద్యార్థులు కూడా ఆయన నాయకత్వం పట్ల ఆకర్షితులయ్యారు.

ప్రస్తుత విద్యార్థి ఉద్యమం ఒక విషయంలో జేపీ ఉద్యమానికి సదృశంగా ఉన్నది. అది నిరంకుశత్వం, వ్యక్తి పూజను వ్యతిరేకించడం. ఈ రెండు అప్రజాస్వామిక ధోరణులకు 1970ల్లో ఇందిరాగాంధీ, ఆమె పార్టీ, ఇప్పుడు నరేంద్ర మోదీ,
ఆయన పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఏబీవీపీ అప్పుడు పాలక పక్షాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది, ఇప్పుడు అది పూర్తిగా పాలక పక్షం వైపు ఉన్నది. జేపీ ఉద్యమంతో పోలిస్తే ప్రస్తుత ఉద్యమంలో విద్యార్థినులు, యువతులు చాలా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారి ఆదర్శవాదం, ధైర్యసాహసాలు 1942నాటి మహిళా ఉద్యమకారుల పోరాట పటిమ, ఉదాత్త ఆదర్శాలను గుర్తు చేస్తున్నాయి.

1970ల నాటి విద్యార్థి ఉద్యమాల ఉప్పెన రెండో స్వాతంత్ర్య పోరాటంగా ప్రసిద్ధికెక్కింది. అది, మొదటి స్వాతంత్ర్య పోరాట వాగ్దానాలను సంపూర్ణంగా నెరవేర్చేందుకు సంకల్పించింది, కృషి చేసింది. దశాబ్దాల పాటు సాగిన ఏకపార్టీ పాలనకు ముగింపు పలికి ప్రజాస్వామ్యానికి కొత్త ఊపిరి పోయడంలో ఆ రెండో స్వాతంత్ర్యోద్యమం సఫలమయింది. మరోవైపు జేపీ సంపూర్ణ విప్లవ ఉద్యమం హిందుత్వ శక్తులకు చట్టబద్ధత కల్పించింది. ప్రజానీకంలో వాటికొక విస్తృత గుర్తింపు కల్పించింది. ఆ శక్తులే ఆ తర్వాత క్రమేణా తమ ప్రభావ ప్రాబల్యాలను పెంపొందించుకున్నాయి. ప్రస్తుత సీజేపీ విద్యార్థి ఉద్యమకారులు అటు నియంతృత్వాన్ని, ఇటు మత సంకుచిత వాదాలనూ గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. ఇది అభినందనీయమైన విషయం. అంతేకాదు, వారు అంబేద్కర్, గాంధీ, నెహ్రూను సంయుక్తంగా స్మరించుకోవడం చూస్తుంటే ఆ యువ ఉద్యమకారులు తమ పోరాటాన్ని మూడో భారత స్వాతంత్ర్య సమరంగా భావిస్తున్నట్టు స్పష్టమవుతోంది. ప్రథమ, ద్వితీయ స్వాతంత్ర్య ఉద్యమాల నెరవేరని వాగ్దానాలను సంపూర్ణంగా నెరవేర్చేందుకు ఆ యువ భారతీయులు కృషి చేస్తున్నారు. వారు ఔదలదాల్చిన ఆదర్శాలు రాబోయే సంవత్సరాలలో ఎంతవరకు నెరవేరుతాయి? ఉత్సాహభరితమైన జూన్, జూలై రోజులలో జంతర్ మంతర్ వద్ద ఆందోళనలలో పాల్గొనని అసంఖ్యాక వ్యక్తుల, సంస్థల మద్దతు, కార్యాచరణపై ఇది ఆధారపడి ఉంది.

# కుప్పకూలిపోతున్న చట్టాలు!

**ప్రణాళికాబద్ధమైన పట్టణీకరణ పర్యావరణాన్ని నాశనం చేయకుండానే, దేశ ఆర్థికాభివృద్ధికి ప్రధాన చోదకశక్తిగా నిలుస్తుంది. ఒక దారీతెన్నూ అంటూ లేకుండా నగరాలు విస్తరిస్తుంటే మాత్రం సహజ వనరులపై ఒత్తిడి పెరిగి జనజీవనం నరకప్రాయమవుతుంది. నేడు దేశవ్యాప్తంగా అలాంటి దుర్భరావస్థే నెలకొంది. యాభై ఏళ్ల కిందటితో పోలిస్తే పట్టణ భారత జనాభా నాలుగు రెట్లకు పైగా పెరిగింది. జీడీపీలో నగరాల వాటా అరవై శాతానికి పైబడింది. 2036కల్లా అది 75శాతానికి చేరనుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేస్తోంది. ఈ క్రమంలో విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను వెతుక్కుంటూ తరలివస్తున్న వలసజీవులు, అధికమవుతున్న ఆర్థిక కార్యకలాపాలకు తగ్గట్లుగానే పట్టణాల్లో భారీ భవనాలు విపరీతంగా వెలుస్తున్నాయి. ఎక్కడికక్కడ అక్రమ కట్టడాలెన్నో మొలుచుకొస్తున్నాయి. మామూళ్ల మత్తుకు అంగలార్చే అధికార యంత్రాంగం దన్నుతో ఇష్టారీతిగా నిర్మాణాలు చేస్తున్న స్వార్థపరులవల్ల ప్రాణదీపాలెన్నో కొండెక్కిపోతున్నాయి. తాజాగా దిల్లీలో ఓ భవంతి కుప్పకూలి ఏడుగురు దుర్మరణం చెందడం- అక్రమాల పేకమేడలను గుడ్లప్పగించి చూస్తున్న ప్రభుత్వాల ఉదాసీనతకు ప్రబల నిదర్శనం!**

దశాబ్దాల కిందటి పాత భవనమది! దాని పునాదులకు అదనపు బరువును భరించే శక్తి లేదని తెలిసీ అద్దెల ఆదాయంపై యావతో అనధికారికంగా నాలుగు అంతస్తులు నిర్మించారు. వసతి గృహంగా మార్చి, విద్యార్థులకు కిరాయికిచ్చి, చివరికి వారి జీవితాలనే ఛిద్రంచేశారు. మొన్న ఆదివారం దేశ రాజధానిలో సంభవించిన విషాద ఉదంతంలో ఆ భవన యజమానుల పాపమెంత ఉందో, అంతకు మించి స్థానిక అధికారుల అలసత్వం కొట్టొచ్చినట్లు కనపడుతోంది. 20202024 మధ్యలో దేశవ్యాప్తంగా నేలమట్టమైన భవంతుల శిథిలాల కింద పడి ఎనిమిది వేల మంది మరణించారు. గడచిన రెండేళ్లలో ఒక్క దిల్లీలోనే అలాంటి దుర్ఘటనలు 33 వరకు చోటుచేసుకుని ఎనభై మందికిపైగా చనిపోయారు. అయినప్పటికీ యంత్రాంగం అప్రమత్తం కాలేదు. ప్రమాదకర భవంతులకు తాళాలు వేయించలేదు. దాంతో మరో దారుణం జరిగిపోయింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే నేరపూరిత నిర్లక్ష్యం రాజ్యమేలుతోంది. అంతా అయ్యాక అప్పుడు అరెస్టులు, సస్పెన్షన్లు అంటూ ప్రభుత్వాలు హడావుడి చేస్తుంటాయి కానీ, అయినవారిని కోల్పోయిన కుటుంబాల కన్నీళ్లకు ఎవరు బదులిస్తారు? యాభై గజాల స్థలంలోనే ఆరేడు అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నా చేష్టలుదక్కి చూసే పురపాలక సంఘాల బాధ్యులను ఎప్పుడు బోనెక్కిస్తారు?

దిల్లీ, ముంబయి, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ... ప్రతిచోటా అక్రమ కట్టడాలెన్నో కనపడతాయి. జలవనరులనూ ఆక్రమించుకుని బహుళ అంతస్తుల భవనాలను నిర్మించే ప్రబుద్ధుల లీలలూ బయటపడతాయి. అక్రమ నిర్మాణాలను ఆదిలోనే అడ్డుకోవాల్సిన అధికారగణాలేమో చాలాచోట్ల అంతస్తుకు ఇన్ని లక్షలంటూ బేరాలు మాట్లాడుకుని మిన్నకుంటున్నాయి. ఇక ప్రపంచ ప్రమాణాలకు దీటుగా మన పట్టణాలను అభివృద్ధి చేస్తామనే ప్రభుత్వాలేమో ఆయా విశ్వనగరాల్లో మాదిరిగా నిబంధనల అమలుపై మాత్రం దృష్టిసారించవు! అనధికారిక నిర్మాణాలను డ్రోన్లతో గుర్తించడం, ఏఐ సాయంతోనూ నిఘాపెట్టడం వంటి అధునాతన పద్ధతులను విదేశాలు అవలంబిస్తున్నాయి. అలాంటి విధానాలను అందిపుచ్చుకోగలిగితే భారతీయ నగరాలూ కాస్త ఊపిరి పీల్చుకోగలుగుతాయి. భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనను తీవ్రంగా పరిగణించడం, అక్రమాలకు సంబంధిత అధికారులను జవాబుదారీగా చేయడంలో ప్రభుత్వాలు ఎంత శ్రద్ధ పెడితే ప్రజాభద్రతకు అంతగా భరోసా లభిస్తుంది!

# అనంత జనశక్తి

జనం కోసమే మా అక్షరం

గురువారం | అనంతపురం | 10.09.2026 | 01


## పోలీసుల ఒత్తిడి నివారణకు యోగా సాధన

**అనంతపురం సెప్టెంబర్ 09,అనంత జనశక్తి న్యూస్**



విధి నిర్వహణలో ఎదురయ్యే మానసిక ఒత్తిడిని అధిగమించి, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకునేందుకు ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసు సిబ్బందికి బుధవారం ప్రత్యేక యోగా సాధన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.యోగా మాస్టర్, హెడ్ కానిస్టేబుల్ చలపతి సిబ్బందితో వివిధ ఆసనాలు, ప్రాణాయామం చేయించి వాటి ప్రయోజనాలను వివరించారు. ప్రతిరోజూ యోగాను జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమాన్ని ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా పర్యవేక్షించారు. ఏఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, ఆర్ఐ పవన్‌కుమార్, పలువురు ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజకీయ కక్షసాధింపే వైసీపీ పతనానికి నాంది

**- చంద్రబాబును జైలులో పెట్టారు.. ప్రజల గుండెల్లో ఆయన స్థానాన్ని మరింత బలపరిచారు**

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు మంత్రి అచ్చెన్నాయుడు**

**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 9:అనంత జనశక్తి న్యూస్**



సెప్టెంబర్ 9వ తేదీ తెలుగుజాతి చరిత్రలో ఎన్నటికీ మరచిపోలేని చీకటి రోజుగా మిగిలిపోతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మూడేళ్ల క్రితం అప్పటి వైసీపీ ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపుతో టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై కేసులు నమోదు చేసి నిర్బంధించడం ద్వారా ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేసిందని విమర్శించారు.చంద్రబాబు నాయుడిని జైలుకు పంపడం ద్వారా ఆయన గొంతును అణచివేయవచ్చని, టీడీపీని బలహీనపరచవచ్చని వైసీపీ పాలకులు భావించారని అన్నారు. అయితే చంద్రబాబును జైలులో పెట్టగలిగారు కానీ ప్రజల గుండెల్లో ఆయనపై ఉన్న విశ్వాసాన్ని మాత్రం బంధించలేకపోయారని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.చంద్రబాబుపై జరిగిన రాజకీయ కక్షసాధింపునకు వ్యతిరేకంగా యావత్ తెలుగుజాతి ఏకమై నిలిచిందని మంత్రి తెలిపారు. దేశ, విదేశాల్లో ఉన్న తెలుగు ప్రజలు సైతం చంద్రబాబుకు అండగా నిలిచి తమ సంఘీభావాన్ని చాటారని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు, కేసులు, నిర్బంధాలు ఎదురైనా చంద్రబాబు ప్రజల పక్షాన నిలిచి పోరాడారని అన్నారు.చంద్రబాబుపై పన్నిన రాజకీయ కుట్రలే చివరకు వైసీపీ పతనానికి నాంది పలికాయని అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల తీర్పు ముందు అధికార అహంకారం, కక్షసాధింపు రాజకీయాలు నిలబడలేవని రాష్ట్ర ప్రజలు ఎన్నికల తీర్పుతో స్పష్టం చేశారని తెలిపారు.చంద్రబాబు నిర్బంధ సమయంలో ఆయనకు అండగా నిలిచిన ప్రతి తెలుగు కుటుంబం, ప్రతి టీడీపీ కార్యకర్త, ప్రతి అభిమాని చూపిన పోరాట స్ఫూర్తి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని మంత్రి అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు, రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు సాగించిన సుదీర్ఘ పోరాటానికి ప్రజలే ప్రత్యక్ష సాక్షులని పేర్కొన్నారు.నేడు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి, సంక్షేమం, పెట్టుబడులు, ఉపాధి కల్పన దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు.చంద్రబాబు నాయుడి సేవలు, ప్రజల కోసం ఆయన చేసిన పోరాటం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చూపిన దూరదృష్టి తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రాజకీయ కక్షసాధింపులు తాత్కాలికమేనని.. ప్రజల విశ్వాసం, ప్రజాస్వామ్య విలువలు, సత్యం ఎప్పటికీ విజయం సాధిస్తాయని అన్నారు.

## ఎస్కేయూ ఇంజినీరింగ్ కళాశాలలో

# ఉచిత కంటి వైద్య శిబిరం




**అనంతపురం సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్**

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -4, 5 ఆధ్వర్యంలో స్మార్ట్ విజన్ కంటి ఆసుపత్రి సహకారంతో రెండు రోజుల ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. సెప్టెంబర్ 9, 10 తేదీల్లో నిర్వహించే ఈ శిబిరంలో అధునాతన పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు.కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ ఈ. రమేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ప్రొఫెసర్ సదాశివరెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. రామచంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, సిబ్బందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బి. విజయ్‌కుమార్, డాక్టర్ ఎన్. విమల, ఎన్.పి. శారదాదేవి, డాక్టర్ నరసింహులు, కె. ఉషారాణితో పాటు అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ రెడ్డి పైశాచికత్వానికి

# చంద్రబాబు అరెస్టు నిదర్శనం

**- ప్రజా సమస్యలపై పోరాటాన్ని జీర్ణించుకోలేక కక్ష గట్టి అరెస్టు**

**- జగన్ రెడ్డి అరాచకం పట్ల తెలుగు ప్రజలంతా ఏకమై తిరుగుబాటు చేశారు**

**- 70 దేశాల్లో యువత స్వచ్ఛందంగా రోడ్డెక్కి జగన్ రెడ్డి అరాచకాన్ని ప్రశ్నించారు**

**- అరచేతితో సూర్యుడిని అడ్డుకోలేరని జగన్ రెడ్డికి మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్**

**అమరావతి సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**



అరెస్టులు, అరాచకాలతో మంచిని అణచివేయడం ఎవరి తరమూ కాదనే విషయాన్ని జగన్ రెడ్డి తెలుసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా మచిలీపట్నం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు. నిజం గెలిచింది పేరుతో సంఘీభావం ప్రకటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. సెప్టెంబర్ 9 రాష్ట్ర చరిత్రలో చీకటి రోజు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలి, తెలుగు వారిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టాలని అహర్నిశలు శ్రమించారు. అలాంటి వ్యక్తిపై కక్షపూరితంగా తప్పుడు కేసు పెట్టి అరెస్టు చేశారు. ఆ రోజే రాష్ట్రంలో ప్రజా తిరుగుబాటు మొదలైంది. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై రోడ్డెక్కారు. విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు కూడా రోడ్డెక్కి నినాదాలు చేశారు. సుమారు 53 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు జగన్ రెడ్డి నిరంకుశత్వాన్ని నిలదీస్తూ రోడ్డెక్కారు. జగన్ రెడ్డి లాంటి నియంత, నిరంకుశ పాలకుడు రాష్ట్రానికి వద్దంటూ హోరెత్తించారు. బాబాయి హత్య, మద్యం కుంభకోణం, కల్తీ మద్యం, సంక్షేమ పథకాల పేరుతో చేసిన మోసం, రాష్ట్రంలో జరుగుతున్న విధ్వంసం నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు చంద్రబాబు నాయుడి బస్సు తలుపులు పగలగొట్టి మరీ అరెస్టు చేశారు.వేలాది మందికి ఉద్యోగాలిచ్చిన సీమెన్స్ సంస్థ ద్వారా అక్రమాలు జరిగాయంటూ తప్పుడు కథనాలు వండి వార్చారు. నారా లోకేశ్ ని నడిరోడ్డుపై నిలిపేసి పైశాచిక ఆనందం పొందారు. విజన్ 2020 ద్వారా రాష్ట్ర భవిష్యత్తుని నిర్దేశించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుది. ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకుని లక్షలాది మంది తెలుగు యువతను ప్రపంచ దేశాల్లో అత్యున్నత స్థానాల్లో నిలబెట్టారు.అలాంటి చంద్రబాబు నాయుడు ని తప్పుడు కేసులో అరెస్టు చేసినప్పటికీ తెల్లకాగితంలా బయటకొచ్చారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో సువర్ణాక్షర అధ్యాయం నారా చంద్రబాబు నాయుడు. సుమారు 48 సంవత్సరాల పాటు రాష్ట్రం కోసం తపించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం శ్రమించారు. అభివృద్ధికి చిరునామాగా ఆంధ్రప్రదేశ్ ను మార్చారు.గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. ఉపాధి కల్పించలేదు. మెగా డీఎస్సీ పేరుతో దగా చేశారు. అలాంటి జగన్ రెడ్డి అత్యంత పారదర్శకంగా జరిగిన మెగా డీఎస్సీ పై అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నాడు. అవహేళన చేస్తున్నాడు. డీఎస్సీ అంటే ఏంటో కూడా తెలియని వారు కూడా నిందలేస్తున్నారు. సుమారు 30 కేసులు వేసి డీఎస్సీని అడ్డుకోవాలని ప్రయత్నించారు. కానీ కోర్టులు తిప్పి కొట్టాయి. అయినా జగన్ రెడ్డి సైకో మనస్తత్వంతో ఆరోపణలు చేస్తున్నాడు. కూటమి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో పారదర్శకంగా పాలన సాగిస్తుంటే చూసి ఓర్వలేక ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు కుట్ర చేస్తున్నాడు. ఎవరికీ రూపాయి కూడా ఇవ్వలేదని ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులు చెబుతున్నారు. స్పోర్ట్స్ కోటాలో భార్య భర్తలు ఉద్యోగాలు పొందడం తప్పా? డీఎస్సీపై సీబీఐ విచారణ కావాలంటున్న జగన్ రెడ్డి.. వివేకా హత్యపై సీబీఐ విచారణ జరిపించాలని ఎందుకు కోరడం లేదు. చెల్లికి న్యాయంచేయాలని ఎందుకు అనుకోవడం లేదు.?ఏపీపీఎస్సీ, మద్యం స్కాంపై విచారణ ఎందుకు కోరడం లేదో సమాధానం చెప్పాలి. భూ రికార్డులు తారుమారు చేసి, ఆర్డీవో కార్యాలయాన్ని కూడా తగలబెట్టేయడంపై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదు.? సీదిరి అప్పలరాజు కొడుకు ఒక వ్యక్తిని బైకుతో గుద్ది చంపేస్తే.. తప్పేంటి అంటున్నాడు. హత్యలు చేసి, మానభంగాలు చేసినోళ్లను అమాయకులు అంటూ వెనకేసుకొస్తున్నాడు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యంత పారదర్శకమైన పాలన అందిస్తోంది. పోలవరం అమరావతి అభివృద్ధి చేస్తున్నాం. పట్టిసీమ, పోలవరం ఎడమ కాలువ, వెలిగొండ ప్రాజెక్టులతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సాగునీరు అందిస్తున్నాం. క్రెడిట్ చోరీ అంటూ మాట్లాడే జగన్ రెడ్డి.. ఏం ఉద్ధరించాడో సమాధానం చెప్పాలి. ఐదేళ్ల పాలనంతా రాష్ట్రాన్ని నాశనం చేశాడు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్రను కలలకు రెక్కలు పేరుతో అభివృద్ధి చేస్తోంది. రైజింగ్ రాయలసీమ పేరుతో సీమను అభివృద్ధి చేస్తున్నాం. సన్ రైజ్ ఏపీ పేరుతో కోస్తాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం. ఒకప్పుడు ఏపీలో పెట్టుబడులు పెట్టాలంటేనే భయపడే పరిస్థితి నుండి.. నేడు ఏపీలో పెట్టుబడికి అవకాశం వస్తే చాలు అనే స్థితికి తీసుకొచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యన్నారాయణ, గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబా ప్రసాద్ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిట్టలవేమవరం రోడ్డు ప్రమాదంపై మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర దిగ్భ్రాంతి

**నిడదవోలు సెప్టెంబర్ 09,అనంత జనశక్తి న్యూస్**



తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం పిట్టలవేమవరంలో సంభవించిన ఘోర రోడ్డు ప్రమాదంపై రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో నిడదవోలు నియోజకవర్గం పిట్టలవేమవరానికి చెందిన నేలపూడి ప్రదీప్, కానూరు అగ్రహారానికి చెందిన హరిదాస్ బాలవీర సుబ్రహ్మణ్య సాయి అకాల మరణం చెందడం పట్ల మంత్రి దుర్గేష్ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.."ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్న ఇద్దరు యువకులు ఇలా కళ్లముందే అనంత లోకాలకు వెళ్లిపోవడం అత్యంత బాధాకరం. వీరి మరణం ఆయా కుటుంబాలకు తీరని లోటు" అని ఆవేదన వ్యక్తం చేశారు.మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, దివంగతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## ఎస్కేయూసీఈటీకి మెరిట్ ప్రాజెక్టు కింద

# రూ.10 కోట్ల నిధులు

**- సాంకేతిక విద్య, పరిశోధన, ఆవిష్కరణలకు మరింత ప్రోత్సాహం**

**- నిధులతో విద్యార్థులకు మెరుగైన నైపుణ్యాభివృద్ధి అవకాశాలు: వీసీ జ్యోతి కుమార్**

**అనంతపురము, సెప్టెంబర్ 9:అనంత జనశక్తి న్యూస్**

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల (ఎస్కేయూసీఈటీ)కు కేంద్ర ప్రభుత్వ మల్టీడిసిప్లినరీ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఇంప్రూవ్‌మెంట్ ఇన్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (మెరిట్) ప్రాజెక్టు కింద రూ.10 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ప్రపంచ బ్యాంకు సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అమలు చేస్తోంది.ఈ నిధులను బోధన–అభ్యసన సౌకర్యాల అభివృద్ధి, పరిశోధనా సామర్థ్యాల పెంపు, ఆవిష్కరణలు, ఔత్సాహిక కార్యక్రమాల ప్రోత్సాహం, నాణ్యతా ప్రమాణాలు, సంస్థాగత పాలన బలోపేతానికి వినియోగించనున్నారు. దేశవ్యాప్తంగా 275 సాంకేతిక విద్యా సంస్థల్లో ఈ ప్రాజెక్టు అమలవుతోంది.మెరిట్ ప్రాజెక్టు ద్వారా విద్యార్థులు, అధ్యాపకులకు పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమలకు అనుగుణమైన విద్యా కార్యక్రమాల్లో మరిన్ని అవకాశాలు లభిస్తాయని వీసీ ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ తెలిపారు. ఎస్కేయూసీఈటీ అభివృద్ధికి ఈ నిధులు కీలకంగా ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నిధుల మంజూరుకు కృషి చేసిన అధ్యాపకులు, సిబ్బందిని విశ్వవిద్యాలయ పరిపాలన అభినందించింది.



## ఎన్నికల వేళ అప్రమత్తంగా ఉండాలి

**- పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి**

**తలుపుల సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్**

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు కదిరి డీఎస్పీ శివ నారాయణ స్వామి బుధవారం తలుపుల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.ఉదయాన్నే నిర్వహించిన రోల్‌కాల్‌లో పాల్గొన్న డీఎస్పీ అనంతరం స్థానిక ఎస్సై చెన్నయ్య సమక్షంలో పోలీస్ సిబ్బందితో సమావేశమయ్యారు. అనంతరం సిబ్బందితో మాట్లాడిన ఆయన విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.పోలీసులు నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకం కావాలని, గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు.రాబోయే వినాయక చవితి పండుగ, ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ చెప్పారు.గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవడం పోలీసుల బాధ్యత ఉందని సూచించారు.




## గోదావరి పుష్కరాలకు రూ.300 కోట్లతో రహదారుల అభివృద్ధి

**- 6 జిల్లాల్లో 431 కిలోమీటర్ల మేర 78 రహదారుల అభివృద్ధి**

**- భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యాలే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి**

**అమరావతి, సెప్టెంబర్ 9:అనంత జనశక్తి న్యూస్**



2027 గోదావరి పుష్కరాలకు వచ్చే కోట్లాది మంది భక్తులకు మెరుగైన, సురక్షితమైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.300 కోట్ల నిధులు మంజూరు చేసింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆర్థిక శాఖ నిధులకు ఆమోదం తెలిపిందని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు.తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పోలవరం, ఏలూరు జిల్లాల్లో 78 రహదారులను 431 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. ఇందులో 41 రాష్ట్ర ప్రధాన రహదారులకు 275 కిలోమీటర్ల మేర రూ.185.75 కోట్లు, 37 జిల్లా ప్రధాన రహదారులకు 155 కిలోమీటర్ల మేర రూ.114.25 కోట్లు కేటాయించారు.పుష్కరాల సమయంలో భక్తులకు ఎలాంటి రవాణా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రహదారుల మరమ్మతులు, పునరుద్ధరణ పనులను వేగంగా చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. గోదావరి పరిసర ప్రాంతాల్లో రహదారుల రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని పేర్కొన్నారు.

# దేవాలయాల్లో వరుస దొంగతనాలు



**ముగ్గురు అరెస్ట్...**
**రూ.20.35 లక్షల విలువైన వెండి,.....**
**ఇత్తడి, పంచలోహ విగ్రహాలు స్వాధీనం....**

**ధర్మవరం సెప్టెంబర్ 9 అనంత జనశక్తి న్యూస్ :**

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పరిధిలోని పలు దేవాలయాల్లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.20.35 లక్షల విలువైన వెండి, ఇత్తడి, పంచలోహపు విగ్రహాలు, ఇతర ఆలయ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ధర్మవరం డీఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. దేవాలయాల్లో జరిగిన చోరీలపై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న ఆలయ విగ్రహాలు, వెండి, ఇత్తడి సామగ్రిని పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. దేవాలయాల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

# నూతన యోగ సాధన మందిరం ప్రారంభం



**- యోగా నిత్య జీవన విధానంగా మారాలి**
**: మంత్రి సత్యకుమార్ యాదవ్.....**

**ధర్మవరం సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్ :**

ధర్మవరం మున్సిపల్ కాంప్లెక్స్ టెర్రస్ పై ధర్మవరం యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన మందిరం' ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి, సత్యకుమార్ యాదవ్ యోగా గురూజీ భీష్మయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యోగా కేవలం ఒకరోజు కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరి నిత్య జీవన విధానంలో భాగం కావాలని అన్నారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని తెలిపారు. ధర్మవరం పట్టణంలో ఇప్పటికే సుమారు 13 యోగా కేంద్రాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. అనారోగ్యం వచ్చిన తర్వాత చికిత్స కంటే ముందుగానే వ్యాధులను గుర్తించి నివారించే ప్రిడిక్టివ్, ప్రివెంటివ్, వెల్‌నెస్ విధానానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆయుష్ రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రెండేళ్లలో సుమారు రూ.435 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. 150 కొత్త ఆయుష్ డిస్పెన్సరీలను ఏర్పాటు చేశామని, ధర్మవరానికి ఆయుర్వేద మెడికల్ కాలేజీ మంజూరైందని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషితో యోగా ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిందని మంత్రి పేర్కొన్నారు. "ఆరోగ్యం ఉంటేనే సంపద, సంతోషం ఉంటాయి. ప్రతి ఒక్కరూ యోగాను జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు.

# అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్‌లో సత్యసాయి జిల్లా క్రీడాకారుల సత్తా

**- అండర్-17 బాలికల జట్టుకు ఛాంపియన్‌షిప్.. అండర్-23 బాలుర జట్టుకు రన్నరప్.....**

**ధర్మవరం సెప్టెంబర్ 9 అనంత జనశక్తి న్యూస్ :**

తిరుపతిలో ఆగస్టు 24 నుంచి 27 వరకు నిర్వహించిన అమరావతి హాకీ ఛాంపియన్‌షిప్-2026లో సత్యసాయి జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. అండర్ 17 బాలికల జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌షిప్ సాధించగా, అండర్ 23 బాలుర జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేత బాలికల జట్టు, రన్నరప్ బాలుర జట్టు సభ్యులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి, సత్యకుమార్ యాదవ్ అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్రీడల్లో విజయం క్రీడాకారుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలను పెంచుతుందని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి మెరుగైన శిక్షణ, ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సత్యసాయి జిల్లా బాలికల జట్టు ఛాంపియన్‌గా, బాలుర జట్టు రన్నరప్‌గా నిలవడం జిల్లాకు, ముఖ్యంగా ధర్మవరానికి గర్వకారణమన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి జిల్లా పేరును నిలబెట్టాలని క్రీడాకారులకు మంత్రి ఆకాంక్షించారు. క్రీడాకారులతో పాటు కోచ్‌లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, క్రీడా సిబ్బంది, తల్లిదండ్రులను మంత్రి అభినందించారు.



## జిల్లాలో హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన కోసం
# కళాజాత కార్యక్రమాలు ప్రారంభం

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు**

**అనంతపురం, సెప్టెంబర్ 9,అనంత జనశక్తి న్యూస్**



ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి (APSACS) ప్రాజెక్టు డైరెక్టర్ వారి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రజల్లో హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించేందుకు నిర్వహిస్తున్న కళాజాత కార్యక్రమాలను బుధవారం డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు ఈరోజు పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి నివారణ, ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్స పొందడం, అలాగే హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్షను నివారించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన 26 ప్రాంతాల్లో రెండు కళాజాత బృందాలు వీధి నాటకాలు, పాటలు, సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంత ప్రజలకు హెచ్ఐవీ/ఎయిడ్స్‌కు సంబంధించిన అవగాహన కల్పిస్తాయన్నారు . ఈ కార్యక్రమాలు జిల్లాలోని సుమారు 20 మండలాల్లో నిర్వహించబడనున్నాయి జిల్లా ఎయిడ్స్, టీబీ మరియు కుష్ఠు వ్యాధి నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రజలు హెచ్ఐవీ పరీక్షలు చేయించుకోవడం, అవసరమైన వైద్య సేవలను వినియోగించుకోవడం, అలాగే వ్యాధి పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించుకోవడం కోసం ఈ అవగాహన కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ జి.వి. రమణ, డా. శివ రెడ్డి, Leprosy నాగన్న, దిశ నారాయణ స్వామి , లింక్ వర్కర్స్ ప్రోగ్రాం డి.ఆర్.పీ. రమేష్ యాదవ్, టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రోగ్రాం సిబ్బంది, లింక్ వర్కర్స్ ప్రోగ్రాం సిబ్బంది మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు చెందిన ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనులకు కేటాయించిన సంక్షేమ పథకాలు వారికే చెందాలి

**- ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్దిదారులకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి**
**- గిరిజనులపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదు**
**- ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటికలు నిర్మించాలి**
**- అర్హులైన గిరిజనులకు పక్కా ఇల్లు, భూమి కేటాయించాలి**
**- రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి**

**పామిడి, సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఈ పథకాలన్నీ అర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా అందేటట్లు చూడాలని రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి అధికారులకు సూచించారు.బుధవారం రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి అనంతపురం జిల్లా, పామిడి మండలం, పాల్యం తండాలో గిరిజన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టి కమిషన్ చైర్మన్ సొల్ల బొజ్జి రెడ్డి మాట్లాడుతూ.... అనంతపురం జిల్లాలో ఎక్కువగా గిరిజన తండాలు ఉన్నాయని గిరిజన ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన లేక వాటిని సద్వినియోగం చేసుకోలేకపోతున్నారన్నారు. అధికారులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి గిరిజనులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు వారికే అందే విధంగా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. చెయ్యని నేరానికి కొంతమంది పోలీస్ అధికారులు గిరిజనులపై అక్రమ కేసులు పెట్టి వారిని ఇబ్బంది పెట్టడం జరుగుతోందని ఇలాంటి కేసులు తమ దృష్టికి వచ్చినట్లయితే పోలీస్ అధికారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఏమీ తెలియని గిరిజన అమాయకులపై అక్రమ కేసులు పెట్టడం చాలా బాధాకరమన్నారు. విద్యా ఉద్యోగాలలో గిరిజనులకు కేటాయించిన కోటాలో ఎటువంటి అన్యాయం జరగరాదన్నారు. జిల్లాలో చాలామంది ఎస్సీ ఎస్టీలకు ఇప్పటివరకు కూడా స్మశాన వాటికలు లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యను రెవెన్యూ అధికారులు సీరియస్గా తీసుకొని వెంటనే ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలన్నారు. జిల్లాలో చాలామంది గిరిజనులకు పక్కా ఇల్లు లేక పూరి గుడిసెలలో నివాసం ఉంటున్నారని ఇలాంటి వారందరికీ వెంటనే పక్కా ఇల్లు మంజూరు చేయించాలన్నారు. మరియు అర్హులైన పేదలందరికీ భూ పంపిణీ కార్యక్రమంలో భూములు ఇవ్వాలన్నారు. గిరిజనలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో వెంటనే ఏకలవ్య మోడల్ స్కూల్ మంజూరు చేసేందుకు చర్యలు తీసుకొని గిరిజనుల విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు విడుదల చేస్తున్నప్పటికీ అవి నిజమైన గిరిజనులకు అందడం లేదని ఈసారి వదిలే బ్యాక్లాగ్ పోస్టులలో గిరిజనులకు 100% న్యాయం జరిగేటట్లు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని చాలా గిరిజన తండాలలో అంగన్వాడీ స్కూల్స్ లేవని ఈ సమస్యను ఉన్నతాధికారులు గుర్తించి గిరిజన తండాలలో అంగన్వాడి స్కూల్స్ నిర్మించి అక్కడ మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు. గిరిజన తండాలలో 24 గంటలు నిరంతరాయంగా కరెంటు ఉండేటట్లు చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. రాబోయే రోజులలో గిరిజనులకు ఎటువంటి అన్యాయం జరిగిన సహించేది లేదని ఎస్టీ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ తో పాటు ఎస్టి కమిషన్ సభ్యులు పి. వెంకటప్ప, కె మల్లేశ్వరరావు లు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి ఈ సమస్యలన్నీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించడం జరుగుతుందని వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాసులు, తహసిల్దార్ షర్మిల, ఎంపీడీవో ప్రభాకర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, ఎస్టీ నాయకులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## గరివిడి వెటర్నరీ కళాశాలపై
# మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు

**- ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క బోధనా పోస్టు కూడా భర్తీ చేయలేదు**
**- కళాశాలను ఏర్పాటు చేసింది టీడీపీ.. నిర్వీర్యం చేసింది వైసీపీ**
**- గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో వచ్చిన సమస్యకు కూటమి ప్రభుత్వాన్ని ఎలా నిందిస్తారు?**
**- ఆరు నెలల్లో 253 బోధనా పోస్టుల భర్తీ.. వీసీఐ అనుమతుల పునరుద్ధరణ**
**- వైసీపీ నేతలు ముందు తమ ఐదేళ్ల పాలనపై ఆత్మపరిశీలన చేసుకోవాలి: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**అమరావతి, సెప్టెంబర్ 09:అనంత జనశక్తి ప్రతినిధి**

గరివిడి వెటర్నరీ కళాశాలకు వీసీఐ అనుమతులు లభించకపోవడంపై వైసీపీ నేతలు మాట్లాడటం చూస్తుంటే... అసలు వారికి ఆ అంశంపై మాట్లాడే నైతిక హక్కు ఎవరు ఇచ్చారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. ఐదేళ్లు అధికారంలో ఉండి కళాశాల అభివృద్ధిని పట్టించుకోని వారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. ఉత్తర కోస్తా ఆంధ్ర ప్రజలకు మెరుగైన పశువైద్య సేవలు అందించడంతో పాటు, ఈ ప్రాంతంలో వెటర్నరీ విద్యను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 2016లో గరివిడిలో వెటర్నరీ కళాశాలను ఏర్పాటు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని అచ్చెన్నాయుడు తెలిపారు. 2017 ఏప్రిల్‌లో రూ.81.72 కోట్లతో పరిపాలనా అనుమతులు మంజూరు చేశామని, 2018 ఫిబ్రవరిలో సుమారు 90 ఎకరాల భూమిని కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించామని వివరించారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన ఐదేళ్ల సమయం అధికారంలో ఉన్న వైసీపీ ఏం చేసింది? అని మంత్రి నిలదీశారు. ఐదేళ్లలో ఒక్క బోధనా పోస్టునైనా భర్తీ చేశారా?
అవసరమైన ప్రయోగశాల పరికరాలు సమకూర్చారా? వీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించారా? నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేశారా? కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించారా? ఈ ప్రశ్నలకు వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.2024 ఆగస్టు నాటికి పూర్తికావాల్సిన నిర్మాణ పనులు గత ప్రభుత్వ హయాంలో పూర్తి కాలేదని, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు కూడా ముందుకు సాగలేదని తెలిపారు. పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరించిందని స్పష్టం చేశారు. గరివిడి వెటర్నరీ కళాశాలలో మౌలిక వసతుల విషయంలో ఎలాంటి ప్రధాన లోపాలు లేవని తాజా వీసీఐ పరిశీలన స్పష్టం చేసిందని అచ్చెన్నాయుడు తెలిపారు. వీసీఐ జూలై 27, 28 తేదీల్లో కళాశాలను తనిఖీ చేసిందని, భవనాలు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక వసతులు సంతృప్తికరంగా ఉన్నాయని నివేదికలో పేర్కొన్నట్లు తెలిపారు. ఒక వెటర్నరీ కళాశాలకు వీసీఐ అనుమతులు రావాలంటే ఎలాంటి ప్రమాణాలు పాటించాలో మీకు తెలుసా? ఐదేళ్లలో కళాశాలకు అవసరమైన ల్యాబ్ పరికరాలు సమకూర్చారా? మౌలిక సదుపాయాలు కల్పించారా? అవసరమైన భవనాలు నిర్మించారా? కనీసం ఒక్క బోధనా పోస్టునైనా భర్తీ చేశారా? కేవలం 4 ప్రొఫెసర్లు, 8మంది అసోసియేట్ ప్రొఫెసర్ల కొరత కారణంగానే అనుమతి నిరాకరించబడిందని తెలిపింది. ఇది కూడా వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఏర్పడిన సమస్య కాదా? అని మంత్రి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైన ప్రయోగశాల పరికరాలు సమకూర్చడంతో పాటు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, క్లినికల్ కాంప్లెక్స్, బాలురు, బాలికల వసతిగృహాల నిర్మాణ



పనులను పూర్తి చేసిందన్నారు. వీసీఐ ప్రమాణాలకు అనుగుణంగా దాదాపు 99 శాతం మౌలిక వసతుల పనులు పూర్తయ్యాయని తెలిపారు.కళాశాలలో సిబ్బంది కొరతను పూర్తిగా పరిష్కరించేందుకు ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు కలిపి మొత్తం 253 బోధనా పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి పొందామని మంత్రి తెలిపారు. ఇప్పటికే వీసీఐ సూచనల మేరకు కాంట్రాక్ట్ అధ్యాపకులను నియమించి మొత్తం బోధనా సిబ్బంది సంఖ్యను 77కు పెంచామని చెప్పారు. కొన్ని సాంకేతిక కారణాల వల్ల రెగ్యులర్ నియామక ప్రక్రియలో ఆలస్యం జరిగిందని, అయితే ఆరు నెలల్లో నియామక ప్రక్రియను పూర్తి చేసి వీసీఐ అనుమతులను పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడటం గత ప్రభుత్వానికి అలవాటుగా మారిందని మంత్రి మండిపడ్డారు. గత పాలనలో వదిలివేసిన సమస్యలను కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తోందన్నారు. తాము చేసిన తప్పులకు కూడా కూటమి ప్రభుత్వాన్ని బాధ్యులను చేస్తే ప్రజలు నమ్ముతారని వైసీపీ నేతలు భావించవద్దని హెచ్చరించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, ఎవరు ఏం చేశారో ప్రజలకు తెలుసన్నారు. గరివిడి వెటర్నరీ కళాశాలకు వీసీఐ అనుమతుల పునరుద్ధరణ కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అవసరమైన బోధనా సిబ్బంది నియామకాలను పూర్తి చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామని స్పష్టం చేశారు. ఇకనైనా వైసీపీ నేతలు విమర్శలు చేసే ముందు తమ ఐదేళ్ల పాలనను ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని అచ్చెన్నాయుడు సూచించారు.

# కార్మికుడి కూలి పెరగలేదు నిత్యావసర సరుకుల ధరలు ఏమో ఆకాశాన్ని అంటుతున్నాయి

**- సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగార్జున**

**రాయదుర్గం, సెప్టెంబర్ 9, అనంత జనశక్తి న్యూస్ :**



కార్మికుడి కూలి పెరగలేదు రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు నిత్యవసర సరుకులు ధరలేమో ఆకాశాన్ని అంటుతున్నాయని సిపిఐ రాయదుర్గం నియోజకవర్గం కన్వీనర్ నాగార్జున మండిపడ్డారు. ప్రజలపై ధరల భారాన్ని మోపుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకుల తీరుకు నిరసనగా సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం రాయదుర్గం తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ధరలు ఆకాశాన్ని తాకుతూ వంటింట్లో మంటలు రేపుతున్నాయి. ఎల్ నినో ప్రభావంతో పెంచిన ధరలను నియంత్రించాలి. పేద, మధ్యతరగతి ప్రజలపై పడిన అధిక ధరల దోపిడి నుండి ప్రభుత్వాలే రక్షించాలి. మేము అధికారంలోకి వస్తే అన్ని ధరలు తగ్గిస్తామని ధరలు పెంచబోమని అందుకు మాది గ్యారెంటని అధికారంలోకి వచ్చిన పాలకులు తమ మాట నిలబెట్టుకోవాలన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో 2014 నుంచి 2026 వరకు నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. ప్రజల ఆదాయాలకు మించి నిత్యావసరాల ధరలు పెరుగుతూ పేద, కార్మిక, రైతు, చిరు వ్యాపారి, మధ్యతరగతి కుటుంబాలపై పెనుభారాన్ని మోపుతున్నాయి. బియ్యం, కందిపప్పు, మినపప్పు, పెసరపప్పు, శనగపప్పు వంటి పప్పుధాన్యాల ధరలు విపరీతంగా పెరిగాయి. వంట నూనె, పాలు, చక్కెర, ఉప్పు ధరలు సైతం మండిపోతున్నాయి. కూరగాయల ధరలు చూస్తే.. సామాన్యుడికి ప్రతిరోజూ ఒక కొత్త షాక్ ఎదురవుతోంది. ఇది సాధారణ ధరల పెరుగుదల కాదు. ప్రజల జీవనంపై జరుగుతున్న ఆర్థిక దాడి. సామాన్యుడి జేబులో చిల్లిగవ్వ లేకుండా పోతోంది.బియ్యం కిలో ధర రూ. 73కు ఎగబాకడంతో సామాన్యుడి కుటుంబ బడ్జెట్ మరింత భారంగా మారింది. రైతు పొలంలో పంటకు తక్కువ ధర, మార్కెట్ లో వినియోగదారుడికి ఎక్కువ ధర, ఈ రెండు ధరల మధ్యలో దళారులు, నిల్వదారులు, కార్పొరేట్ వ్యాపార వర్గాల వ్యవస్థ బలపడుతోంది. రైతు శ్రమకు న్యాయం జరగాలన్నా, సామాన్యుడికి అందుబాటు ధరలు రావాలన్నా, నల్లబజారు, అక్రమ నిల్వలు, దళారీ దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల కూడా ప్రతి కుటుంబంపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతోంది. 2014 ఏప్రిల్ లో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.72.26, డీజిల్ ధర రూ.55.49 ఉండగా, 2026 సెప్టెంబర్ లో ఢిల్లీలో పెట్రోల్ రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరాయి. ఇంధన ధరల పెరుగుదల కేవలం వాహనదారుల సమస్యగా పరిమితం కావడం లేదు. రవాణా ఖర్చులు, వ్యవసాయ పెట్టుబడులు పెరిగి చివరకు ప్రతి నిత్యావసర వస్తువుపై దాని ప్రభావం పడుతోంది. గ్యాస్ ధరలు ప్రతి వంటింటికీ భారంగా మారాయి.ఈ ధరల దోపిడీకి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. నల్లబజారు, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత, దళారీ వ్యవస్థను అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయి. ఈ నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని,బియ్యం, పప్పులు, వంటనూనెలు, పాలు, చక్కెర తదితర నిత్యావసర వస్తువులను చౌక ధరలకు ప్రజలకు అందించాలని, నల్లబజారు, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరతను అరికట్టాలని,ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని, పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, దళారీ వ్యవస్థ, నిల్వదారుల దోపిడీని అరికట్టాలని, ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సిపిఐ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఏఐవైఎఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కావలి కోట్రేష్, ఏపీ రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి తిప్పేస్వామి, రాయదుర్గం పట్టణ కార్యదర్శి రవీంద్రనాథ్, రాయదుర్గం సీపీఐ మండల ఇన్చార్జి దుర్గన్న, సీపీఐ నాయకులు అంజప్ప, అజయ్, మంజు, అశోక్, సిద్ధ, మరెన్న తదితరులు పాల్గొన్నారు.

# గత వైసిపి హయాంలో రాక్షస పాలన....

**-మచ్చలేని చంద్రబాబును 53 రోజులు నిర్బంధించారు.**
**-చంద్రబాబు అరెస్టుతోనే జగన్ ఓటమి.**
**-ప్రపంచం యావత్తు నాడు చంద్రబాబుకు అండగా నిలిచింది.**
**-అదే తరహా లోనే ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్న జగన్మోహన్ రెడ్డి.**

**ధర్మవరం సెప్టెంబర్ 9, అనంత జనశక్తి న్యూస్:**

సరిగ్గా మూడేళ్ల క్రితం అప్పటి ప్రతిపక్ష నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు విడిపోయిన ఆంధ్ర ప్రదేశ్ ని మూడుసార్లు ముఖ్యమంత్రిగా పరిపాలించిన మచ్చలేని విజనరీ నాయకుడు చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసి జగన్మోహన్ రెడ్డి తన కక్ష పూరిత ధోరణి ని రూపించుకున్న రోజని తెలుగుదేశంపార్టీ నాయకులు అన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు జరిగి నేటికీ సరిగ్గా మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ధర్మవరం పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు గాంధీనగర్లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ..... 2023 సెప్టెంబర్ 9న నంద్యాలలో ఎన్నికల ప్రచారంలో ఉన్న నారా చంద్రబాబు నాయుడు ని అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరిగిందని తన సిఐడి అధికారులతో అర్ధరాత్రి 12 గంటల సమయంలో బ్రిటీష్ పాలనను తలపించే విధంగా దాదాపు 300 మంది పోలీసులు మరియు పోలీసు అధికారులతో చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం 53 రోజులు అక్రమంగా చంద్రబాబు నాయుడు ని జైలులో నిర్బంధించడం తదనంతర పరిణామాలు ప్రజలకు అందరికీ తెలిసిన విషయమేనని, ఆనాటి అక్రమ అరెస్టుతో రాష్ట్రం అగ్నిగుండంలా మారిందని, బాబు అరెస్టుతో దేశం మొత్తం చంద్రబాబు నాయుడు కి అండగా నిలబడిందని, ప్రపంచంలో ఉన్న తెలుగు వారందరూ చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుతో దిగ్భ్రాంతికి గురయ్యారని, అనంతరం గౌరవ హైకోర్టు కూడా ఇది అక్రమ అరెస్టేనని దీనిపై ఎటువంటి ఆధారాలు లేవని కేసును కొట్టివేయడం జరిగిందని తెలుగుదేశంపార్టీ నాయకులు పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి తన తండ్రి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సూట్ కేస్ కంపెనీలు పెట్టి వేలకోట్లు ప్రజా ధనం అక్రమంగా అర్జించి 11 ఈడీ కేసులు మరియు 45 వేల కోట్ల ఈడికి ప్రజాధనం అటాచ్మెంట్ ఉన్నటువంటి ముఖ్యమంత్రి తన కేసులను కప్పిపుచ్చుకునేందుకు చంద్రబాబు నాయుడు పై బురద జల్లితే అది ప్రజలు నమ్ముతారనే ఉద్దేశంతో చంద్రబాబు నాయుడు ని ఆరోజు అక్రమంగా అరెస్టు చేశారని చంద్రబాబు ఆరెస్టుతోనే జగన్ ఓటమి ఖరారు అయిందని తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఇప్పటికీ జగన్మోహన్ రెడ్డి తన కక్షపూరిత ధోరణిని మార్చుకోకుండా ప్రతిపక్ష నేతగా కూడా ప్రభుత్వంపై పలు రకాల అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమని వీటిని అన్నింటిని తెలుగుదేశం పార్టీ నాయకులు తిప్పి కొట్టే శక్తి ధైర్యం ఉందని,భవిష్యత్తులో నారా చంద్రబాబు నాయకత్వంలో యువ నాయకుడు నారా లోకేష్‌బాబు ఆధ్వర్యంలో, పరిటాల శ్రీరామ్ నాయకత్వంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేస్తామని భవిష్యత్తులో జగన్మోహన్ రెడ్డి తన నియోజకవర్గంలో కూడా గెలవడం అసాధ్యమని ఈ సందర్భంగా తెదేపా నాయకులు స్పష్టం చేశారు.



చంద్రబాబు నాయుడు 53 రోజులు నిర్బంధించినందుకు నిరసనగా ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 53 దీపాలతో నిరసన తెలియజేస్తున్నామని ఈ సందర్భంగా తెదేపా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, మైనార్టీ నాయకులు నాగూర్ హుస్సేన్, రాళ్లపల్లి బాబు, చేనేత ప్రముఖుడు, టిడిపి యువ నాయకుడు సంధా రాఘవ, జింకా పురుషోత్తం, కొత్తపేట ఆది, ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, వంట రమేష్, రాయపాటి శివ, అద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# భగ్గు మన్న నిత్యవసర వస్తువుల ధరలు...

**-బ్లాక్‌మార్కెట్, దళారీ వ్యవస్థను అరికట్టడంలో పాలకుల వైఫల్యం**
**-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు.**
**-చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి.**

**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి,**
**సెప్టెంబర్ 9, అనంత జనశక్తి న్యూస్:**



నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతుండటంతో పేదలు, కార్మికులు, రైతులు, ఉద్యోగులు, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక భారాన్ని ఎదుర్కొంటున్నాయని ధర్మవరం పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నందు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవి కుమార్ అధ్యక్షత వహించడం జరిగింది.ఈ సందర్భంగా చేతి వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ.... 2014తో పోలిస్తే నేడు సామాన్యుడి వంటింటి ఖర్చు ఎంతగా పెరిగిందో కేంద్ర ప్రభుత్వ అధికారిక గణాంకాలే స్పష్టం చేస్తున్నాయని ఆయన తెలిపారు. బియ్యం కిలో రు.28.06నుంచి 45.69కు, కందిపప్పు రూ.75.94 నుంచి 122.06కు, సన్‌ఫ్లవర్ నూనె రూ.93.55 నుంచి 192.40కు, చక్కెర రూ 34.02 నుంచి 60.78కు, ఉల్లిపాయ రూ.26.46 నుంచి 50.19కు, టమాటా రూ.21.44 నుంచి 37.67కు పెరిగాయని వారు వివరించారు వివరించారు. అంటే నూనె ధర రెట్టింపుకు పైగా, ఉల్లిపాయ ధర దాదాపు రెట్టింపు, చక్కెర ధర 79 శాతం, టమాటా 76 శాతం, బియ్యం 63 శాతం, కందిపప్పు 61 శాతం పెరిగాయి. ధరలు ఇంతగా పెరుగుతుంటే ప్రజల ఆదాయాలు అదే స్థాయిలో పెరిగాయా అని ప్రశ్నించారు. "రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదు అని,. వినియోగదారుడు కొనాలంటే అధిక ధర కలదన్నారు. మరి ఈ ధరల మధ్యలో లాభపడుతున్నది ఎవరు?" అని ప్రశ్నించారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం, దళారీ వ్యవస్థ, కృత్రిమ కొరత, అక్రమ నిల్వలు, బ్లాక్‌మార్కెట్ కారణంగా ప్రజలు నష్టపోతున్నారని వారు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వమే 22 నిత్యావసర వస్తువుల ధరలను ప్రతిరోజూ పర్యవేక్షిస్తున్నప్పటికీ, మార్కెట్‌లో ధరల మంట ఎందుకు అదుపులోకి రావడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వాలు ధరలను పర్యవేక్షిస్తున్నాయి కానీ ప్రజల జేబులను ఎవరు పర్యవేక్షిస్తారు?" అని నిలదీశారు. నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, బ్లాక్‌మార్కెట్, అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు నుంచి వినియోగదారుడి వరకు మధ్యలో ఉన్న దళారీ వ్యవస్థను నియంత్రించి, రైతుకు గిట్టుబాటు ధర – వినియోగదారుడికి సరసమైన ధర కల్పించాలని వారి డిమాండ్ చేశారు. రైతుబజార్లను బలోపేతం చేసి, ప్రభుత్వ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను తక్కువ ధరలకు అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్‌పై పన్నుల భారాన్ని తగ్గించి రవాణా ఖర్చులను తగ్గించాలని, దాని ప్రభావంతో నిత్యావసర వస్తువుల ధరలను కూడా తగ్గించే చర్యలు చేపట్టాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్‌పై 31 శాతం, వ్యాట్ తో పాటు ఇతర సెస్సులు, డీజిల్‌పై 22.25 శాతం వాట్ తో పాటు ఇతర సెస్సులు ఉన్నాయని అధికారిక పి పి ఎ సి గణాంకాలు చూపిస్తున్నాయని వారు తెలిపారు రైతుకు గిట్టుబాటు ధర - వినియోగదారుడికి సరసమైన ధర కల్పించాలి అని తెలిపారు.

# బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ

**- సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్....**
**- బీసీలు బలహీన వర్గాలు కాదు....**
**- ఆత్మగౌరవంలో తలవంచరు....**

**ధర్మవరం సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్ :**

ధర్మవరం నియోజకవర్గంలోని గొట్లూరు గ్రామంలో నిర్వహించిన బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీసీలు బలహీన వర్గాలు కాదని, సామాజికంగా వెనుకబడి ఉన్నప్పటికీ ఆత్మగౌరవం విషయంలో ఎవరి ముందు తలవంచరని అన్నారు. బీసీ కుటుంబంలో జన్మించిన నరేంద్ర మోదీ దేశ ప్రధానిగా వరుసగా మూడుసార్లు ప్రజల మద్దతు పొందడం బీసీలకు గర్వకారణమన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో పేదలు, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 17 నుంచి నిర్వహించే సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధికి గత రెండేళ్లలో అనేక కార్యక్రమాలు చేపట్టామని మంత్రి తెలిపారు. రహదారులు, జలజీవన్ మిషన్, విద్యుత్, ఉపాధి హామీ పనులతో పాటు కదిరి–ముదిగుబ్బ హైవే అభివృద్ధికి సుమారు రూ.650 కోట్లు, ఆయుర్వేద మెడికల్ కాలేజీ, మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ వంటి అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొస్తున్నామని చెప్పారు. వైద్య సదుపాయాలను కూడా మరింత బలోపేతం చేస్తున్నామన్నారు.

రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే తన విధానమని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు ఓటు వేసినా, వేయకపోయినా నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావించి సేవ చేస్తానన్నారు.

ఆయుష్మాన్ భారత్, తల్లికి వందనం, దీపం, స్త్రీ శక్తి వంటి పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించి, అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ప్రజల ఆశీర్వాదాలతో ధర్మవరం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తానని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షులు జీఎం శేఖర్, ఓబీసీ నాయకులు కాపు రామచంద్రరెడ్డి, బండి ఆనంద్, ఆదినారాయణ యాదవ్, అనిల్, రామాంజనేయులు, హరికృష్ణ, ఓబులేసు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేత్రదానాలతో రాష్ట్రములో ధర్మవరం ప్రథమం..

**- రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకారపు నర్సింహులు.**

**ధర్మవరం సెప్టెంబర్ 9, అనంత జనశక్తి న్యూస్:**



ఆరు మంది నేత్ర దానాలతో రాష్ట్రంలోనే ధర్మవరం ప్రథమంలో కలదని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ సంకరపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... నేత్రదాన పచ్చోత్సవాల్లో సందర్భంగా ధర్మవరం ఇటువంటి స్థానాన్ని కైవసం చేసుకోవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. ఇందుకు కారణమైన ధర్మవరంలోని సేవా సంస్థల వారికి వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి నిరంతర కృషి వలననే ధర్మవరంలో అధిక మొత్తములో నేత్రదానాలు నిర్వహించి రాష్ట్రములో ప్రథమ స్థానం సాధ్యమైందని వారు స్పష్టం చేశారు. నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా నేత్రదాన పచ్చోత్సవాల సందర్భంగా సేవా సంస్థల వారికి అవగాహన కార్యక్రమంలో ప్రారంభించి వివిధ సమాచార మాధ్యమం ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముగింపుగా బైక్ ర్యాలీలు, అదేవిధంగా ఆరోగ్య సిబ్బంది అధికారులతో కలిసి ర్యాలీలు నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని వారు తెలిపారు.

# వినాయక ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి.

**- నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశం....**
**- రూరల్ ఎస్ ఐ క్రాంతి....**

**పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 09 అనంత జన శక్తి న్యూస్.**




మండలంలో వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని, వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాల నిర్వాహకులతో పోలీసులు సమావేశం నిర్వహించి, పలు కీలక సూచనలు, నిబంధనలు జారీ చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి రూరల్ ఎస్సై, క్రాంతి మాట్లాడుతూ వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, అవసరమైన చోట ఆఫ్‌లైన్ అనుమతి దరఖాస్తు కూడా సమర్పించాలని సూచించారు. ఉత్సవాల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదు, ఉత్సవాల్లో కుల, మత, రాజకీయ విభేదాలకు తావు ఇవ్వకూడదు.రాజకీయ పార్టీలకు సంబంధించిన పాటలను వినిపించకూడదూ నిమజ్జనం రోజున శోభాయాత్రను వీలైనంత త్వరగా ప్రారంభించాలి. గత కేసులు, బైండోవర్‌లు, గతంలో జరిగిన ఘటనలను పరిగణనలోకి తీసుకుని నిబంధనలు పాటించాలి.రాత్రి వేళల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండపాల నిర్వాహకులు అక్కడే ఉండాలి.అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మండపాల వద్ద ఇసుక, నీరు, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచాలి.ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో, పోలీసుల సూచనలు మరియు నిబంధనలు పాటిస్తూ నిర్వహించాలని అధికారులు ఆదేశించారు.

# వినాయక చవితి వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు: అర్బన్ సీఐ దేవానంద్**

**రాయదుర్గం, సెప్టెంబర్ 9 అనంత జనశక్తి న్యూస్**



వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అర్బన్ సీఐ కె. దేవానంద్ ప్రజలకు సూచించారు. బుధవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఆదేశాల మేరకు వినాయక మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో అనుమతులు పొందాలని తెలిపారు.మండపాల వద్ద 24 గంటలూ కనీసం ఒకరు కాపలాగా ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వాహకులు, భక్తులు సమన్వయంతో పండుగను నిర్వహించాలన్నారు.నిమజ్జన కార్యక్రమాన్ని పోలీసులు సూచించిన సమయపాలనకు అనుగుణంగా నిర్వహించాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. పట్టణంలోని బళ్లారి రోడ్డు, వినాయక సర్కిల్, లక్ష్మీ బజార్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు.వినాయక మండపాల వద్ద డీజేలు, అధిక శబ్దంతో కూడిన పాటలకు బదులుగా భక్తి గీతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి దుశ్చర్యలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కఠిన చర్యలు తప్పవని సీఐ దేవానంద్ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించి వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

# బీఎస్పీలో చేరిక... పార్టీని బలోపేతం చేస్తాం.



**- బహుజన ఉద్యమాన్ని బలోపేతం చేస్తా... రాంప్రసాద్.**

**ధర్మవరం సెప్టెంబర్ 9, అనంత జనశక్తి న్యూస్:**

ధర్మవరం నియోజకవర్గము బత్తలపల్లి మండలం కి చెందిన మాల్యావంతం రాంప్రసాద్ విజయవాడలో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు బందేల గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంప్రసాద్‌కు బీఎస్పీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ..... గత 10 ఏళ్లుగా ప్రజా సమస్యలపై ఉద్యమాలు, పోరాటాల్లో భాగస్వామిగా పనిచేస్తున్నానని తెలిపారు. బహుజన సమాజానికి రాజ్యాధికారం, సామాజిక న్యాయం, సమానత్వం సాధించాలనే లక్ష్యంతో బీఎస్పీలో చేరినట్లు చెప్పారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే, సాహూ మహారాజ్, బహెన్జి మాయావతి, మాన్యవర్ కాన్షిరాం ఆశయాలు, బహుజన స్ఫూర్తితో ముందుకు సాగుతానని అన్నారు. గ్రామస్థాయి నుంచి బీఎస్పీని బలోపేతం చేయడానికి, బహుజన వర్గాల సమస్యలను ప్రజా ఉద్యమాల ద్వారా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు.తనపై నమ్మకం ఉంచి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర అధ్యక్షులు బందేల గౌతమ్ కుమార్, పార్టీ రాష్ట్ర నాయకులు మరియు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు సాకే వినయ్ కుమార్కు రాంప్రసాద్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో బీఎస్పీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు.

# అమ్మాయిలకు హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన ..



**ధర్మవరం సెప్టెంబర్ 9, అనంత జనశక్తి న్యూస్:**

అమ్మాయిల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ధర్మవరం పట్టణంలో అమ్మాయిలకు మాత్రమే ప్రత్యేకంగా హెచ్ పి వి వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం ను అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ధర్మవరం పట్టణ అధ్యక్షులు నిజాం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హెచ్ పి వి వైరస్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, వ్యాక్సిన్ ప్రాముఖ్యత, వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా కలిగే ప్రయోజనాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్లు రామంజి, ప్రభ, సభ్యులు యుగంధర్, ఉదయ్ పోలీస్ టీమ్, శక్తి టీమ్, శశి పాల్గొని విద్యార్థినులకు హెచ్ పి వి వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించారు అని తెలిపారు. అమ్మాయిల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, హెచ్ పి వి వ్యాక్సిన్‌పై ప్రతి ఒక్కరిలో అవగాహన పెంచడం అవసరమని తెలిపారు.

# అగాపేలో అన్నదానం చేసిన సాత్రి దేవరత్నం

**యాడికి, సెప్టెంబర్ 9, అనంత జనశక్తి న్యూస్**

మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు పక్కన ఉన్న అగాపే ఆశ్రమం లో బుధవారం ఆర్ టి సి కండెక్టర్ సాత్రి దేవరత్నం అన్నదానం కార్యక్రమం ను నిర్వహించారని ఆశ్రమ ఫౌండర్ బత్తుల ప్రసాద్ తెలిపారు. ఏ ప్రత్యేక దినం లేకపోయినా ఆర్ టి సి కండెక్టర్ సాత్రి దేవరత్నం , భార్య, కుమారుడు, కుమార్తెలు ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. కుటుంబం సభ్యులు ఆయురారోగ్యాలతో, నిండు నూరేళ్ళు సుఖశాంతులతో జీవించాలని వృద్ధులు, ఆశ్రమం ఫౌండేషర్ బత్తుల ప్రసాద్ లు దీవించారు.ఈ కార్యక్రమంలో కుటుంబం సభ్యులు పాల్గొన్నారు.



# ఎస్కేయూలో అకడమిక్ కన్సల్టెంట్ ఫలితాలు విడుదల చేయాలి



**- యూనివర్సిటీ విద్యార్థులకు తరగతులు నిర్వహించాలి**

**ఎస్కేయూ సెప్టెంబర్ 9 అనంత జనశక్తి న్యూస్**

అకడమిక్ కన్సల్టెంట్స్ ఫలితాలను వెంటనే విడుదల చేయాలని ఫలితాలను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వైస్ ఛాన్స్లర్ జ్యోతి కుమార్ కి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్, జిల్లా అధ్యక్షులు తరిమెల గిరి, యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర, పవన్ మాట్లాడుతూ ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 2 వరకు జరిగిన అకడమిక్ కన్సల్టెంట్స్(బోధన సహాయకులు) ఉద్యోగుల ఎంపిక కోసం ఇంటర్వ్యూలు జరిగి పది రోజులు కావస్తున్న ఇంతవరకు ఫలితాలు విడుదల చేయలేదు.దీనివల్ల యూనివర్సిటీ బయట రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఆ రకమైన ఊహాగాలకు అడ్డకట్ట వేస్తూ మీరు వెంటనే ఫలితాలు విడుదల చేయాలిని ఎస్ఎఫ్ఐ గా మేం డిమాండ్ చేస్తున్నాం. ఫలితాలు విడుదల చేయకపోవడం వల్ల రెగ్యులర్ టీచింగ్ సిబ్బంది లేక కేవలం ఆ ఉద్యోగులపై ఆధారపడిన విభాగాలలో తరగతులు బోధించేవారు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఈనెల 2వ తేదీ నుంచి మూడవ సెమిస్టర్ తరగతులు ప్రారంభమైన బోధన సిబ్బంది లేకపోవడంతో చాలా విభాగాలలో ఇప్పటివరకు తరగతులు జరగలేదు. దీనివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్సిటీలో ప్రశాంత వాతావరణన్ని నెలకొల్పి తరగతులు సక్రమంగా జరిపించాల్సిన ప్రిన్సిపాల్ సిబ్బంది ఫలితాలను అడ్డుకొని విద్యార్థులను గాలికి వదిలేసి తన పంతం కోసం అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారు.ఈ విషయం మీకు తెలిసి కూడా ఆయన పైన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం.ఆయనపై వెంటనే చట్టపరమైన తీసుకోవాలని మేము మిమ్మల్ని కోరుతున్నాం. అకడమిక్ కన్సల్టెంట్స్ ఇంటర్వ్యూ ఫలితాలను వెంటనే విడుదల చేసి వర్సిటీలో ప్రశాంత వాతావరణం నెలకొల్పుటకు కృషి చేయాలని లేని పక్షంలో రాబోవు కాలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని మేము డిమాండ్ చేస్తూ మీకు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, మల్లేష్, ఓబులేసు, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# నిజాయితీకి నిలువటద్దం సీఎం చంద్రబాబు




**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**అమరావతి సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్**

మూడేళ్ల కిందట ఇదే రోజు నీతి, నిజాయితీకి నిలువుటద్దమైన సీఎం చంద్రబాబునాయుడును ఆనాటి వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులో నిర్బంధించిందని, కోర్టులు, ప్రజలే కాకుండా మొత్తం ప్రపంచమే ఆయనకు అండగా నిలిచిందని, చివరికి కడిగిన ముత్యంలా అక్రమ కేసుల నుంచి బయటపడ్డారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తన రాజకీయ జీవితంలో సీఎం చంద్రబాబునాయుడు ఏనాడూ అవినీతి, అక్రమాలకు పాల్పడలేదన్నారు. అటువంటి నేతపై కక్షసాధింపులకు పాల్పడిన వైసీపీకి ప్రజలు రాజకీయ సమాధి కట్టారన్నారు. 2023 ఇదే రోజున సీఎం చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన ఘటనను గుర్తు చేసుకుంటూ తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవిత నేతృత్వంలో కూటమి నాయకులు, మహిళలు కొవ్వొత్తులు బుధవారం రాత్రి వెలిగించారు. సీఎం చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, నిజమే గెలిచిందంటూ నినాదాలు చేశారు. ఈ సందర్బంతా మంత్రి సవిత మాట్లాడుతూ, తన అసమర్ధ పాలనపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతతో పాటు సీఎం చంద్రబాబుకు రోజురోజుకూ పెరుగుతున్న ప్రజామద్దతను చూసి జగన్ ఓర్వలేకపోయారన్నారు. తన సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఏనాడూ అవినీతి, అక్రమాలను పాల్పడని సీఎం చంద్రబాబుపై ఆనాడు తప్పుడు కేసులు పెట్టి జైల్లో 53 రోజులను బంధించారన్నారు. చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా ఆనాడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారంతా ఏక కంఠంతో ఖండించారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారంతా ధర్నాలు, రాస్తారోకోలతో నిరసన తెలియజేశారన్నారు. చివరికి కోర్టులు సైతం సీఎం చంద్రబాబు ఎటువంటి అవినీతికి పాల్పడలేదని తీర్పునివ్వడంతో, జగన్ పెట్టిన తప్పుడు కేసుల నుంచి సీఎం చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకొచ్చారన్నారు. ఎప్పటికైనా నిజం, ధర్మమే గెలుస్తుందని సీఎం చంద్రబాబు అక్రమ అరెస్టు రుజువు చేసిందన్నారు. జగన్ ఎన్ని రాజకీయ కుట్రలు చేసినా, అక్రమంగా జైల్లో నిర్బంధించినా వెనుకంజ వేయలేదని, ప్రజల పక్షానే సీఎం చంద్రబాబు నిలిచారని అన్నారు. 53 రోజుల పాటు చంద్రబాబు విడుదల కోసం పరితపించిన రెండు రాష్ట్రాల తెలుగు ప్రజలకు, విదేశాలకు చెందని ఎన్ఆర్ఐలకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. రాజకీయాల్లో కక్షసాధింపులకు తావేలేదన్నారు. చింత చచ్చినా పులుపు చావనట్లు ప్రజలు గుణపాఠం చెప్పినా, జగన్ బుద్ధి మారడం లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్న జగన్ తన నీలిమీడియాలో తప్పుడు వార్తలు ప్రచురిస్తూ విషం కక్కుతున్నారన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పాలిస్తున్న సీఎం చంద్రబాబునాయుడును, కూటమి ప్రభుత్వాన్ని అబాసుపాల్జేసేలా కుట్ర పన్నుతున్న గొడ్డలి పార్టీకి, జగన్ కు స్థానిక ఎన్నికల్లోనూ ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వరరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ చీకటి రోజును తెలుగు ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరు




**- అందుకే జగన్ రెడ్డిని 11కి పరిమితం చేశారు**
**- నిజం గెలిచింది కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**
**- చంద్రబాబు అరెస్టుకు 3ఏళ్లయిన సందర్భంగా దీపాలు వెలిగించిన సునీత**
**- ఆ రోజు పోరాటాల్ని మరోసారి గుర్తు చేసిన ఎమ్మెల్యే సునీత**

**రాప్తాడు సెప్టెంబర్ 09,అనంత జనశక్తి న్యూస్**

2023 సెప్టెంబర్ 09వ తేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. స్కిల్ కేసులో అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లైన సందర్భంగా స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సునీత కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించారు. ఆ రోజు జరిగిన సంఘటనలను ఆమె గుర్తు చేసుకున్నారు. సరిగ్గా ఎన్నికల ముందు ఎలాగో ఇక గెలవలేమన్న ఉద్దేశ్యంతో అప్పటి సైకో సీఎం జగన్ రెడ్డి చంద్రబాబును అత్యంత దుర్మార్గంగా అరెస్ట్ చేయించారన్నారు. నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన 73 ఏళ్ల సీనియర్ నాయకుడిని ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా అరెస్ట్ చేశారన్నారు. దీనిపై ప్రతి తెలుగు వాడి గుండె గాయపడిందన్నారు. పెద్దాయన అరెస్ట్ తో కొందరు గుండె ఆగి చనిపోయారన్నారు. అనంతపురం జిల్లాలో మరీ ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుంచి ప్రజలు కదిలి వచ్చి నిరసన కార్యక్రమాలు చేశారన్నారు. 53రోజుల పాటు అలుపెరగకుండా దీక్షలు, నిరసనలు చేశారన్నారు. అప్పట్లో పోలీసులు మహిళలని కూడా చూడకుండా తీవ్రంగా అవమానించారని గుర్తు చేశారు. మహిళలపై కూడా కేసులు పెట్టిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. చివరకు నిజం గెలిచిందని.. ఆయన తప్పు చేయలేదని అప్పట్లో కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. ఆ తర్వాత కేసు కూడా కొట్టివేశారన్నారు. ఒక అబద్ధాన్ని నిజం చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబును అరెస్ట్ చేయించారని ఆ ఫలితాన్ని జగన్ అనుభవించాడని.. ఆయన్ని 11స్థానాలకు ప్రజలు పరిమితం చేశారన్నారు. భవిష్యత్ లో కూడా ఆ పార్టీ కోలుకునే పరిస్థితిలో లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు యావత్ రాష్ట్ర ప్రజలు మొత్తం అండగా ఉన్నారని.. ఆయన చేసిన సేవకు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఎమ్మెల్యే సునీత అన్నారు...




# పట్టణ నీటి భద్రతలో ఆంధ్రప్రదేశ్ కొత్త విధానం

**- ఐఫాట్ ఇండియా–2026 వేదికగా రాష్ట్ర ప్రణాళికల ప్రదర్శన**

**ముంబై, సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్**

పట్టణ నీటి భద్రత, మురుగునీటి పునర్వినియోగం, వాతావరణ మార్పులను తట్టుకునే మౌలిక వసతులు, సాంకేతిక ఆధారిత పట్టణ నిర్వహణపై ఆంధ్రప్రదేశ్ అనుసరిస్తున్న విధానం ఐఫాట్ ఇండియా-2026 వేదికగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శితమైంది.ముంబైలో జరుగుతున్న మూడు రోజుల ఐఫాట్ ఇండియా-2026లో రాష్ట్ర పట్టణాభివృద్ధి, ప్రజారోగ్యం, పారిశుధ్య రంగాల ఉన్నతాధికారులతో కూడిన ప్రతినిధి బృందం పాల్గొంది. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ ఐఏఎస్ నేతృత్వంలో బృందం పాల్గొనగా, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ బి. సునీల్ కుమార్ రెడ్డి ఐఎఫ్ఎస్ కూడా హాజరయ్యారు.ప్రారంభ ప్లీనరీలో 'ఒకే నీరు-ఒకే నగరం-ఒకే భవిష్యత్తు' అంశంపై సురేష్ కుమార్ ప్రసంగించారు. భవిష్యత్ నగరాల్లో నీటి భద్రతను ప్రణాళికలో అంతర్భాగంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. నీటి అవసరాలను తీర్చేందుకు కొత్త వనరులను అన్వేషించడంతో



పాటు నీటి వృథాను తగ్గించడం, వర్షపు నీటిని ఒడిసిపట్టడం, మురుగునీటిని శుద్ధి చేసి పునర్వినియోగించడం, భూగర్భ జలాలను పునర్భర్తీ చేయడంపై దృష్టి పెట్టాలని సూచించారు.రాష్ట్రంలోని 121 పట్టణ స్థానిక సంస్థల్లో నీటి వసతుల లోటుపాట్ల అంచనా నివేదికలు, మౌలిక వసతుల పెట్టుబడి ప్రణాళికలు పూర్తయ్యాయని తెలిపారు. నీటి సరఫరా, మురుగునీటి శుద్ధి, గృహ కనెక్షన్లు, డ్రైనేజీ, రహదారులు, చెరువులు, పార్కులను సమగ్ర పట్టణ వ్యవస్థలో భాగంగా అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు.అమరావతిలో ప్రణాళిక దశ నుంచే సమగ్ర నీటి నిర్వహణ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. శుద్ధి చేసిన మురుగునీటి పునర్వినియోగం, నీటి యుటిలిటీ, శూన్య ద్రవ వ్యర్థాల విడుదల వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. పట్టణ నీటి నిర్వహణలో సమాచార సాంకేతికత, డిజిటల్ పరిజ్ఞానం కీలకమని సురేష్ కుమార్ పేర్కొన్నారు. నీటి నష్టాలను గుర్తించడం, పైప్లైన్ లోపాలను ముందుగానే అంచనా వేయడం, వరద ముప్పును ముందుగానే గుర్తించడం వంటి సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ప్రారంభించిన మెగా సిటీస్ వాటర్ అలయన్స్ను నగరాలు తమ అనుభవాలు, విజయవంతమైన పరిష్కారాలను పరస్పరం పంచుకునే కార్యాచరణ వేదికగా తీర్చిదిద్దాలని సూచించారు.ఇదే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్లో అమలవుతున్న పారిశుధ్యం, వ్యర్థాల నిర్వహణ, పరిశుభ్రత కార్యక్రమాలను ప్రదర్శిస్తూ ప్రత్యేక ప్రదర్శన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర, ఆపరేషన్ క్లీన్ స్వీప్, స్వచ్ఛ ఆంధ్ర అవార్డులు, వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సమగ్ర ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు తదితర కార్యక్రమాలను ప్రదర్శిస్తున్నారు.ఐఫాట్ ఇండియా-2026లో ఆంధ్రప్రదేశ్ భాగస్వామ్యంతో పట్టణ నీటి భద్రత, పారిశుధ్యం, మురుగునీటి పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణ, వనరుల పునర్వినియోగంపై రాష్ట్రం అనుసరిస్తున్న సమగ్ర విధానం జాతీయ, అంతర్జాతీయ వేదికపై వెల్లడైంది.

# మడ్రెబు–తునిషిబు రోడ్డు కష్టాలకు త్వరలో తెర

**- రూ. కోట్ల వ్యయంతో 6 కిలోమీటర్ల మేర రోడ్డు పనులు**
**- రహదారి పూర్తయితే గిరిజన గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం**

**అనంతగిరి సెప్టెంబర్ 09,అనంత జనశక్తి న్యూస్**

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల రవాణా కష్టాలకు త్వరలోనే పరిష్కారం లభించనుంది. ఏళ్ల తరబడి సరైన రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న మడ్రెబు, తునిషిబు గ్రామాల ప్రజలకు ఊరట కలిగించేలా రహదారి నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ పరిధిలోని మడ్రెబు నుంచి తునిషిబు వరకు సుమారు 6 కిలోమీటర్ల మేర రహదారి నిర్మాణ పనులు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (PMGSY) పథకం కింద చేపట్టారు. ప్రస్తుతం పనులు వేగంగా కొనసాగుతుండటంతో గ్రామస్తుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.



ఇప్పటివరకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో మడ్రెబు, తునిషిబు గ్రామాలతో పాటు పరిసర ప్రాంతాల గిరిజన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో రహదారులు అధ్వానంగా మారడంతో అత్యవసర వైద్యం, విద్య, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, నిత్యావసర సరుకుల కోసం ప్రజలు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చేది.

**రహదారి పూర్తయితే తగ్గనున్న దూరం**

మడ్రెబు-తునిషిబు రహదారి నిర్మాణం పూర్తయితే అనంతగిరి మండలంలోని పలు గ్రామాలతో పాటు హుకుంపేట మండలంలోని గ్రామాలకు కూడా రవాణా సౌకర్యం మరింత సులభతరం కానుంది. ప్రస్తుతం మారుమూల ప్రాంతాలుగా ఉన్న ఈ గ్రామాలకు రహదారి అనుసంధానం మెరుగుపడటంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు ప్రజలకు రాకపోకలు సులభతరం కానున్నాయి. వ్యవసాయంపై ఆధారపడే గిరిజన కుటుంబాలకు తమ పంటలు, కాఫీ తదితర ఉత్పత్తులను మార్కెట్ కు తరలించేందుకు కూడా ఈ రహదారి ఎంతో ఉపయోగకరంగా మారనుంది. విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు, అనారోగ్యంతో ఉన్నవారు ఆసుపత్రులకు చేరుకునేందుకు ఈ రహదారి కీలకంగా నిలవనుంది.

**అధికారులకు గిరిజనుల కృతజ్ఞతలు**

తమ గ్రామాలకు రహదారి నిర్మాణ పనులు చేపట్టి రవాణా సమస్యకు పరిష్కారం చూపుతున్న ప్రభుత్వ అధికారులు, సంబంధిత శాఖల అధికారులకు మడ్రెబు, తునిషిబు గ్రామాల ఆదివాసీ గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రహదారి కల నెరవేరుతున్న నేపథ్యంలో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రహదారి నిర్మాణం పూర్తయితే మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ఇది మరింత దోహదపడుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# పెదగెడ్డ వాగులో ఇసుక అక్రమ రవాణా జోరు



**- మల్లంపేట సమీపంలో యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు.. ట్రాక్టర్లతో తరలింపు**
**- గ్రామ అవసరాలకు ఇసుక లేకుండా చేస్తున్నారంటూ స్థానికుల ఆవేదన**
**- అనుమతులు ఉన్నాయా? లేదా?.. అధికారుల తనిఖీలకు గ్రామస్తుల డిమాండ్**

**అనంతగిరి సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్**

అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలంలోని మల్లంపేట,వెలగల పాడు, వీరభద్రపురం పరిసర ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందని స్థానిక గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మల్లంపేట సమీపంలోని పెదగెడ్డ వాగులో భూగర్భంలో ఉన్న ఇసుకను పెద్దఎత్తున తవ్వి ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారని వారు పేర్కొంటున్నారు. ఇసుక తవ్వకాలు, రవాణా విషయంలో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వాగులో ఇసుక తవ్వకాలు**

మల్లంపేట సమీపంలోని పెదగెడ్డ వాగు పరిసర ప్రాంతాల్లో ఇసుక నిల్వలు ఉండటంతో కొంతకాలంగా ఇసుక వ్యాపారులు అక్కడి నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. వాగులోని ఇసుకను యంత్రాలు లేదా ఇతర పద్ధతుల్లో తవ్వి ట్రాక్టర్లలో లోడ్ చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రోజువారీగా పలుమార్లు ట్రాక్టర్లు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

**నిలదీసిన గ్రామస్తులు**

ఇసుక తరలింపు విషయం తెలుసుకున్న కొందరు గ్రామస్తులు సంఘటనా స్థలానికి వెళ్లి ఇసుక తరలిస్తున్న వ్యక్తులను ప్రశ్నించినట్లు తెలిపారు. ఇసుకను ఎక్కడికి తరలిస్తున్నారు? ఎవరి అనుమతులతో తవ్వకాలు చేపడుతున్నారు? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వకుండా పొంతనలేని సమాధానాలు చెబుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు.ఇసుక తవ్వకాలు, తరలింపునకు సంబంధించి ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేదా అనే విషయాన్ని అధికారులు స్పష్టం చేయాలని వారు కోరుతున్నారు.

**గ్రామ అవసరాలకు ఇసుక కొరత**

వాగుల్లో లభించే ఇసుక స్థానిక గ్రామాల ప్రజల అవసరాలకు ఉపయోగపడాల్సి ఉండగా, పెద్దఎత్తున బయట ప్రాంతాలకు తరలిస్తే భవిష్యత్తులో గ్రామస్తులకు ఇసుక అందుబాటులో ఉండదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు ఇసుక అవసరం ఉంటుందని, అయితే అక్రమంగా తరలింపులు కొనసాగితే స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని చెబుతున్నారు.

**ప్రభుత్వ ఆదాయానికి గండి?**

అనుమతులు లేకుండా ఇసుకను తవ్వి తరలిస్తే ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని గ్రామస్తులు అంటున్నారు. కొంతమంది స్థానికులతో కలిసి ఇసుక వ్యాపారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలు అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది.

**అధికారుల తనిఖీలు ఎక్కడ?**

పెదగెడ్డ వాగులో జరుగుతున్న ఇసుక తవ్వకాలు, రవాణాపై రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇసుక తవ్వకాలకు సంబంధించిన అనుమతులు, రవాణా పర్మిట్లు, తవ్వకాలకు నిర్దేశించిన పరిమితులు తదితర అంశాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఇసుక తరలింపును తక్షణమే నిలిపివేయాలని కోరుతున్నారు.



**ఉన్నతాధికారులు స్పందించాలి**

మల్లంపేట-పెదగెడ్డ వాగు ప్రాంతంలో ఇసుక తవ్వకాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక రవాణా జరుగుతుందా అనే అంశాన్ని కూడా పరిశీలించాలని కోరుతున్నారు. వాగు సహజ వనరులను కాపాడటంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.పెదగెడ్డ వాగులో ఇసుక తవ్వకాలు, రవాణాపై అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# పెనుకొండలో వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి సమావేశం




- స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి: మిథున్‌రెడ్డి

**పెనుకొండ సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్**

పెనుకొండలోని ఎన్ కన్వెన్షన్ హాల్‌లో శ్రీ సత్యసాయి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి, పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి వైఎస్సార్‌సీపీ ప్రాంతీయ సమన్వయకర్త, రాజంపేట పార్లమెంట్ సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లాలోని నియోజకవర్గాల సమన్వయకర్తలు, పార్లమెంట్ పరిశీలకులు, నియోజకవర్గాల పరిశీలకులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక, అసలైన బలమని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్న పార్టీ శ్రేణుల కృషిని అభినందించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజా సమస్యలపై పోరాటాలను విస్తృతం చేయాలని సూచించారు. 'వెన్నుపోటు పార్టీ.. వెన్నుపోటు పాలన' కార్యక్రమాన్ని గ్రామస్థాయి నుంచి విస్తృతంగా నిర్వహించి కూటమి ప్రభుత్వ పాలనను ప్రజల్లో ఎండగట్టాలని దిశానిర్దేశం చేశారు.గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రస్తుతం అమలు చేస్తున్న పాలన మధ్య ఉన్న వ్యత్యాసాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులకు మిథున్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ గుర్తింపు కార్డులను అందజేశారు.జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం కోసం పోరాడాలని నాయకులకు సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుని ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.సమావేశంలో పార్లమెంటరీ పరిశీలకుడు రమేష్‌రెడ్డి, రాప్తాడు సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ధర్మవరం సమన్వయకర్త కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, పుట్టపర్తి సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, కదిరి సమన్వయకర్త మక్బూల్, మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప, హిందూపురం సమన్వయకర్త దీపికతో పాటు పార్టీ రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యను మించిన ఆస్తి లేదుమంత్రి నారాయణ

- నెల్లూరులో విద్యా యజ్ఞం
- ప్రభుత్వ బడులకు మహర్దశ!
- పేద పిల్లల భవిష్యత్తుకు బంగారు బాట
- 16న లోకేష్ చేతుల మీదుగా ఆర్‌ఎస్‌ఆర్, డిఎస్‌ఆర్ స్కూళ్ల ప్రారంభం
- చివరి దశకు చేరిన ఆధునీకరణ పనులు.
- కుమార్తె షరణితో కలిసి పరిశీలించిన మంత్రి నారాయణ



**నెల్లూరు, సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**

నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ పట్టనుంది. పేద విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు దీటైన విద్య, వసతులు అందించాలనే లక్ష్యంతో ఆధునీకరిస్తున్న ఆర్‌ఎస్‌ఆర్, డిఎస్‌ఆర్ హైస్కూల్స్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ఈ రెండు పాఠశాలలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.పాఠశాలల ఆధునీకరణ పనులను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ బుధవారం తన కుమార్తె షరణితో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 15వ తేదీలోపు మిగిలిన పనులన్నీ పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు, నిర్మాణ సంస్థల ప్రతినిధులకు మంత్రి సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం మూసివేసిన వీఆర్‌సీని ముందుగా ఆధునీకరించామని తెలిపారు. అక్కడ సీటు కోసం సుమారు 5 వేల మంది పేద విద్యార్థులు పోటీ పడటం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ఉన్న డిమాండ్‌కు నిదర్శనమన్నారు.నెల్లూరు సిటీలోని 15 ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరించి విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని చెప్పారు. వక్ఫ్ బోర్డు స్థలంలో సుమారు రూ.20 కోట్లతో అబ్దుల్ కలాం ఇంటర్నేషనల్ స్కూల్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. మలి విడతలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ హైస్కూల్స్‌ను కూడా ఆధునీకరిస్తామని చెప్పారు.విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నారని అన్నారు. అందుకు అనుగుణంగా మంత్రి నారాయణ నెల్లూరు సిటీలోని ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నారని తెలిపారు.పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించే యజ్ఞాన్ని మంత్రి నారాయణ చేపట్టారని, నగరంలోని 15 ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మారుస్తున్నారని పేర్కొన్నారు. సొంత నిధులతో పాటు దాతల సీఎస్‌ఆర్ నిధులను సమీకరించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. అసత్య ఆరోపణలు చేస్తున్న వైఎస్‌ఆర్సీపీకి అభివృద్ధి పనులతోనే సమాధానం చెబుతున్నారని అన్నారు.

డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఇవ్వని హామీలను కూడా నెరవేర్చే గొప్ప వ్యక్తి మంత్రి నారాయణ అని అన్నారు. పేద పిల్లలకు విద్యను ఆస్తిగా ఇవ్వాలన్న సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. కుమార్తె షరణికి బాధ్యతలు అప్పగించి పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి మించిన సదుపాయాలు కల్పిస్తున్నారని చెప్పారు. అభివృద్ధిని కాంక్షించే వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండటం నెల్లూరు సిటీ ప్రజల అదృష్టమని అన్నారు.

**విద్యార్థులతో కలిసి బాస్కెట్‌బాల్ ఆడిన మంత్రి**

పనుల పరిశీలన సందర్భంగా డిఎస్‌ఆర్ హైస్కూల్‌లో విద్యార్థులతో మంత్రి నారాయణ సరదాగా మమేకమయ్యారు. విద్యార్థులతో కలిసి బాస్కెట్‌బాల్ ఆడి గోల్ వేసి సందడి చేశారు. విద్యార్థుల క్రీడా ప్రతిభను అభినందిస్తూ చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఎం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన వెంకట సత్యనారాయణ రాజు,కమిషనర్ నందన్, డీఈఓ బాలాజీ రావు, మెప్మా పీడీ కిరణ్ కుమార్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేటర్లు కిన్నెర మాల్యాద్రి, కరీముల్లా, మాజీ జెడ్పీటీసీ విజేతా రెడ్డి, వీపీఆర్ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణారెడ్డి, డిఎస్‌ఆర్ కన్స్ట్రక్షన్స్ ప్రతినిధి అనీల్ రెడ్డి, టీడీపీ నేతలు బీసీ బాబు, తిరుమల నాయుడు, అన్నంగి ప్రసాద్, గండవరం నాని తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూఏలో ప్రతిష్ఠాత్మక 'ఇన్నోవేటర్స్ కాన్‌క్లేవ్



**జేఎన్టీయూ సెప్టెంబర్ 9 అనంత జనశక్తి న్యూస్**

ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, పారిశ్రామికత

పరిశ్రమ-విద్యాసంస్థల అనుసంధానానికి మరింత బలమైన వేదికను కల్పించే లక్ష్యంతో జేఎన్‌టీయూఏలో అక్టోబర్ 24, 25 తేదీల్లో జాతీయ స్థాయి 'ఇన్నోవేటర్స్ కాన్‌క్లేవ్-2026' నిర్వహించనున్నట్లు జేఎన్‌టీయూఏ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వేర్ ఇన్నోవేషన్ మీట్స్ ఇన్పాక్ట్' అనే ఇతివృత్తంతో నిర్వహించనున్న ఈ రెండు రోజుల ప్రతిష్ఠాత్మక సదస్సు ద్వారా విద్యార్థులు, యువ ఆవిష్కర్తలు, స్టార్టప్‌లు, పరిశ్రమలు,పెట్టుబడిదారులు, పరిశోధకులు మరియు విద్యాసంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ కార్యక్రమానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విశేష అనుభవం కలిగిన 80 మందికి పైగా ప్రముఖ వక్తలు హాజరుకానున్నారు. ప్రపంచ స్థాయి సంస్థలకు నాయకత్వం వహిస్తున్న గ్లోబల్ మేనేజింగ్ డైరెక్టర్లు, అంతర్జాతీయ పరిశ్రమ నిపుణులు, సీనియర్ కార్పొరేట్ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, పరిశోధకులు, విద్యావేత్తలు మరియు ఆవిష్కరణల రంగంలోని నిపుణులు తమ అనుభవాలు, ఆలోచనలు, భవిష్యత్ అవకాశాలపై పాల్గొనేవారితో చర్చించనున్నారు. దేశంలో మారుతున్న సాంకేతిక, పారిశ్రామిక మరియు ఆవిష్కరణల వాతావరణానికి అనుగుణంగా యువతకు అవసరమైన దిశానిర్దేశం అందించేలా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు వైస్ ఛాన్సలర్ తెలిపారు.

పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య అనుసంధానానికి ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రాధాన్యం కల్పించనున్నారు. ఆశించర్, ఐబీఎం, ఇన్ఫోసిస్, విప్రో, క్యాప్‌జెమినీ తో పాటు 70కి పైగా ప్రముఖ పరిశ్రమ సంస్థలు ఇందులో భాగస్వామ్యం కానున్నాయి. ఆయా సంస్థలు విద్యాసంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం, విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పరిశ్రమ ఆధారిత శిక్షణ మరియు ఇంటర్న్‌షిప్‌లకు అవకాశాలు కల్పించడం, అలాగే విద్యాసంస్థల్లో అత్యుత్తమ సాంకేతిక కేంద్రాల ఏర్పాటుకు సహకరించే దిశగా చర్చలు జరపనున్నాయి. దీనివల్ల విద్యార్థుల విద్యా నైపుణ్యాలకు పరిశ్రమ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు దోహదపడుతుందని భావిస్తున్నారు.స్టార్టప్‌లు మరియు యువ పారిశ్రామికవేత్తలకు కూడా ఈ కార్యక్రమం కీలక వేదికగా నిలవనుంది. దేశవ్యాప్తంగా 400కి పైగా స్టార్టప్‌లు పాల్గొని తమ వినూత్న ఆలోచనలు, ఉత్పత్తులు, సాంకేతిక పరిష్కారాలు మరియు వ్యాపార నమూనాలను ప్రదర్శించనున్నాయి. పెట్టుబడిదారులు, పరిశ్రమ నిపుణులు మరియు స్టార్టప్‌ల మధ్య ప్రత్యక్ష అనుసంధానానికి అవకాశం కల్పించడంతో పాటు, ఎంపిక మరియు మూల్యాంకన ప్రక్రియకు లోబడి రూ.1.20 కోట్ల వరకు విత్తన పెట్టుబడి అవకాశాలను కూడా కల్పించనున్నారు. తద్వారా ప్రారంభ దశలో ఉన్న వినూత్న వ్యాపార ఆలోచనలకు అవసరమైన ఆర్థిక మరియు వ్యాపార పరమైన సహకారం అందేలా వేదికను రూపొందించారు.విద్యార్థులు మరియు యువ ఆవిష్కర్తల్లో సమస్య పరిష్కార సామర్థ్యం, సాంకేతిక ఆలోచనా విధానం మరియు సృజనాత్మకతను పెంపొందించే ఉద్దేశ్యంతో ఒక జాతీయ స్థాయి హ్యాకథాన్ నిర్వహించనున్నారు. ఈ హ్యాకథాన్‌లో 10 విభిన్న రంగాలకు సంబంధించిన సమస్యలు, అంశాలపై పాల్గొనేవారు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయనున్నారు. నిపుణుల మార్గదర్శకత్వం, పరిశ్రమలతో అనుసంధానం, బహుమతులు మరియు తమ ఆలోచనలను నిపుణుల ముందు ప్రదర్శించే అవకాశాలు కల్పించనున్నారు.కార్యక్రమంలో 10,000 మందికి పైగా విద్యార్థులు, ఆవిష్కర్తలు మరియు యువత పాల్గొనే అవకాశం ఉంది. 50కి పైగా విధాన నిర్ణేతలు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, 90కి పైగా ఉన్నత విద్యాసంస్థలు, 70కి పైగా పరిశ్రమ సంస్థలు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నాయి.ఆవిష్కరణలు, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, పారిశ్రామికత, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి మరియు పరిశ్రమ-విద్యాసంస్థల భాగస్వామ్యంపై సదస్సులు, నిపుణుల చర్చలు, ప్రదర్శనలు మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఆంధ్రప్రదేశ్‌ను ఆధునిక సాంకేతికత, రక్షణ రంగం మరియు లోతైన సాంకేతిక ఆవిష్కరణలకు కీలక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే గౌరవనీయ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టికి అనుగుణంగా,



అనంతపురాన్ని డీప్‌టెక్, రక్షణ మరియు ఏరోస్పేస్ రంగాల అభివృద్ధికి ఒక ముఖ్యమైన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ కార్యక్రమం ఒక కీలక ముందడుగుగా నిలవనుంది. రక్షణ, ఏరోస్పేస్, అంతరిక్ష సాంకేతికత, కృత్రిమ మేధస్సు, అధునాతన తయారీ వంటి భవిష్యత్ సాంకేతిక రంగాల్లో పరిశ్రమలు, పరిశోధనా సంస్థలు, విద్యాసంస్థలు మరియు స్టార్టప్‌లను అనుసంధానించడం ద్వారా అనంతపురంలో బలమైన డీప్‌టెక్ పర్యావరణ వ్యవస్థకు పునాది వేయడం ఈ కార్యక్రమం ద్వారా సాధ్యమవుతుందని భావిస్తున్నారు. ప్రభుత్వ దూరదృష్టిని కార్యరూపంలోకి తీసుకువెళ్లే క్రమంలో 'ఇన్నోవేటర్స్ కాన్‌క్లేవ్-2026' ఒక ప్రారంభ వేదికగా, తదుపరి అభివృద్ధికి ఒక కీలక మెట్టుగా నిలవనుంది. జేఎన్‌టీయూఏ ప్రధాన భాగస్వామిగా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో, విస్తార విద్యానిధి సమర్పణలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ సొసైటీ, ఐ ట్రిపుల్ ఈ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్, ఆంధ్రప్రదేశ్ పర్యాటక ప్రాధికార సంస్థ తదితర సంస్థలు వ్యూహాత్మక భాగస్వాములుగా కార్యక్రమంలో భాగస్వామ్యం కానున్నాయి. ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థలు మరియు ఆవిష్కరణల రంగంలోని ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

అనంతపురం వేదికగా ఇంతటి జాతీయ స్థాయి ఆవిష్కరణల కార్యక్రమం నిర్వహించడం రాయలసీమ ప్రాంతానికి కూడా ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. రాయలసీమలోని విద్యార్థులు, యువత, నూతన పారిశ్రామికవేత్తలు మరియు స్టార్టప్‌లకు జాతీయ స్థాయి పరిశ్రమలు, పెట్టుబడిదారులు, నిపుణులతో ప్రత్యక్షంగా అనుసంధానమయ్యే అవకాశం లభించనుంది. ప్రాంతీయ ప్రతిభను జాతీయ స్థాయి ఆవిష్కరణల వేదికకు అనుసంధానించడంతో పాటు, రాయలసీమను ఆవిష్కరణలు, సాంకేతికత మరియు పారిశ్రామికతకు అనుకూలమైన ప్రాంతంగా మరింత బలోపేతం చేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని వైస్ ఛాన్సలర్ పేర్కొన్నారు. విద్యార్థుల ఆలోచనలకు పరిశ్రమల అవసరాలను అనుసంధానించడం, పరిశోధనలను ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చడం, యువ పారిశ్రామికవేత్తలకు పెట్టుబడి మరియు మార్గదర్శకత్వం అందించడం,విద్యాసంస్థలు-పరిశ్రమల మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యాలను అభివృద్ధి చేయడం వంటి అంశాలకు ఈ కార్యక్రమం ప్రాధాన్యం ఇవ్వనుంది. ఈ నేపథ్యంలో 'ఇన్నోవేటర్స్ కాన్‌క్లేవ్-2026' కేవలం ఒక సదస్సుగా కాకుండా విద్యార్థులు, పరిశ్రమలు, స్టార్టప్‌లు, పరిశోధకులు మరియు ప్రభుత్వ వ్యవస్థలను అనుసంధానించే సమగ్ర ఆవిష్కరణల వేదికగా రూపుదిద్దుకుంటోందని ఆయన తెలిపారు.కార్యక్రమ నిర్వహణ మరియు సమన్వయంలో మానేగర్ సర్మాన్ వలి, ఎథర్‌వింగ్ ఏరోస్పేస్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి తదితరులు కీలకంగా వ్యవహరిస్తున్నారు.దేశవ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ కార్యక్రమం జేఎన్‌టీయూఏ ప్రతిష్ఠను మరింత బలోపేతం చేయడంతో పాటు, అనంతపురం మరియు రాయలసీమ ప్రాంతాన్ని జాతీయ స్థాయి ఆవిష్కరణలు, పరిశ్రమలు మరియు యువ పారిశ్రామికతకు ఒక ముఖ్యమైన వేదికగా నిలబెట్టే దిశగా కీలక అడుగుగా నిలవనుంది.

# ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజా



**యాడికి, సెప్టెంబర్ 9,**

**అనంత జనశక్తి న్యూస్ :**

మండల కేంద్రంలోని బుగ్గరోడ్డు లో ఉన్నశ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో బుధవారం శ్రీ అయ్యప్పస్వామి పడి పూజా కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఉదయం శ్రీ అయ్యప్ప స్వామి కి విశేష అభిషేకం చేసి, వివిధ పూల మాలలతో అలంకరణ చేసి, పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ అయ్యప్పస్వామి పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి పాటలతోను, ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప అనే నామం మారుమ్రోగింది.అయ్యప్పస్వామి కి మహా మంగళహారతి ని సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలను ,అందచేశారు.ఈ కార్యక్రమంలో గురుస్వాములు హరినాథ్ స్వామి, చిట్టి స్వామి, ఆలయ అధ్యక్షుడు నాగరాజు, పూజారి నాగరాజు, భక్తులు పాల్గోన్నారు.

# మన అంగన్వాడీ.. మన బాధ్యత



**రాప్తాడు, సెప్టెంబరు 9 అనంత జనశక్తి న్యూస్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోషణ్ మాసం-2026లో భాగంగా "మన అంగన్వాడీ-మన బాధ్యత" కార్యక్రమాన్ని బుధవారం రాప్తాడు అంగన్వాడీ కేంద్రం-2లో నిర్వహించారు. సీడీపీఓ ఉమాశంకరమ్మ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు, కిశోర బాలికలకు పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సంబంధిత లబ్ధిదారులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎత్తు, బరువులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారి పెరుగుదలను పర్యవేక్షించాలని తెలిపారు. గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత నివారణకు ఐరన్, ఫోలిక్ యాసిడ్, క్యాల్షియం మాత్రలను వైద్యుల సూచన మేరకు వినియోగించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకునేలా అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే ప్రీస్కూల్ కార్యకలాపాలు, బాల్య వివాహాల నివారణ, హెల్ప్‌లైన్ సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం పోషణ్ మాసం-2026 ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు విజయలక్ష్మి, లక్ష్మీదేవి, సావిత్రి, భారతి, ముత్యాలమ్మ, హెల్పర్ సుశీలతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవం పై సమావేశం



**యాడికి, సెప్టెంబర్ 9, అనంత జనశక్తి న్యూస్ :**

మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ బుధవారం వినాయక చవితి ఉత్సవం పై సమావేశం సిఐ శ్రీనివాసులు సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసులు , ఎస్ ఐ గోపాల్ లు మాట్లాడుతూ సెప్టెంబర్ 14న వినాయక విగ్రహమును పూజ చేసి కూర్చోబెట్టి 16న నిమజ్జనం చేసుకోవాల్సిందిగా ఆదేశించారు. వినాయక మండపాల ఏర్పాటు గురించి శ్రద్ధ వహించాల్సిందిగా కమిటీ వారికి సూచించారు. ఎటువంటి షార్ట్ సర్క్యూట్ వంటివి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని , మండపాలను దగ్గర ఉండి మంచిగా నిర్మించుకోవాలని, సౌండ్ సిస్టమును మంచిగా ఏర్పాటు చేసుకోవాలని భక్తిశ్రద్ధలతో పండుగ నిర్వహించుకోవాలని తెలిపారు. సంప్రదాయమైన విధానాలను పాటించాలని, నిమజ్జనం జరిపే స్థలం గురించి తదుపరి చర్చించి సమయం, స్థలమును మరల ప్రకటిస్తామని, అందరూ కలిసికట్టుగా సోదరభావంతో వినాయక చవితి పండుగ ను నిర్వహించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాడికి మండలంలోని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వారి సేవలను గుర్తించి వారికి ఘనంగా సన్మానించిన జడ్పిటిసి వి. ఉమేష్



**అగళి సెప్టెంబర్ 09,అనంత జనశక్తి న్యూస్:**

అగళి మండలకేంద్రంలోని ఆర్.డి.టి.ఆడిటోరియంలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులకు బుదవారం జడ్పిటిసి వి.ఉమేష్ వారి సేవలను గుర్తించి ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా అన్ని వృత్తిలలో ఉపాద్యాయుల వృత్తి చాలా గౌరవప్రదమైన వృత్తి అని భావించి, విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరడానికి ఉపాద్యాయుల శ్రమవర్ణించ లేనిదన్నారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఉపాధ్యాయుల యొక్క విశిష్ట సేవలను గుర్తించి బుదవారం అగళి మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో పాటు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులకు దుశ్శాలువ కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించినారు. జడ్పిటిసి వి.ఉమేష్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ మీలాంటి నాయకులు సమాజానికి చాలా అవసరం అని తెలియజేస్తూ మీరు భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

## పోషణపై లబ్ధిదారులకు అవగాహన




**గాండ్లపెంట, సెప్టెంబర్, 8, అనంత జనశక్తి న్యూస్,**

మండల కేంద్రంలోని గాండ్లపెంట 1 అంగన్వాడీ కేంద్రంలో 9వ రాష్ట్రీయ పోషణ మాసం-2026 ప్రారంభోత్సవ కార్యక్రమంపై ప్రత్యక్ష వెబ్ ప్రసారాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ మౌలాభి మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలన్నారు. సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 2 వరకు వైవిధ్యభరితమైన పోషకాహారం, అంగన్వాడీల్లో వేడిగా వండిన భోజనం, సమాజ భాగస్వామ్యం, బాలల వికాసం, ప్రధానమంత్రి మాతృ వందన యోజన-మాతృ సంరక్షణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోషకాహారంతోనే చిన్నారుల శారీరక, మానసిక వికాసం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ మౌలాభి, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## చివరకు నిజం గెలిచింది



**- 53రోజుల పాటు చంద్రబాబు నాయుడు పై కక్ష సాధించారు**
**- మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ**

**యాడికి, సెప్టెంబర్ 9,అనంత జనశక్తి న్యూస్ :**

మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నిజం గెలిచింది కార్యక్రమను మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దడియాల ఆదినారాయణ మాట్లాడుతూ 2023 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు కక్షపూరితంగా జరిగిందని తెలిపారు. 53 రోజుల పాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మొత్తం నిజం గెలవాలంటూ అండగా నిలిచిందని చివరకు నిజమే గెలిచిందని, చంద్రబాబు నిర్బంధం నుంచి విడుదలయ్యారని తెలిపారు .న్యాయస్థానాలలో అక్రమ కేసులకు ఎదురు దెబ్బ తగిలి నాటి చీకటి రోజులను గుర్తు చేసుకుంటూ ప్రజలందరూ నిజం గెలిచింది తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ, క్లస్టర్ ఇంచార్జ్ మాయ కుంట్ల నారాయణస్వామి, తాంద్ర విక్రమ్, రూపునేని రాజశేఖర్, మధు రాజు, నరసింహ చౌదరి, కూన వెంకటస్వామి, వంకం రాజు, సింహాల ఆంజనేయులు, కోడూరు నీలకంఠ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## 'నిజం గెలిచింది'.. కొవ్వొత్తులతో టీడీపీ శ్రేణుల ర్యాలీ



**గాండ్లపెంట, సెప్టెంబర్ 9 అనంత జనశక్తి న్యూస్**

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు గతంలో అరెస్టయిన ఘటనకు నిరసనగా గాండ్లపెంట మండల కేంద్రంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మండల కన్వీనర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలిలో ఈ కార్యక్రమం చేపట్టారు.టీడీపీ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు 'నిజం గెలిచింది' అనే నినాదంతో ర్యాలీ నిర్వహించినట్లు ప్రసాద్ తెలిపారు. చంద్రబాబు నాయుడిని గతంలో అక్రమంగా అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో ఉంచినా ఆయన ధైర్యంగా ఎదుర్కొని బయటకు వచ్చారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు సికిందర్, టీడీపీ సీనియర్ నాయకులు దొనకొండ ఆనంద్, అక్రమ్, ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, యూనిస్, శీనా నాయక్, మౌలా, ఫీల్డ్ అసిస్టెంట్ బాబుదీన్, ఆంజనేయులు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిజం గెలిచింది. నీతి నిలిచింది




**- చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లు - కుట్రపూరితంగా 53 రోజుల నిర్బంధం- నాటి చీకటి రోజుకు నిరసనగా - 53 కొవ్వొత్తులు వెలిగించిన తెలుగుదేశం పార్టీ నాయకులు.**

శెట్టూరు సెప్టెంబర్.9. అనంత జనశక్తి న్యూస్.

**సరిగ్గా మూడేళ్ల క్రితం ఇదే రోజు రాజకీయ దురుద్దేశంతో జగన్ కుట్రపూరితంగా పెట్టించిన తప్పడు కేసులో చంద్రబాబు గారిని అర్ధరాత్రి వేళ అరెస్టు చేశారు. 53 రోజులు పాటు జైలులో నిర్బంధించారు. నాటి చీకటి రోజును నిరసిస్తూ.. 'నిజం గెలిచింది' నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా కొవ్వొత్తులు వెలిగించి సీఎం చంద్రబాబు కి ప్రజలు సంఘీభావం ప్రకటిస్తున్నారు. మండల కేంద్రం లో అంబేద్కర్ విగ్రహం నందు పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి53 కొవ్వొత్తులు వెలిగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ఐదు దశాబ్దాల నిస్వార్ధ రాజకీయ విలువల శిఖరం నారా చంద్రబాబునాయుడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది తెలుగు ప్రజల ఆశీస్సులతో కడిగిన ముత్యములా తప్పడు కేసుల నుంచి బయటకు వచ్చారని పేర్కొన్నారు. ప్రజా బలమే తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు కి శ్రీరామరక్ష అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ టి ఆర్ , తిప్పేస్వామి, మాజీ జెడ్పిటిసి సభ్యుడు గురు ప్రసాద్, జిల్లా కార్యదర్శి రామరాజు మాజీ సర్పంచ్ కుమార్ , తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

# రాజుపాక గిరిజన రైతుల చిరకాల స్వప్నం సాకారం

**- 39 మంది రైతులకు అటవీ హక్కుల రీ-సర్వే పోడు పట్టాల పంపిణీ**

**అనంతగిరి,సెప్టెంబర్ 9:అనంత జనశక్తి న్యూస్**



అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం అనంతగిరి పంచాయతీ పరిధిలోని రాజుపాక గిరిజన రైతుల చిరకాల స్వప్నం సాకారమైంది. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న భూములకు ఎప్పుడు హక్కు పత్రాలు వస్తాయా అని ఎదురుచూస్తున్న రైతులకు ఎట్టకేలకు అటవీ హక్కుల రీసర్వే పోడు పట్టాలు అందాయి.రాజుపాక గ్రామంలో బుధవారం నిర్వహించిన అటవీ హక్కుల మూడో విడత రీసర్వే పోడు పట్టాల పంపిణీ కార్యక్రమంలో 39 మంది అర్హులైన గిరిజన రైతులకు భూ హక్కు పత్రాలను అధికారులు, ప్రజాప్రతినిధులు అందజేశారు. జడ్పీటీసీ దీసరి గంగరాజు, స్థానిక ఎంపీటీసీ శెట్టి నీలవేణి చేతుల మీదుగా రైతులకు పట్టాలను పంపిణీ చేశారు.ఏళ్లుగా తమ కుటుంబాలకు ఆధారంగా ఉన్న సాగు భూములకు అధికారికంగా హక్కు పత్రాలు లభించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. పట్టాలు రావడంతో ఇకపై తమ భూములకు చట్టపరమైన భద్రత కలగడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, వ్యవసాయ పథకాల ప్రయోజనాలు మరింత సులభంగా పొందే అవకాశం ఉంటుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.గిరిజన రైతుల భూములపై హక్కులను గుర్తించి పట్టాలు అందించడం ద్వారా వారి భూ భద్రతకు ప్రభుత్వం భరోసా కల్పించినట్లయిందని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి రైతుకు హక్కు పత్రాలు అందేలా రెవెన్యూ అధికారులు చేపడుతున్న రీసర్వే ప్రక్రియకు సహకరించాలని వారు సూచించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. భూమిపై హక్కు పత్రాలు చేతికి రావడంతో తమ కుటుంబాల భవిష్యత్తుపై భరోసా పెరిగిందని తెలిపారు. ప్రభుత్వం అందించే వ్యవసాయ, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని సాగును మరింత అభివృద్ధి చేసుకుంటామని చెప్పారు.కార్యక్రమంలో అనంతగిరి వీఆర్వో దేముడు బాబు, లింగమూర్తి, జడ్పీటీసీ దీసరి గంగరాజు, స్థానిక ఎంపీటీసీ శెట్టి నీలవేణి, కూటమి నాయకులు, పార్లమెంట్ అధ్యక్షులు పాంగి రవీంద్ర, వార్డు మెంబర్ జన్ని సుబ్బారావు, జన్ని గంగరాజు, పీసా కార్యదర్శి అప్పారావు, చందు, దీసరి బుద్ధురాజు, చిన్న గంగులు, స్థానిక రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టుల నుంచి విముక్తికి మూడేళ్లు..

**- నిజం గెలిచింది: ఎమ్మెల్యే అమిలినేని**

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్**




నారా చంద్రబాబు నాయుడిపై గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నమోదైన అక్రమ కేసులకు వ్యతిరేకంగా పోరాడిన ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలో టీడీపీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో టీ సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. చంద్రబాబు నాయుడిపై పెట్టిన అక్రమ కేసులో ఆయన 53 రోజులు జైలులో గడపాల్సి వచ్చిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన నాయకుడిని నిర్బంధించడం అత్యంత దారుణమైన ఘటనగా అభివర్ణించారు. జైలులో కనీస వసతులు కూడా కల్పించకుండా ఇబ్బందులకు గురిచేశారని, జైలులోనే ఆయనను హతమార్చేందుకు కుట్రలు సైతం చేశారని ఆరోపించారు. అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా ఆందోళనలు, ధర్నాలు నిర్వహించిన టీడీపీ నాయకులు, కార్యకర్తలపై కూడా కేసులు నమోదు చేశారని విమర్శించారు. చివరకు కేసులను న్యాయస్థానాల్లో నిరూపించలేకపోయారని అన్నారు. "నిజం గెలిచింది" అంటూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు నాటి నిరంకుశ పాలనను గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనంతపురం జిల్లాకు కృష్ణా జలాలను తీసుకువచ్చి ప్రజలను ఆదుకున్నారని, కళ్యాణదుర్గం మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. గత పాలకులు ప్రజలను చులకనగా చూశారని విమర్శించారు."ప్రజలే దేవుళ్లు.. సమాజమే దేవాలయం" అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం వైపు ముందుకు నడిపిస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు.

## 53 దీపాలతో 'నిజం గెలిచింది' కార్యక్రమం

**కదిరి, సెప్టెంబర్ 09 అనంత జనశక్తి న్యూస్**

కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు కదిరి పట్టణ టీడీపీ నాయకులు 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. హిందూపురం రోడ్డులోని ఎమ్మెల్యే టీడీపీ కార్యాలయంలో 53 దీపాలు వెలిగించి "నిజం గెలిచింది.. న్యాయం గెలిచింది" అంటూ నినాదాలు చేశారు.టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అర్ధరాత్రి అరెస్టు చేసి 53 రోజుల పాటు జైలులో నిర్బంధించిన ఘటనకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ టీడీపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి 53 దీపాలు వెలిగించారు. ఈ దీపాలు సత్యం, న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతీకలుగా నిలిచాయని పేర్కొన్నారు."అక్రమాలు ఎన్నాళ్లు దాగవు.. సత్యం ఎన్నటికీ ఓడిపోదు. ఎన్ని కుట్రలు, ఆరోపణలు చేసినా చివరకు న్యాయమే గెలిచింది.. నిజమే గెలిచింది" అని నాయకులు అన్నారు.చంద్రబాబు అరెస్టు ఘటనను ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి అధ్యాయంగా గుర్తు చేసుకుంటూ 53 దీపాలతో వెలుగులు నింపామని తెలిపారు. ప్రజల కోసం పోరాడే నాయకుడిపై ప్రజల నమ్మకం చెక్కుచెదరలేదన్నారు.ఈ సందర్భంగా "నిజం గెలిచింది.. న్యాయం గెలిచింది.. ప్రజాస్వామ్యం గెలిచింది.. చంద్రబాబు నాయకత్వం గెలిచింది" అంటూ టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. చంద్రబాబు అరెస్టును 'చీకటి రోజు'గా గుర్తు చేసుకుంటూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# నవ్యాంధ్ర పర్యాటకానికి అంతర్జాతీయ ప్రాచుర్యం

**(మొదటి పేజీ తరువాయి)**




విశాఖపట్నంలోని నోవాటెల్‌లో బుధవారం నిర్వహించిన ఐఏటీఓ జాతీయ సదస్సు కర్టెన్ రైజర్ సమావేశంలో మంత్రి మాట్లాడారు. సెప్టెంబర్ 10 నుంచి 12 వరకు "ఇండియా-ది వరల్డ్స్ నెక్స్ట్ టూరిజం అపర్చునిటీ" అనే ఇతివృత్తంతో 41వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ టూర్ ఆపరేటర్స్ (ఐఏటీఓ) జాతీయ సదస్సు జరగనుందని తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో తొలిసారిగా ఈ ప్రతిష్ఠాత్మక సదస్సు జరుగుతుండటం విశేషమన్నారు.సదస్సు ప్రారంభోత్సవానికి కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. కేంద్ర పర్యాటక శాఖ కార్యదర్శి భువనేష్ కుమార్‌తో పాటు దేశవ్యాప్తంగా వెయ్యి మందికి పైగా పర్యాటక రంగ ప్రతినిధులు, టూర్ ఆపరేటర్లు, విధాన నిర్ణేతలు,పారిశ్రామికవేత్తలు పాల్గొననున్నారు.

**ఏపీ టూర్ ఆపరేటర్లకు ప్రత్యేక రాయితీలు**

రాష్ట్రంలోని టూర్ ఆపరేటర్లను ప్రోత్సహించేందుకు ఐఏటీఓ సభ్యత్వానికి సాధారణంగా ఉండే రూ.10 వేల ప్రవేశ రుసుమును ఏపీ పర్యాటక భాగస్వాములకు రద్దు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ అవకాశం 2026 డిసెంబర్ 31 వరకు ఉంటుందన్నారు. ఇతరులకు రూ.8,500గా ఉన్న సదస్సు నమోదు రుసుమును ఏపీ ప్రతినిధులకు రూ.3,000గా నిర్ణయించినట్లు చెప్పారు.

**రూ.20 వేల కోట్ల పెట్టుబడులు**

గత రెండేళ్లలో పర్యాటక రంగంలో రూ.20 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షించినట్లు మంత్రి వెల్లడించారు. నూతన పర్యాటక విధానం 2024-29 ద్వారా భూముల కేటాయింపు, హోమ్‌స్టేలు, కారవాన్, బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానాలను సరళతరం చేశామన్నారు. విశాఖపట్నంలో రూ.5,529 కోట్లతో 16 పర్యాటక ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చామని, 950 కొత్త గదులతో పాటు 10 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి కలగనుందని తెలిపారు.2029 నాటికి రాష్ట్రవ్యాప్తంగా పర్యాటక ప్రాంతాల్లో 50 వేల కొత్త గదులను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

**రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టు**

కేంద్ర ప్రభుత్వ పథకం కింద రూ.94.44 కోట్లతో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.రాజమహేంద్రవరంలోని హేవలాక్ వంతెన పునర్నిర్మాణం, పుష్కర ఘాట్ అభివృద్ధి, గోదావరి హారతి, బ్రిడ్జిలంకలో టెంట్ సిటీలు, కడియం నర్సరీ అనుభవ కేంద్రం, నిడదవోలులో బోటింగ్, వే సైడ్ రెస్టారెంట్ తదితర పనులు చేపడుతున్నట్లు వివరించారు.2027 గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో ఆరు జిల్లాల్లో పర్యావరణహితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**బౌద్ధ, ఉత్తరాంధ్ర ఆలయ సర్క్యూట్లు**

అమరావతి, తొట్లకొండ, బొజ్జనకొండ, నాగార్జునకొండలను అనుసంధానిస్తూ బౌద్ధ పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి చెప్పారు. అరసవిల్లి, శ్రీకూర్మం, శ్రీముఖలింగం, శాలిహుండం, రామతీర్థం ప్రాంతాలను కలుపుతూ ప్రత్యేక ఉత్తరాంధ్ర ఆలయ సర్క్యూట్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.అరకు, లంబసింగి ప్రాంతాలకు ప్రత్యేక బస్సులు, రైలు సౌకర్యాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో 1/70 చట్టానికి లోబడి పర్యాటక అవకాశాలను స్థానిక గిరిజనులకే కల్పించి వారి ఆర్థికాభివృద్ధికి సహకరిస్తామన్నారు.

**విశాఖకు క్రూయిజ్, సీప్లేన్ సేవలు**

నవంబర్ నుంచి విశాఖ-పుదుచ్చేరి-చెన్నై మధ్య క్రూయిజ్ సేవలను క్రమం తప్పకుండా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు.విజయవాడ-శ్రీశైలం మధ్య సీప్లేన్ ప్రయోగాత్మక సేవలు విజయవంతమయ్యాయని, భవిష్యత్తులో గోదావరి, కృష్ణా నదుల్లోనూ సీప్లేన్ సేవలను ప్రారంభిస్తామని చెప్పారు.రుషికొండ భవనాలను ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా ప్రముఖ ఆతిథ్య సంస్థలకు కేటాయించే అంశంపై కేబినెట్ ఉపసంఘం నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించిందని, ఈ నెలాఖరులోగా తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

**సాంకేతికత, కృత్రిమ మేధస్సుపై చర్చలు**

ఐఏటీఓ సదస్సులో పర్యాటక రంగంలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు వినియోగం, మారుతున్న పర్యాటకుల ప్రాధాన్యతలపై కీలక చర్చలు జరగనున్నాయి. సెప్టెంబర్ 13న ఐఏటీఓ సభ్యుల కోసం రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో ఆరు ప్రత్యేక పర్యటనలను ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు.పర్యావరణ హిత పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు తొలిసారిగా ఐఏటీఓ సదస్సుకు సంబంధించిన కార్బన్ ఉద్గారాలపై కార్బన్ ఆడిట్ నిర్వహిస్తున్నట్లు ఐఏటీఓ ప్రతినిధులు తెలిపారు. సదస్సు ద్వారా ఏపీ పర్యాటక ప్రాంతాలను అంతర్జాతీయ టూర్ ప్యాకేజీల్లో చేర్చేందుకు అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఐఏటీఓ జాతీయ అధ్యక్షుడు రవి గోసేన్, ఛైర్మన్ సునీల్ మిశ్రా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రాజ్ నిష్కైన్రా, సంజయ్ రాజ్దాన్, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, చీఫ్ మార్కెటింగ్ కమ్యూనికేషన్ అధికారిణి పద్మారాణి సీలా తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ యూనివర్సిటీగా తీర్చిదిద్దుదాం

**జేఎన్టీయూ సెప్టెంబర్ 9**
**అనంత జనశక్తి న్యూస్**

గ్రీన్ యూనివర్సిటీగా జేఎన్టీయూను తీర్చిదిద్దుదామని ఉపకులపతి ప్రొఫెసర్ సుదర్శన్ రావు పేర్కొన్నారు.ఉపకులపతి బంగ్లా దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు హాజరై చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని వాటిని బాధ్యతగా పెంచాలని తెలిపారు. అనంతపురం జిల్లా వంటి కరవు ప్రాంతంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మన ప్రాంతంలో అటవీ విస్తీర్ణం చాలా తక్కువగా ఉన్నందువలన వర్షాలు కూడా సరిగా కురవడం లేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా మొక్కలు నాటాల్సిన అవసరం చాలా ఉందని
అభిప్రాయపడ్డారు. ప్రతి విద్యార్థి ఒక చెట్టును పెంచాలని తెలిపారు. అంతే కాకుండా చెట్లను నాటడమే కాకుండా వాటిని జాగ్రత్తగా పర్యవేక్షించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లను చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఉపకులపతి, రిజిస్ట్రార్ ,ఉన్నతాధికారులు, సిబ్బంది, విద్యార్థులు కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య బి. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ వెనుక బడిన అనంతపుము లాంటి ప్రాంతములో కరువును పూర్తిగా రుపుమాపలంటే వీలు అయినంత ఎక్కువ చెట్లు పెంచి పచ్చదనాన్ని పెపొందిన్నప్పుడే
సంపూర్ణంగా వర్షాలు పడతాయని అప్పుడు ఈ ప్రాంతం పూర్తిగా మారుతుందని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని కావున ప్రతి విద్యార్థి ఒక చెట్టును నాటి దానిని రక్షించే భాద్యతను తీసుకోవాలని తెలిపారు. వీలయినంత ఎక్కువ చెట్లు పెంచడానికి ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య పి. ఆర్. భానుమూర్తి , ఆచార్య ఎస్. వి. సత్యనారాయణ , ఆచార్య వైశాలి గోర్పడే , ఆచార్య నాగప్రసాద్ నాయుడు , ఆచార్య జి. వి. సుబ్బరెడ్డి , ఆచార్య ఆర్. భవానీ,మాచార్య పి. సుజాత , ఆచార్య సి. శోభా బిందు
, ఆచార్య ఎస్. వసుంధర , ఆచార్య ఆర్. పద్మ సువర్ణ , ఆచార్య ఏ. సురేష్ బాబు , జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ డాక్టర్ జి. మమత, డాక్టర్ ఎం. అంకారావు , డాక్టర్ ఎం. రామ శేఖర్ రెడ్డి , డాక్టర్ ఎస్. శ్రీధర్ , పి.ఆర్.ఓ. డాక్టర్ బి. ఓం ప్రకాష్ ,కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి , ఫైనాన్స్ ఆఫీసర్ . వెంకట శివారెడ్డి , స్టేట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్. డి. శశిధర్ కుమార్ , రీజనల్ మేనేజర్ సురేష్ బాబు , చీఫ్ మేనేజర్ సి. వి. ఆర్. ప్రసాద్ , ఏ. ఆర్. లు, డి. ఆర్. లు, ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు, విద్యార్థు లు పాల్గొని విజయవంతం చేశారు.

# నిజం గెలిచింది– నిజాయితీ,గెలిచింది,



- 53,దీపాల కార్యక్రమం

**అమడగూరు సెప్టెంబర్ 9 ( అనంత జనశక్తి న్యూస్)**

అమడగూరు మండలంలోని బస్టాండ్ ప్రాంతంలో ఎన్టీఆర్ విగ్రహం దగ్గర, నిజం గెలిచింది 53 దీపాల కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ రెడ్డి ఎంతో దుర్మార్గంగా కక్ష్య కట్టి తెదేపా జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో నిర్బంధించిన ఘటన 0909 2026 నాటికి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా,అమడగూరు, మండలంలో,పెద్ద ఎత్తున ఈ 53 దీపాల కార్యక్రమాన్ని నిర్వహించారు,కన్వీనర్ గోపాల్ రెడ్డి, ఇందుకూరి,కుమార్ రెడ్డి, మాజీ కన్వీనర్ మద్దిమడుగు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ
అక్రమ అరెస్ట్‌లు, రాజకీయ కక్ష సాధింపులు చివరకు నిజాన్ని ఓడించలేవని, న్యాయం మరియు ప్రజాస్వామ్యమే అంతిమంగా గెలుస్తాయనే సందేశాన్ని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.
అందులో భాగంగా 53 రోజుల జైలు నిర్బంధానికి ప్రతీకగా 53 దీపాలు వెలిగించి "నిజం గెలిచింది" అనే సందేశాన్ని బలంగా వినిపించడంతో పాటు, అనంతరం అక్రమ అరెస్ట్ జరిగిన తీరును ప్రజలకు వివరించే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమానికి
కూటమి నాయకులు, కార్యకర్తలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు సమయానికి 53 దీపాలు వెలిగించి నిజం గెలిచింది అనే విషయాన్ని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి, ఇందుకురి, కుమార్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు సర్వేర్ సురేంద్ర, షబ్బీర్, పి నారాయణ, భజంత్రీ, త్రిమూర్తి, మారుతి, సుధాకర, స్టూడియో మూర్తి, హోటల్ సుబ్బిరెడ్డి, నారాయణ, వాటర్ మాన్ గంగులప్ప, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# నిజం గెలిచింది.. చంద్రబాబుపై అక్రమ కేసులకు ప్రజలే తీర్పు

- తిరుపతిలో నిజం గెలిచింది కార్యక్రమంలో పాల్గొన్న అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

**అనంతపురం సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**



టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన 'నిజం గెలిచింది' కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు పాల్గొన్నారు. తిరుపతి ఎన్టీఆర్ సర్కిల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ జీబీ చౌదరి తో కలిసి పూల నాగరాజు పాల్గొని చంద్రబాబు నాయుడుపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, అరెస్టును నిరసిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసినా ప్రజల గుండెల్లో ఆయన స్థానాన్ని ఎవరూ చెరపలేకపోయారని అన్నారు. తప్పుడు కేసులు, రాజకీయ కక్ష సాధింపులతో ప్రజల కోసం నిరంతరం పనిచేసే నాయకుడిని అణచివేయాలని ప్రయత్నించినా, చివరకు సత్యమే గెలిచిందన్నారు. చంద్రబాబు నాయుడు పోరాటానికి ప్రజల మద్దతు, కార్యకర్తల అండ ఎప్పటికీ ఉంటుందని, నిజం గెలిచిందికార్యక్రమం ప్రజాస్వామ్య విజయానికి ప్రతీకగా నిలిచిందని పూల నాగరాజు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కృష్ణకుమార్ , గుత్తి పట్టణ టిడిపి అధ్యక్షుడు ఎంకె చౌదరి , మాజీ సర్పంచ్ మోహన రంగా , టిడిపి నాయకుడు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీకి సంకెళ్లు వేసి రాక్షసానందం పొందారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

- సీఎం చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకొచ్చారు
- చంద్రబాబు అక్రమ అరెస్టుకు మూడేళ్లైనా సందర్భంగా నగరంలో కాగడాల ప్రదర్శన
- టవర్ క్లాక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు సాగిన ప్రదర్శనలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ
- రాష్ట్రం కోసం ఎన్నో భరించిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- చంద్రబాబు అరెస్టుతో జగన్ పతనాన్ని తెచ్చుకున్నారన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**




నిజాయితీకి సంకెళ్లు వేసి సైకో జగన్ రెడ్డి రాక్షసానందం పొందారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నిజం గెలిచింది పేరుతో అనంతపురం నగరంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నిజం గెలిచిందంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. టవర్ క్లాక్ వద్ద నుంచి సప్తగిరి సర్కిల్ వరకు ఈ ప్రదర్శన సాగింది. సామాన్య ప్రజలు సైతం ఈ కార్యక్రమంలో పాల్గొని టిడిపి నాయకులకు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9 2023 అన్నది రాష్ట్ర చరిత్రలో ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందన్నారు. తన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేని వ్యక్తి చంద్రబాబు అని.. ఉమ్మడి రాష్ట్రానికి ఆయన ఎన్ని సేవలు అందించారో తెలుగు ప్రజలు ఎవరూ మర్చిపోరన్నారు. అలాంటి వ్యక్తిని అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బందించారన్నారు. ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా ఒక 73 ఏళ్ల చంద్రబాబు నాయుడు ని అర్ధరాత్రి వేళ అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేయడం నాటి వైసీపీ సైకో పాలనకు పరాకాష్ట అని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సీఐడీ, పోలీసు వ్యవస్థలను అధికార పార్టీ తమ సొంత ప్రయోజనాల కోసం చంద్రబాబు ని అరెస్టు చేసినా... ఎక్కడా కుంగిపోకుండా తన నిజాయితీని నిరూపించుకున్నారన్నారు. చంద్రబాబు అరెస్టును వ్యతిరేకిస్తూ.. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, మహిళలు, యువత స్వచ్ఛందంగా తరలివచ్చి నిరసనలు తెలిపారు. కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. హైదరాబాద్, బెంగళూరు, అమెరికా, లండన్ వంటి అంతర్జాతీయ నగరాల్లోనూ ప్రవాసాంధ్రులు చంద్రబాబు కి మద్దతుగా ఐటీ కారిడార్లలో నిరసనలు చేపట్టారన్నారు. ఆయన కడిగిన ముత్యంలా బయటికి వచ్చారన్నారు. నాడు జైలు గోడల మధ్య చంద్రబాబు పడ్డ కష్టం, క్యాడర్ చేసిన త్యాగాలు వృథా పోలేదని.. ఈరోజు ఆంధ్రప్రదేశ్ మళ్లీ సుపరిపాలన వైపు అడుగులు వేస్తోందన్నారు. ఏపీని అమరావతి, పోలవరం ద్వారా ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఇటు మంత్రి నారా లోకేష్ అటు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమిస్తూ రాష్ట్రానికి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. అందుకే ఈరోజు ఆ చీకటి రోజులు గుర్తు చేసుకుంటూ ఈ ప్రదర్శన నిర్వహించామని సామాన్య ప్రజలు సైతం తరలివచ్చి సంఘీభావం తెలిపారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. చంద్రబాబు పై కక్ష సాధింపులకు పాల్పడిన వైసీపీకి రాష్ట్రంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. చంద్రబాబు తప్పు చేయలేదని ఆరోజు తెలుగు ప్రజలంతా నమ్మారని కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం నిరంకుశంగా వ్యవహరించి తన పతనాన్ని తానే కోరి తెచ్చుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, కొండవీటి భావన, సంగా తేజస్విని, టిడిపి మాజీ రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును అరెస్ట్ చేసిన రోజే వైసీపీ పతనం మొదలైందిమంత్రి నారాయణ

- 53 జ్యోతులతో 'నిజం గెలిచింది' కార్యక్రమం
- టీడీపీ అధినేతపై అక్రమ కేసులు.. ప్రజాస్వామ్యంపై దాడి: మంత్రి నారాయణ

**నెల్లూరు, సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**




2023 సెప్టెంబర్ 9 ఆంధ్రప్రదేశ్ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటి రోజని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు. రాజకీయ కక్ష సాధింపులో భాగంగా 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన, అపార రాజకీయ అనుభవం కలిగిన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిని అక్రమ కేసులో అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుకు మూడేళ్లు పూర్తైన సందర్భంగా నెల్లూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన 'నిజం గెలిచింది' కార్యక్రమంలో మంత్రి నారాయణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్, పార్టీ ముఖ్యనేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 53 జ్యోతులను వెలిగించి ప్రదర్శించారు.
ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ దర్యాప్తు పేరుతో అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయ ప్రత్యర్థిని వేధించేందుకు ప్రయత్నించడం ప్రజాస్వామ్యంలో అతిపెద్ద తప్పిదమన్నారు. చంద్రబాబు అరెస్టును దేశవ్యాప్తంగా ప్రజలు, రాజకీయ వర్గాలు తీవ్రంగా వ్యతిరేకించాయని తెలిపారు. అక్రమ అరెస్టుకు ప్రజలు ఎన్నికల్లోనే సమాధానం చెప్పారు. వైసీపీని కేవలం 11 సీట్లకే పరిమితం చేసి, ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని అన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన రోజే వైసీపీ పతనానికి నాంది పడిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేయాలని ప్రయత్నించిన వారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. అధికారంతో ఎన్ని కుట్రలు చేసినా.. చివరకు గెలిచేది నిజమే. అందుకే నేడు 'నిజం గెలిచింది' అని గర్వంగా చెప్పుకుంటున్నాం" అని పేర్కొన్నారు.
ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ.. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు నాయుడిని అరెస్ట్ చేసిన రోజే వైసీపీ పతనం ప్రారంభమైందన్నారు. ప్రజాస్వామ్యాన్ని వైసీపీ పరిహాసం చేసిందని, ఆ ఘటనకు నేటితో మూడేళ్లు పూర్తయ్యాయని అన్నారు. ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు టీడీపీ కార్యకర్తలు పోరాడారని తెలిపారు. చంద్రబాబును జైల్లో పెట్టినా ప్రజల గుండెల్లో నుంచి మాత్రం దూరం చేయలేకపోయారని పేర్కొన్నారు. ప్రజల తీర్పుతో వైసీపీకి గట్టి గుణపాఠం ఎదురైందన్నారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, జిల్లా పార్టీ కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అనూరాధ, మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్1 మూల్యాంకనంలో అవకతవకలు.. హైకోర్టుకు సిట్ నివేదిక

**వైకాపా హయాంలో చేపట్టిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 జవాబు పత్రాల మూల్యాంకనంలో అక్రమాలపై ఏర్పాటైన సిట్ తన తుది నివేదికను హైకోర్టుకు సమర్పించింది. మూల్యాంకనంలో అనధికార వ్యక్తుల జోక్యం ఉందని సిట్ నిర్ధరించింది. పర్యవేక్షణ లోపాలు, గోప్యత ఉల్లంఘనలు జరిగాయని.. విధానపరమైన అవకతవకలు చోటుచేసుకున్నాయని సిట్ తన నివేదికలో పేర్కొంది.**



## వినాయక విగ్రహానికి సహకరించిన దాత



- డాక్టర్ నాసిర్ యాస్మిన్

**నల్లచెరువు సెప్టెంబర్ 9 అనంత జనశక్తి న్యూస్**

మండల కేంద్రమైన నల్లచెరువు వీవర్స్ కాలనీలో బుధవారం నాడు కదిరి సిమ్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ నాసిర్ యాస్మిన్ ఆధ్వర్యంలో వినాయకుని లోగో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు కాలనీ వాసులు మరియు యూత్ లీడర్ బాబ్జాన్ ఆధ్వర్యంలో డాక్టర్ నర్సరీ యాస్మిన్ కు ఘనంగా స్వాగతం పలికారు వీవర్స్ కాలనీ వాసుల కోరిక మేరకు వీవర్స్ కాలనీలో వినాయక విగ్రహం ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు నాసిర్ యాస్మిన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో పెద్దలు మరియు పిల్లా పాపలతో కుల మతాలకు అతీతంగా జరుపుకునే పండుగ ఏదైనా ఉందంటే ఒకే ఒక్క పండుగ వినాయక చవితి అని ఆయన సంతోషం వ్యక్తం చేశారు వినాయక చవితి పండుగ సందర్భంగా ప్రజలకు ఎవరికీ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని అదేవిదంగా ఈ సంవత్సరంలో పిల్లా పాపలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నానని తెలిపారు. వినాయకుని విగ్రహా ఏర్పాటుకి సహకరించినందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో యూత్ లీడర్ బాబ్జాన్ మరియు హోటల్ రాంప్రసాద్ చేనేత మండల అధ్యక్షుడు ఆంజనేయులు పూలకుంట మహమ్మద్ వార్డ్ మెంబర్స్ శంకర,అల్లుగుండు చంద్ర బాబ్జాన్ తదితరులు వ్యూవర్స్ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారు

## గుండెపోటుతో తెదేపా నాయకుడు మృతి

**అగళి సెప్టెంబర్ 09,అనంత జనశక్తి న్యూస్:**

అగళి మండలం కోమరెపల్లి పంచాయతీ ఉమ్మడి రావుడి కరిదాసనపల్లి గ్రామంలో ఉన్న సీనియర్ టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్, మాజీ డీలర్ గురుమూర్తప్ప బుదవారం గుండెపోటుతో మరణించినారు. ఈ సందర్భంగా వివరాల మేరకు గుండెనొప్పి అనగానే హాస్పిటల్ కు తరలిస్తుండగా మార్గమధ్యన అనారోగ్యం తో ఆర్ట్ ఎటాక్ట్ వచ్చి మరనిన్చినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని టీడీపీ మడకశిర నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యాదర్శి కరిదశనపల్లి బి.రవి కుమార్,పంచాయతీ నాయకులు జే. వన్నె,ష మండల మాజీ ప్రధాన కార్యదర్శి జయప్ప, కోడిపల్లి టీడీపీ నాయకులు రమేష్, ఎంపీటీసీ బసవరాజు, పంచాయతీ కో కన్వినర్ చన్నప్ప, టీడీపీ మెంబరు చంద్రప్ప, టీడీపీ నాయకులు భౌతికానికి పూలమాల వేసి నివాళు అర్పించారు.

## హెడ్ కానిస్టేబుల్ ను సన్మానించిన సిబ్బంది



**రాయదుర్గం సెప్టెంబర్ 9 అనంత జనశక్తి న్యూస్ :**

రాయదుర్గం అర్బన్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న నూర్ మహమ్మద్ ను సన్మానించారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ దేవానంద్ మాట్లాడుతూ మా హెడ్ కానిస్టేబుల్ కు అమరావతిలో జరిగిన ఏపీ స్టేట్ మీట్ నందు షార్ట్ పూట్ లో మూడవ బహుమతి రావడం జరిగింది. డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా మెడల్ అందుకోవడమైనదని తెలిపారు. సన్మానించిన వారిలో ఎస్ఐ సురేష్, ఇతర కానిస్టేబుల్స్, తదితరులు ఉన్నారు.

## చంద్రబాబు అరెస్టు చీకటి రోజుగా మిగిలిపోతుంది



**అనంతపురం, సెప్టెంబర్ 09, అనంత జనశక్తి న్యూస్**

**చంద్రబాబు నాయుడు అరెస్టు రాష్ట్ర చరిత్రలో చీకటి రోజుగా మిగిలిపోతుందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అరెస్టుకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా 'నిజం గెలిచింది' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అనంతపురంలోని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నివాసంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించారు. ఈ సందర్భంగా చంద్రబాబు అరెస్టు సమయంలో జరిగిన పరిణామాలను వారు గుర్తు చేసుకున్నారు.ఎలాంటి ప్రాథమిక ఆధారాలు, కనీస నోటీసులు లేకుండా అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబును అరెస్టు చేశారని వారు ఆరోపించారు. ఆయన అరెస్టుతో తెలుగు ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి నిరసనలు చేపట్టారని, 53 రోజుల పాటు దీక్షలు, నిరసనలు కొనసాగాయని తెలిపారు.అరెస్టు సమయంలో మహిళలపై కూడా పోలీసులు కేసులు నమోదు చేశారని ఆరోపించారు. చివరకు నిజం గెలిచిందని, చంద్రబాబుకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు.చంద్రబాబును అరెస్టు చేసి తెలుగుదేశం పార్టీని బలహీనపరచాలన్న ప్రయత్నాలకు 2024 ఎన్నికల్లో ప్రజలు సమాధానం చెప్పారని అన్నారు. జగన్ రెడ్డి పార్టీని కేవలం 11 స్థానాలకే పరిమితం చేశారని పేర్కొన్నారు.భవిష్యత్తులోనూ ఆ పార్టీ కోలుకునే పరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్ర ప్రజల అండదండలు ఉన్నాయని, ఆయన చేసిన సేవలకు ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు.**

# తేదీ దగ్గర పడుతోంది!



'సమయం గడిచిపోతోంది.. తేదీ దగ్గర పడుతోంది' అంటూ ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్‌లో రాబోయే కొత్త సిరీస్ విడుదల తేదీని ప్రకటించింది. బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా ప్రధాన పాత్రలో తెరకెక్కిన సిరీస్ 'షాక్: ట్రస్ట్ నో వన్'. రెన్సిల్ డి సిల్వా దర్శకత్వం వహించారు. సప్న మల్హోత్రా, సిద్ధార్థ్ పి.మల్హోత్రా సంయుక్తంగా నిర్మించారు. ఈ సిరీస్ ఈ నెల 24 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రసారం కానుంది. ఈ మేరకు సిరీస్ బృందం ఇన్‌స్టాలో ఓ పోస్టర్‌ని పంచుకుంది. జెన్నిఫర్ వింగెట్, అనూప్ సోనీ, సుమిత్ వ్యాస్ తదితరులు ఇందులో కీలకపాత్రలు పోషించారు. రెండేళ్ల కిందట వచ్చిన 'అమిర్‌సింగ్ చమ్కీలా' చిత్రం తర్వాత పరిణీతి.. ఇప్పుడీ మిస్టరీ థ్రిల్లర్‌తో ఓటీటీ ప్రేక్షకుల్ని పలకరించబోతుంది. కనిపించకుండా పోయిన బిడ్డ ఆచూకి కోసం తొమ్మిదేళ్లుగా ఆశ వదులుకోకుండా ఒక తల్లి చేసే భావోద్వేగ ప్రయాణం చుట్టూ తిరిగే కథ ఇదని సిరీస్ వర్గాలు తెలిపాయి.

# స్క్రిప్ట్ సిద్ధం.. చిత్రీకరణ అప్పుడే!



'పెద్ది' సినిమాతో విజయాన్ని అందుకున్నారు కథానాయకుడు రామ్‌చరణ్. ఇప్పుడాయన తన 17వ చిత్రాన్ని దర్శకుడు సుకుమార్‌తో కలిసి పట్టాలెక్కించే ప్రయత్నాల్లో ఉన్నారు. 'రంగస్థలం' విజయం తర్వాత వీళ్లిద్దరి కలయిక నుంచి రానున్న రెండో సినిమా ఇది. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయని సమాచారం. డిసెంబరు నుంచి షూటింగ్ మొదలయ్యే అవకాశమున్నట్లు తెలిసింది. ఈలోగా నటీనటులు, సాంకేతిక నిపుణుల్ని ఖరారు చేయనున్నారు. ఇక మరోవైపు ఈ సినిమా కోసం చరణ్ నాజూకైన కొత్త లుక్‌లో కనిపించనున్నారని.. దీనికోసం ఆయన బరువు తగ్గే ప్రయత్నాల్లో ఉన్నారని తెలుస్తోంది. మరి ఈసారి చెర్రీ కోసం సుకుమార్ ఎలాంటి శక్తిమంతమైన కథని.. వైవిధ్యభరితమైన పాత్రని సిద్ధం చేశారో తెలియాలంటే ఇంకొన్నాళ్లు వేచి చూడక తప్పదు.

# దీపావళికి మహాశక్తి?



'టాక్సిక్', 'హాయ్' చిత్రాలతో ఇటీవల థియేటర్లలో ప్రేక్షకుల్ని అలరించారు అగ్ర కథానాయిక నయనతార. ఇప్పుడామె మరో చిత్రంతో సినీ ప్రియుల్ని పలకరించేందుకు సన్నద్ధమవుతు న్నారని సమాచారం. నయనతార ప్రధాన పాత్రలో 'మూకుతి అమ్మన్ 2' చిత్రం పట్టాలెక్కుతోన్న సంగతి తెలిసిందే. తెలుగులో మహాశక్తి అనే పేరుతో రానుందీ చిత్రం. సుందర్.సి దర్శకత్వంలో రూపొందుతుంది. డా.ఇషారి కె.గణేశ్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాని దీపావళి పండగ సంద ర్భం గా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోందని తమిళ చిత్రవర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రీ ప్రొడక్షన్ పనులు చేసుకుంటున్న ఈ చిత్రంలో రెజీనా, యోగిబాబు కీలకపాత్రలు పోషిస్తున్నారు.

# ఆ ట్రోల్స్‌కు భయపడి.. అవకాశాలు కూడా వదులుకున్నా : ఐశ్వర్య లక్ష్మి



దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వచ్చిన 'కింగ్ ఆఫ్ కోథా' ( పరాజయం తన కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపిందని ప్రముఖ నటి ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయం సాధించకపోవడం, తన నటనపై వచ్చిన విమర్శలు, ట్రోల్స్ ప్రభావం కెరీర్‌పై పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆ సినిమా పరాజయం తర్వాత ఎదురైన అనుభవాలను పంచుకున్నారు.

"2023లో భారీ అంచనాల మధ్య 'కింగ్ ఆఫ్ కోథా' విడుదలైంది. కానీ ఆ తర్వాత మలయాళ చిత్రపరిశ్రమ నాకు అవకాశాలు ఇవ్వడానికి భయపడినట్లు అనిపించింది. కేవలం నన్ను మాత్రమే కాదు, దుల్కర్‌తో సహా చిత్ర బృందాన్ని కూడా నెటిజన్లు తీవ్రంగా ట్రోల్ చేశారు. నా నటన, డైలాగ్ డెలివరీపై ఎన్నో విమర్శలు వచ్చాయి. కొన్నిసార్లు వారు అన్నది నిజమేనేమో అని నాకూ అనిపించేది. నేను అందులో దుల్కర్‌ను 'రాజువెట్టా' అని పిలిచాను. దానిని కూడా చాలా మంది ఎగతాళి చేశారు. 'హలోమమ్మీ' సినిమా షూటింగ్ సమయంలో ఒక అసిస్టెంట్ డైరెక్టర్ నన్ను పిలిచి మరీ వెక్కిరించారు. ఆ సమయంలో చాలా బాధపడ్డాను. ఆ తర్వాత దుల్కర్‌తోకలిసి ఓ వాణిజ్య ప్రకటనలో నటించే అవకాశం వచ్చింది. కానీ, ట్రోలింగ్ దెబ్బకు భయపడి వదులుకున్నాను. 'నేను నటిస్తే దారుణంగా విమర్శలు వస్తాయి. అది మీకే సమస్య కావచ్చు' అని చెప్పి ఆ ప్రాజెక్ట్‌ను తిరస్కరించా. ఆ సినిమా ట్రోల్స్ నన్ను అంతగా ప్రభావితం చేశాయి" అని ఐశ్వర్య లక్ష్మి తెలిపారు. అభిలాష్ జోషి దర్శకత్వంలో రూ. 50 కోట్లతో తెరకెక్కిన 'కింగ్ ఆఫ్ కోథా' చిత్రం థియేటర్లలో ఆశించిన స్థాయిలో అలరించలేక పోయింది. ఈ ప్రభావం తన మానసిక ధైర్యాన్ని దెబ్బతీసిందని ఐశ్వర్య లక్ష్మి పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె సాయి దుర్గా తేజ్‌కు జోడీగా 'సంబరాల ఏటి గట్టు' సినిమాలో నటిస్తున్నారు.

## టెస్టులకూ సిద్ధమే.. దులీప్ ట్రోఫీలో

# సత్తా చాటిన ఆ ఇద్దరు!

ఇషాన్ కిషన్.. తిలక్ వర్మ.. ఈ పేర్లు వినగానే వీరిద్దరూ పరిమిత ఓవర్ల క్రికెట్ బ్యాటర్లు కదా.. అని ఠక్కున అనేస్తాం. కాదు.. సుదీర్ఘ ఫార్మాట్ ఆడే సత్తా తమకూ ఉందని తాజాగా నిరూపించారు. దులీప్ ట్రోఫీలో అదరగొట్టేసి 'టెస్టు'కు సిద్ధమంటూ దూసుకొచ్చారు.

సౌత్ జోన్‌లో పెద్ద స్టార్లు తక్కువే. అదీనూ సెమీస్‌లో అయితే తిలక్ వర్మ సుపరిచితుడు కాగా.. మిగతా క్రికెటర్లు దేశవాళీలో బాగా ఆడేవారే. మరోవైపు సెమీస్ ప్రత్యర్థి నార్త్ జోన్ జట్టులో అర్‌షదీప్, అన్షు ల్ కాంబోజ్, గుర్నూర్ వంటి మంచి పేస్ బౌలర్లు ఉన్నారు. వీరిని అడ్డుకొని తొలి ఇన్నింగ్స్‌లో శతకం చేసిన తిలక్ (116*).. ఇక రెండో ఇన్నింగ్స్‌లోనూ హాఫ్ సెంచరీతో (51*) సౌత్ జోన్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ నాటౌట్‌గా నిలవడం గమనార్హం. ఇక ఫైనల్‌లో దేవదత్ పడిక్కల్, సిరాజ్ వంటి టాప్ ప్లేయర్లు సౌత్ జోన్ తరఫున బరిలోకి దిగారు. కానీ, ఈస్ట్ జోన్ కొండంత (708) స్కోరు చేసింది. కానీ, తిలక్ వర్మ పట్టువదల్లేదు. సెంచరీకి ఏమాత్రం విలువ తగ్గని ఇన్నింగ్స్ (99) ఆడాడు. స్వతహాగా తిలక్ వర్మ టీ20 ప్లేయర్. మూడేళ్ల కిందట అరంగేట్రం చేసిన అతడు కెరీర్‌లో ఇప్పటివరకు 59 టీ20 మ్యాచులు ఆడాడు. కేవలం ఐదు వన్డేల్లోనే కనిపించాడు. ఇంకా టెస్టు డెబ్యూ చేయలేదు. ఇప్పుడీ దులీప్ ట్రోఫీలో ఆటతీరుతో బీసీసీఐ సెలక్షన్ కమిటీకి సవాల్ విసిరినట్లే!

**మళ్లీ వచ్చేస్తా..**

మూడేళ్ల కిందట టెస్టుల్లోకి అరంగేట్రం చేశాడు ఇషాన్ కిషన్ . ఇప్పటి దాకా ఆడింది కేవలం రెండే టెస్టులు. అదీనూ డెబ్యూ చేసిన సిరీస్‌లోనే కావడం గమనార్హం. ఇక ఆ తర్వాత సుదీర్ఘ ఫార్మాట్ వైపు చూడనేలేదు. మొదట్లో వన్డేల్లో పర్మినెంట్ సభ్యుడిగా మారిన అతడు.. తన యాటిట్యూడ్‌తో జట్టులో స్థానమే లేకుండా చేసుకున్నాడు. మారిన మనిషి.. అన్నట్టుగా సెకండ్ ఇన్నింగ్స్‌లో అదరగొట్టేస్తున్నాడు ఇషాన్ కిషన్. భారత జట్టులో కీలకంగా మారాడు. ఇప్పుడు దులీప్ ట్రోఫీలో రెచ్చిపోయాడు. సెమీస్‌లో ఓ మాదిరిగానే ఆడిన ఇషాన్.. ఇక ఫైనల్‌లో తన విశ్వరూపం చూపించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ఏకంగా 270 పరుగులు (334 బంతుల్లో) చేశాడు. ఇక రెండో ఇన్నింగ్స్‌లోనూ 80 పరుగులు రాబట్టాడు. ఓవరాల్‌గా ఒకే మ్యాచ్‌లో 350 పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. రెండో ఇన్నింగ్స్‌లోనూ సెంచరీ కొట్టి ఉంటే.. దులీప్ ట్రోఫీలో డబుల్ సెంచరీ, సెంచరీ కొట్టిన తొలి ఆటగాడిగా రికార్డు సృష్టించేవాడు. కానీ, త్రుటిలో చేజారిపోయింది. అయితే, ఇప్పుడీ ఆటతీరుతో మళ్లీ టెస్టు జట్టులోకి వచ్చేందుకు సిద్ధమని పరోక్షంగా చెప్పేశాడు.

**ప్లేస్ ఉందా మరి?**

భారత టెస్టులో జట్టులో అవకాశం రావాలంటే అంత తేలికేం కాదు. ఇప్పటికే అక్కడ విపరీతమైన పోటీ ఉంది. ఇషాన్ కిషన్ సెకండ్ డౌన్‌లో బ్యాటింగ్ వస్తాడు. ఇక తిలక్ వర్మ ఐదో స్థానంలో ఆడే బ్యాటర్. మరి టీమ్‌ఇండియాలో ఆ ప్లేస్‌లేవీ ప్రస్తుతానికి ఖాళీగా లేవు. ఎందుకంటే భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సెకండ్ డౌన్ ఆడుతున్న సంగతి తెలిసిందే. ఇక ఐదో ప్లేస్‌లో రిషభ్ పంత్ ఉండనే ఉన్నాడు. అతడిని కాదని మరొక బ్యాటర్‌ను ఇప్పట్టికిప్పుడు తీసుకోవడం అసాధ్యమే. ఆరో స్థానంలోనైనా వెళ్దామంటే ఇటీవలే శ్రీలంకపై సెంచరీతో ధ్రువ్ జురెల్ ఆ ఛాన్స్ కొట్టేశాడు. సో.. ఇషాన్, తిలక్‌కు అవకాశం రావాలంటే మాత్రం మరికొంత కాలం వేచి చూడాల్సిందే. ఆలోగా ఫామ్‌ను కొనసాగించాలి సుమా..!





# హాట్ కేకుల్లా అమ్ముడవుతున్న భారత్-న్యూజిలాండ్ సిరీస్ టికెట్లు

వచ్చే వారం నుంచి టీమ్‌ఇండియావరుస సిరీస్‌లతో బిజిబిజీగా గడపనుంది. సెప్టెంబరు 13 నుంచి అఫ్గానిస్థాన్‌తో మూడు టీ20ల సిరీస్‌లో తలపడనున్న భారత్.. తర్వాత ఆసియా క్రీడలు, వెస్టిం డీస్‌తో వన్డే, టీ20 సిరీస్ ఆడనుంది. ఆ వెంటనే న్యూజిలాండ్ పర్యటనకు బయలుదేరుతుంది. ఆతిథ్య జట్టుతో ఐదు టీ20లు, ఐదు వన్డేలు, రెండు టెస్టులు ఆడనుంది. అక్టోబర్ 22న క్రైస్ట్‌చర్చ్‌లో జరిగే తొలి టీ20తో టీమ్‌ఇండియా టూర్ మొద లు కానుంది. రెండో టీ20 కూడా ఇదే వేదికలో జరగనుంది. 2019 తర్వాత తొలిసారి భారత జట్టు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లబో తుం డటంతో మ్యాచ్‌లకు ఫుల్ క్రేజ్ ఏర్ప డింది. మ్యాచ్‌ల టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడవుతుం డటమే ఇందు కు నిదర్శనం. "సోమ వా రం సాధా రణ ప్ర జలకు మ్యాచ్‌ల టికెట్ల అమ్మ కాలు ప్రారంభమయ్యాయి. క్రైస్ట్‌చ ర్చ్‌లో భారత్‌తో జరగనున్న రెండో టీ20తో సహా పలు మ్యాచ్‌ల టికెట్లు పూర్తిగా అమ్ముడయ్యే దిశగా ఉన్నా యి. ఈ మ్యాచ్ టిక్కెట్లు 75 శాతం అమ్ముడ య్యాయి. అక్టోబర్ 30న నాలుగో టీ20 జరగనున్న ఈడెన్ పార్క్ (ఆక్లాం డ్)లో అధిక డిమాండ్ ఉంది. దీంతో మొదటిసారిగా స్టేడియం ఆరో అంచె సీటింగ్ తెరవవలసి ఉంది" అని న్యూజి లాండ్ క్రికెట్ బోర్డు ఒక ప్రకటనలో తెలిపింది.

# వన్డే అరంగేట్రంలోనే ప్రపంచ రికార్డు సమం



సౌతాఫ్రికా ఓపెనర్ జోర్డాన్ హెర్మాన్తన వన్డే అరంగేట్రంలోనే భారీ ప్రపంచ రికార్డును సమం చేశాడు. బుధవారం నమీబియాతో తొలి వన్డే మ్యాచ్‌లో 24 ఏళ్ల హెర్మాన్ అరంగేట్రం చేశాడు. ఆడుతున్నది తొలి మ్యాచే అయినా ఎలాంటి భయం, ఒత్తిడి లేకుండా చెలరేగిపోయాడు ఈ బ్యాటర్. జోర్డాన్ హెర్మాన్ 150 (126 బంతుల్లో 17 ఫోర్లు, 3 సిక్స్‌లు) బాదేశాడు. దీంతో వన్డే అరంగేట్రంలో అత్యధిక స్కోరు చేసిన తన దేశానికే చెందిన మాథ్యూ బ్రిట్జ్కే రికార్డును సమం చేశాడు.

బ్రిట్జ్కే గతేడాది ముక్కోణపు సిరీస్‌లో లాహోర్‌లో న్యూజిలాండ్‌పై తన వన్డే అరంగేట్రం చేశాడు. ఆ మ్యాచ్‌లో బ్రిట్జ్కే 150 (148 బంతుల్లో) పరుగులు చేసి వన్డే అరంగేట్రంలో అత్యధిక స్కోరు చేసిన ప్లేయర్‌గా వరల్డ్ రికార్డు సృష్టించాడు. ఇప్పుడు దాన్ని హెర్మాన్ సమం చేశాడు. నమీబియాతో మ్యాచ్‌లో ఓపెనర్‌గా వచ్చిన జోర్డాన్ హెర్మాన్.. టోని డిజోర్జి (72)తో కలిసి రెండో వికెట్‌కు 190 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. 61 బంతుల్లో హాఫ్ సెంచరీ.. 93 బంతుల్లో సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో సౌతాఫ్రికా 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 348 పరుగులు చేసింది.

PRINTER, PUBLISHER AND OWNED BY SHANKARAGALLU VENKATESULU, AND PRINTED AT M/S SREE VASAVI PUBLICATIONS#4/38, Main Road, Settur515, 767, Ananthapuram Dist., (A.P)
EDITOR : SHANKARAGALLU VENKATESULU. Email: anantha janasakshi2019@gmail.com, Cell : 9533633213, RNI REGD NO : APTEL/2015/61314